# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుతున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

**AUGUST 1990**

**Address Correction Requested**

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాంస్కృతిక పత్రిక

సంపుటి: 7 ఆగష్టు 1990 సంచిక: 8

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0876

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.

## మా మాట:

మనిషిలో మానవత లేకపోతే మానవ జన్మే వృథా అనిపిస్తోంది. ఇదే కోవకు చెందిన కథలెన్నో వచ్చాయి ఈ సంచికలో. జొన్నలగడ్డ లలితాదేవి కథ (3,19 పేజీలు) సమకాలీన సమాజంలో తమ స్వార్థం కోసం మానవుడు ఎంతనీచానికి దిగజారుతాడో తెలుస్తున్నది. ఇదే మిగతా కథల్లోనూ గోచరిస్తున్నది. కేవలం స్వప్రయోజనాలే దృష్టిలో పెట్టుకుని చుట్టుప్రక్కల మానవులను, వారి అవసరాలను గుర్తించకపోవడం అమానుషత్వం.

తె.క.స మొట్టమొదటిసారిగా ఒక ప్రత్యేక కార్యక్రమమును (5వ పేజీ) నిర్వహిస్తున్నది. అందరూ విచ్చేసి కార్యక్రమమును దిగ్విజయం చేయగలరని ఆశిస్తున్నాము.

శ్రీ గోపాలరెడ్డిగారు సెయింట్ లూయిస్‌లో చెప్పినట్టు "ఇక్కడ మీరందరూ ఎంతో బాగా బ్రతుకుతున్నారు, కానీ కృష్ణా, గోదావరీ తీరాలలో మా అవ్వలు, తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మలు, ఉన్నారని, వుంటున్నారని మరచిపోకండి." వేళ్ళు గట్టిగా వుంటేనే మొక్క బాగా వుంటుంది. మనం, మన సంస్కృతిని ఆచరణలో పెట్టి, మన పిల్లలకు నేర్పించాలి. ఆలస్యం చేయకండి.

కిడాంబి రఘునాథ్

అట్టమీది బొమ్మ: COVER DESIGN

"సర్వ విఘ్నోపశాంతయే"
చిత్రకారుడు: షేక్ నబీసా
కారంచేడు
Artist Shaikh Nabeesa
Karamchedu.

## విషయసూచిక

1. మా మాట ... 2
2. మేడలోని మానవత.. కథ.. జొన్నలగడ్డ లలితాదేవి ... 3,19
3. special program announcement ... 5
4. తుఫాను.. బహుమతి కథ.. కొండా కుసుమ కుమారి ... 6,7
5. 20 Questions ... KV Rao ... 9
6. లయతప్పిన అనురాగం.. కథ.. ఉమాంధర్ ... 11,12,15
7. పరువు విడిచిన కేవ్వులు.. బహుమతి కథ.. కె. రామలక్ష్మి ... 13,15
8. గోపాలరెడ్డిగారి ఇంటర్వ్యూ ... 16,17
9. పందిరిపట్టుమంచం.. కథ... సత్యం శంకరమంచి ... 19
10. STORY OF VINAYAKA ... 20
11. దేవుడు.. గేయం... సిరా ... 20
12. త్వమేకం ... సాయస్వి మురళి ... 20
13. Letter from the President ... 21
14. NEWS ... 21
15. పాత్ర సామాను తోమటం.. దండకం.. శిష్ట్లా వర్ధని ... 23
16. MISS TELUGU AMERICA PAGEANT ... 25
17. రియూనియన్.. కథ... విజయశ్రీ ... 26,27
18. తిరగబడ్డ ధర్మం.. కథ... సాక్షి ... 28,29,30,31
19. MATRIMONIALS ... 33
20. ANSWERS TO QUESTIONS ... 35
21. Question of the MONTH ... 35
22. Application Form ... 36
23. కలలపంట... కథ... బలివాడ కాంతారావు ... 37,38

పండుగలు: ఆగష్టు 13,1990: శ్రీకృష్ణ జన్మాష్టమి.
ఆగష్టు 24,1990: గణేశ చతుర్థి, వినాయకచవితి.
(TFAS FUNCTION ON AUGUST 26,1990) P.S.
సెప్టెంబరు 27,1990 దుర్గాష్టమి, 28: మహర్నవమి.
29, విజయదశమి. అక్టోబరు 18 దీపావళి, అక్టోబరు 17,
నరకచతుర్దశి. TFAS DEEPAVALI FUNCTION. OCTOBER 20, 1990

**EDITORIAL COMMITEE:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

==============================

**ADVERTISEMENT DONATIONS:**
Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

**********************************************

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# మేలుకోని మానవత

— జొన్నలగడ్డ లలితాదేవి -

ఎదురుగా చక్కని డిజైన్లతో తయారైన తన కొట్టును చూసి మనసారా పొంగిపోయాడు మృత్యుంజయరావు.

స్వంతంగా బిజినెస్ చేయాలని-మంచి సెంటర్లో కొట్టు పెట్టుకోవాలని-స్వతంత్రంగా జీవించాలని మృత్యుంజయరావు చిరకాల వాంఛ. తన చేతిక్రింద పదిమంది పనివారుండాలని-పదిమందికి జీవనోపాధి కల్పించాలని కూడా అతను చిన్నప్పటి నుంచీ అనుకుంటూ వుండేవాడు-

అందుకే ఎం.కాం. ప్యాసైన అతన్ని ఏదన్నా బ్యాంకుల్లోనో-గవర్నమెంటు ఆఫీసుల్లోనో పనిచేయమని, దానికి అవసరమైతే ఎందరికాళ్ళన్నా పట్టుకుంటాను- ఎన్ని మొక్కుబడులైనా తీరుస్తాను అంటూ తండ్రి జగదీశ్వరరావు ఇంచుమించు ఏకైక పుత్రరత్నాన్ని కాళ్ళు గడ్డం పుచ్చుకున్నంత పనిచేసి మరీ బతిమాలినా మృత్యుంజయరావు వినలేదు. అసలు వినదలచుకోలేదు కూడా.

"నువ్వు వాటి నిమిత్తం ఖర్చుపెట్టే డబ్బు నాపేర డిపాజిట్ చెయ్యి.బ్యాంకి లోను సంపాదించుకుని స్వతంత్రంగా బతుకుతాను-ఈ మాటకిమట్టుకు ఇంక తిరుగులేదు" అంటూ బల్లగుద్ది మరీ చెప్పాడు.

"పోనీయండి- వున్నది ఒక్కడు- వాడి మనసు కష్టపెట్టి మనం ఏం బావుంటాం? వాడేమన్నా గుర్రప్పందాలకి పోతానన్నాడా-పేకాడతానన్నాడా! లక్షణంగా కొట్టు పెట్టుకుంటానన్నాడు అంతేగా?" అంటూ తల్లి హేమాంబ కొడుక్కు ఫుల్ సపోర్ట్ ఇచ్చింది.

దాంతో ఆడపిల్లలుకూడా అన్నగారివేపే తిరిగిపోయారు-చివరికి మెజారిటీ కోల్పోయిన జగదీశ్వరరావు అందుకు అంగీకరించక తప్పలేదు.

అతని అదృష్టం మంచిదన్నట్లు మంచి సెంటర్లో ఒక కొట్టు గుడ్‌విల్‌కు దొరికింది- అది తీసుకుని తనకు నచ్చిన భంగిమల్లో తీర్చిదిద్దుకున్నాడు-ఇక ఫైనల్ టచింగ్స్ ఆరోజుతో అయిపోతాయి.

షాపు ఓపెనింగ్ అంటూ కార్డులు అచ్చువేయించాడు- ఆ కార్డులు తీసుకుని ముద్దుపెట్టుకుని సంతృప్తిగా నిట్టూర్చాడు మృత్యుంజయరావు.

'ఎల్లుండే తన షాపు ఓపెనింగ్- ఈ రోజు అందరికీ కార్డులు పంచిరావాలి- సరుకులు రేపంతా కొట్లో సర్దించాలి- కొంత సరుకు వుంది- ఇంకా కొంత ఆర్డరిచ్చింది రాత్రికో, రేపుదయానికో దిగుతుంది- దానికి డబ్బు కట్టేరావాలి ఈ రోజు- మొత్తం యాభై వేలు ఇప్పుడు చెల్లించాలి.'

"ఇదుగో-రాజారావు పంపిన 30 వేల చెక్కు క్యాషయింది. అది తీసుకుని-బ్యాంక్‌లో నాపేరన వున్న 20 వేలు కూడా డ్రా చేసి తెచ్చి అక్కడ కట్టేయి" అంటూ చెక్కు రాసిచ్చాడు జగదీశ్వరరావు-

ఆడపిల్ల పెళ్ళికోసం అతను కూడబెట్టిన డబ్బు అది- కొడుకు అవసరం గమనించి ఇచ్చాడు జగదీశ్వరరావు.

ఆ చెక్కు అందుకుని హుషారుగా బ్యాంక్‌కి బయలుదేరాడు మృత్యుంజయరావు. మొత్తం యాభైవేలు డ్రా చేసుకున్నాడు- బ్యాగ్‌లో దాచాడు-'ఇటు పక్కకి ఎలాగో రానే వస్తున్నాను- ఇక్కడ వున్న వాళ్ళందరికీ ఈ కార్డులు పంచేస్తే సరి.' అనుకుంటూ ఓ పది కార్డులు తీసుకునే బయలుదేరాడు.

అటు పక్క అతని మిత్రుల ఇళ్ళు వున్నాయి.

లూనామీద సంతోషంతో ఉరకలు వేస్తూ బయలుదేరాడు బ్యాంకి నుంచి.

టర్నింగ్‌లో ఎదురుగా పెద్ద భూతంలా వస్తోంది లారీ- పక్కకి తప్పుకోవాలంటే సిటీబస్ వస్తోంది-

ఏం జరుగుతుందో- ఏమవుతుందో ఆలోచించేలోగానే అతని లూనా లారీ క్రింద పడిపోయింది.

"యాక్సిడెంట్-యాక్సిడెంట్" అంటూ జనం అంతా పోగయ్యారు.

బ్యాగ్ చెదిరి డబ్బు కాగితాలు చెల్లాచెదురయ్యాయి. అంతే-యాక్సిడెంట్ అయి విలవిలలాడుతున్న మనిషిని మరిచిపోయారు.

ఎవరి కంటికీ అతని రుధిరధారలు-బాధాపూరిత ఆక్రందనలు కనబడలేదు- వినబడలేదు. వందలు-యాభైలు. చెల్లాచెదురైన కాగితాలను ఒకరిమీదపడి ఒకరు పోటీలతో ఏరుకోసాగారు. పదిహేనువేలు అక్కడికక్కడే హస్తగతం అయ్యాయి.

ఆ ఏరుకునేవారిలో-సామాన్యులున్నారు- రిక్షా

(తరువాయి 19 వ పేజీలో)


WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**

**at Sam & Raj**

The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**

CHAINS & KARA BARS & COINS

**22 KT. Jewelry**

CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates

All merchandise sold will even be guaranteed & approves in India by

**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.**

**We trust and respect your word why go somewhere else?**

**DO NOT SETTLE FOR LESS—BUT THE BEST**

**37-08 74th Street, Jackson Heights, NY 11372**




*While You Are in India Visit:*

**JEWELS DE PARAGON**

**Diamond Merchants, Jewelers & Manufacturers**
**Ranthnam's Complex, 10/5 Kasturba Road**
**(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001**
**TEL: 577024 - 579636**

**JEWELRY PIONEERS IN U.S.A. & INDIA**




# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

**Telugu Fine Arts Society**
in cooperation with
**Hindu American Temple and Cultural Society**

invites you to a Triple Treat

**VINAYAKA POOJA**

***ENTERTAINMENT***

****ANANDA BAZAAR****

**On Sunday, August 26, 1990**
**at Franklin High School, Somerset, NJ**

**ADMISSION FREE**

**PROGRAM:**

| | |
|---|---|
| 11:00 AM - 12.30 PM | Pooja |
| 12.30 PM - 05.00 PM | Stalls |
| 02.00 PM - 05.00 PM | Entertainment |

Stalls include: Food, Sarees, Jewels etc.
Entertainment includes: Music, Dance, Skit etc.

For Information:

| | | |
|---|---|---|
| TFAS: | Stalls: | (201) 334-4586, (201) 249-8468 |
| | Entertainment: | (201) 755-7512, (718) 956-9151 |
| HATCC: | | (201) 264-7422, (609) 530-0299 |

###################################

# తెలుగు కళా సమితి

## హిందూ అమెరికన్ దేవాలయం, సాంస్కృతిక సంస్థ

సహకారంతో సమర్పించు త్రయ కార్యక్రమాలు

* వినాయక పూజ *

** సాంస్కృతిక కార్యక్రమం **

*** ఆనంద బజారు ***

ఆదివారం, ఆగష్టు 26, 1990, 11 గం॥లకు
ఫ్రాంక్లిన్ ఉన్నత పాఠశాల, సమర్‌సెట్, న్యూజెర్సీ

<u>ఉచిత ప్రవేశము</u>

<u>కార్యక్రమము</u>:

11:00 AM - 12.30 PM .. వినాయక పూజ
12.30 PM - 05.00 PM: ఆనంద బజారు
02.00 PM - 05.00 PM: సాంస్కృతిక కార్యక్రమం

ఆనందబజారులో, తినుబండారాలు, చీరలు, నగలు మొదలైన అంగళ్ళు వుంటాయి.
సాంస్కృతిక కార్యక్రమములో, నృత్య, గీత, సంగీత ప్రహసన కార్యక్రమములు వుంటాయి.

<u>వివరములకు</u>:

తె.క.స: — ఆనందబజార్: (201)334-4586, (201)249-8468
సాంస్కృతిక కా॥: (201)755-7512, (718)956-9151
హిందూ దేవాలయం: (201) 264-7422, (609) 530-0299

**Directions to Franklin High School:** <u>FROM RT.1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO</u> EXIT 10 TO <u>RT. 287 N.*, 3. GSP S.TO EXIT 130 TO RT. 1 S.</u> TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-<u>NARROWS TO RT. S. TO 287 N*</u>

***RT 287 N. OR S.** to Rt. 527 S. (Easton Av.) towards New Brunswick. At 8th light (or 2nd light after Rutgers Plaza) right into Franklin Blvd. 2nd light right into Hamilton St. 2nd St. on right into Franklin High School Entrance.

****RT 18 N.** to George Street/Easton Av. Exit-Follow Easton Avenue, Bround Brook Signs - At light left turn on to Franklin Blvd. 3rd light right into Hamilton St. 2nd St. on right is Franklin High School Entrance.****RT. 18 S.** - After old Hoes Lane light on River Road (Rte. 18) right at next light into Franklin Blvd. At 4th light right into Hamilton St. 2nd right.

**RT. 27 N. or S.** turn into Franklin Blvd. in Somerset towards business district. 1st light left into Hamilton St. 2nd St. on right.

++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++

*There are still some stalls available. Those who are interested, please contact (201) 334-4586/(201)249-8468. Food Stalls are also available.*

++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++++

మొట్టమొదటసారిగా తె.క.స. నిర్వహిస్తున్న ఈ వైవిధ్య కార్యక్రమమునకు అందరూ తప్పక రాగలరని ఆశిస్తున్నాము. ఆహ్వానిస్తున్నాము.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ వారి) కథల పోటీలో 300/-లు బహుమతి గెలుచుకున్న కథ



# తుఫాను

—కొండా కుసుమకుమారి

బంగాళాఖాతంలో వాయు గుండం పడిందంటూ రేడియో పొద్దుట్నించీ మొత్తుకుంటోంది. కారుమబ్బులు తరలి రావడంతో సంజవెలుగు మాయమై చీకట్లు ముసురుకొన్నాయి. సన్నగా తుంపర, చలి చలిగా ఈదర గాలులు వీచడంతో జనం ఇళ్ళల్లోనే ముడుచుకుపోతూ వెచ్చదనం కోసం వెంపర్లాడుతున్నారు.

రావుడు హుషారుగా ఇంటి పనులన్నీ ముగించాడు. వంట పూర్తవడంతో డైనింగు టేబిలు మీద ప్లేట్లు, గ్లాసులు కడిగి బోర్లించాడు. మంచాల మీద దుప్పట్లు మార్చి, తలగడలు సర్ది కిటికీ షట్టర్లు దించాడు. 'అమ్మగారి' కిష్టమైన విరజాజులు వానలో తడుస్తూనే కోశాడు. కరెంటు పోతుందేమోనని కొవ్వొత్తులూ, అగ్గిపెట్టే అందుబాటులో పెట్టాడు.

ఇక గుడిసెకు పోదామనుకొంటూ వుండగానే, ఎవరో గిట్టనివాళ్ళు పన్నిన పన్నాగంలా ఒక్క సారిగా కుంభవృష్టి మొదలైంది. కుండపోతగా కురు స్తున్న వర్షంతో పాటు, పెనుగాలులు వీచడంతో క్షణాల్లో ప్రకృతి అంతా బీభత్సంగా మారిపోయింది.

అప్పటి వరకూ హుషారుగా వున్న రావుడు నీరుగారిపోయాడు. వాడి మొహం మబ్బు కమ్మినట్లనగా నిస్సత్తువతో వరండాలో కూలబడ్డాడు.

రావుడి వాలకం గమనించిన సౌజన్యకు నవ్వొచ్చింది. అంతలోనే జాలిపడింది.

'పెళ్ళయి ఇంకా మూణ్ణెల్లయినా కాని రావుడి మనసంతా గుడిసెలో ఒంటరిగా ఎదురుచూసే కొత్త పెళ్ళికూతురైన గంగి మీదే వుంటుంది' అనుకుంది.

సౌజన్య కాపురాని కొచ్చేటప్పటికే రావుడు ఇంట్లో పని పాటలు చేస్తుండేవాడు. చాకిరీ చేయడం తప్ప మరో ధ్యాసలేని మొద్దు రాచిప్పలా వుండేవాడు. ఒళ్ళు దాచుకోకుండా పనిచేసి, ఒళ్ళెరక్కుండా నిద్రపోవడమే తెలుసు.

తనెప్పుడైనా నవ్వుతూ "పెళ్ళి చేసుకోకూడదట్రా రావుడూ!" అంటే ఓ వెర్రి నవ్వు నవ్వేవాడు - "నాకెందుకండమ్మగారూ పెళ్ళి!" అంటు -

అటువంటి రావుడు ఓ రోజు తలొంచుకొని సిగ్గుపడుతూ 'మావ కూతురితో మనువు కుదిరిందండమ్మగారూ" అంటే నవ్వొచ్చింది.

"ఈ మొద్దుతో అదేం సుఖపడుతుందో" అనుకుంది.

కానీ చిత్రం! గంగ మెళ్ళో మూడు ముళ్ళు వేసినప్పటి నుండి తుమ్మమొద్దు లాంటి రావుడిలో గొప్ప ఉత్సాహం, ఉత్తేజం కనిపిస్తున్నాయి. మసి బారిన చిమ్నీలా వుండే వాడి మొహం వెలిగించిన దీపంలా మెరిసిపోతోంది.

గంగ చెక్కిన నల్లరాతి శిల్పంలా వుంటుంది. నాగరికత బొత్తిగా అంటని జానపద యువతిని తలపుకు తెప్పిస్తుంది. ఆమె నవ్వు ముక్కు కొసన మెరిసే పుడకతో పోటీ పడుతుంటుంది. భార్య ఏ మంత్రం వేసిందోకాని వాడి కెప్పుడూ గంగ ధ్యాసలే, గంగ ఆలోచనలే!

విసురుగా జల్లు కొట్టడంతో "రావుడూ! తడిసి పోతున్నావురా! హాల్లో కొచ్చి కూర్చో!" అంటూ విరజాజుల మాల కడుతూ సోఫాలో కూర్చుంది సౌజన్య.

వరండా అంచున జలపాతంలా పడుతున్న నీటి ధారల్ని చూస్తూ గంగ గురించి ఆలోచించడమే బావుందేమో, రావుడు తలకు కట్టుకొన్న తువ్వాలు తీసి భుజం మీద వేసుకొని అయిష్టంగా లేచి లోపల కొచ్చాడు.

వాడికి వానదేవుడిపై పట్టరాని కోపంగా వున్నట్లుంది ముభావంగా, అసహనంగావుండిపోయాడు.

విరజాజులు మాలకడుతూ వాడిని కబుర్లలోకి దింపాలని ప్రయత్నించింది. కాని బొత్తిగా పరధ్యానంగా వుండడంతో ఆ ప్రయత్నం విరమించుకొని పూలమాల కట్టడం పూర్తిచేసింది. సగం తుంచి టీపాయ్ మీద పెట్టి "వెళ్ళేటప్పుడు గంగకు తీసుకెళ్ళు" అంటూ మిగిలిన మాల జడలో తురుముకొని, రాక్‌లో పుస్తకం తీసుకొంది.

కారుచీకట్లు కమ్ముకొన్నాయి. వాన అంతకంతకూ వుధృతమవుతోంది.

వరండాలో దబదబ మన్న అడుగుల చప్పుడు వినిపించడంతో 'అయ్యగారొచ్చినట్లున్నారు' అంటూ రావుడు చప్పున లేచాడు.

సౌజన్యకు ప్రాణం లేచొచ్చినట్లనిపించింది. ఫణీంద్ర ఏ రోజు ఏ వేళప్పుడొస్తాడో ఎవరికీ తెలియదు. బిజినెస్ విషయాలతో ఎప్పుడూ బిజీగా వుంటాడు. వ్యాపారాన్ని నాలుగు చోట్ల విస్తరింపజేసుకొని - ఈ నిముషం ఇక్కడుంటే, మరో నిముషం మరొక వూళ్ళో వున్నట్లుంటాడు.

ఈ రోజైనా తన మనసు తెలిసి వేళకు ఇంటికి రావడం ఒక శుభ సూచకం అనుకుంటూ సోఫాలో నుండి లేచింది.

అయ్యగారొచ్చారనుకుని ఎదురెళ్ళిన రావుడు వర్షంలో తడుస్తూ పరుగులాంటి నడకతో లోపల కొచ్చిన అతడిని చూస్తూనే హఠాత్తుగా వాన పట్టుకొన్నప్పటి కంటె ఎక్కువ నిరాశపడిపోయాడు.

అతడు ఫణీంద్ర ప్రాణ స్నేహితుడు చక్రపాణి!

సౌజన్య అతడిని చూస్తూనే కనుబొమ్మలు ముడుచుకొని ఒక అడుగు వెనక్కి వేసింది. అంతలోనే సభ్యత గుర్తుకు రావడంతో పెదవులకు నవ్వు అతికించుకొని "తడిసిపోయినట్లున్నారు. లోపలకు రండి" అంటూ ఆహ్వానించింది.

"ఫణీంద్ర వున్నాడా?" సౌజన్యని చూస్తూ అడిగాడు.

"ఇంకా ఇంటికి రాలేదు."

"మై గాడ్! వాడితో అర్జంట్ పని వుంది

వచ్చాను" నెత్తి మీద అరచేత్తో కొట్టుకొంటూ అన్నాడు.

"వస్తారేమో కూర్చోండి."

"థ్యాంక్స్!" అంటూ రెయిన్ కోటు తీసి రావుడి కిచ్చి, తువ్వాలు అందుకున్నాడు. స్పిరిట్ వాసన గాల్లో తేలడంతో ఉలిక్కిపడింది సౌజన్య. ఆ ఉలికిపాటును గుర్తించినట్లుగా సన్నగా నవ్వాడు అతడు.

"అయినా ఫణీంద్ర ఇటువంటి సమయంలోనైనా వేళకు ఇంటికి రాకపోతే ఎలా?" సిగరెట్ తీసి వెలిగిస్తూ అన్నాడు.

సౌజన్య మాట్లాడలేదు. ఎందుకంటే ఫణీంద్ర గురించి అతడి కంటే బాగా తెలిసిన వాళ్ళెవరూ వుండరు. అతడొచ్చినప్పుడల్లా ఫణీంద్ర మేడ మీద గదిలో బాటిల్సు ఎదురుగా పెట్టుకొని గంటల తరబడీ కబుర్లు చెబుతూ గడిపేస్తాడు. అప్పుడు వాళ్ళిద్దరూ మాట్లాడుకోని విషయాలే వుండవు.

సౌజన్య కొన్ని మేగజైన్స్ అతడి దగ్గర పెట్టి గదిలోకి వెళ్ళిపోయింది.

చక్రపాణి టీ తాగి కప్పు ఇస్తూ రావుడితో అన్నాడు "ఏ రిక్షానో ఎక్కి గుడిసెకు పోరాదూ, కొత్త పెళ్ళాం ఎదురు చూస్తుంటుందేమో, డబ్బులు నేనిస్తానుగా?"

"అయ్యగారొచ్చేక ఎల్తానండీ!" అన్నాడు రావుడు.

"నీ ఖర్మ" పర్సు తిరిగి జేబులో పెట్టుకుని మేగ్‌జైన్ తీశాడు.

*

సౌజన్యకు మనసంతా మబ్బు పట్టినట్టుంది. వాన తగ్గితే రావుడెళ్ళిపోతాడు. కాని చక్రపాణి! అతడి చూపులు తననెప్పుడూ వెంటాడుతున్నట్లే వుంటాయి.

"ఒంటరితనం కంటె దుర్భరమైనది మరేదీ లేదని నాకు తెలుసు!"

తుళ్ళిపడింది. గుమ్మం నిలువునా చక్రపాణి! తాగిన మత్తులో వున్నాడు.

మంచం మీద నుంచి కంగారుగా లేచింది. జారి ముంజేతి మీద పడిన పమిటకొంగును చప్పున సర్దుకుంది.

'ఎంత జాగ్రత్తపడినా నా చూపును దాటిపోలేదు' అన్నట్టు చిన్నగా నవ్వాడు. రెండడుగులు చనువుగా లోపలకు వేశాడు.

ఒక్క క్షణం భయంతో చిగురుటాకులా అల్లల్లాడింది ఆమె మనసు. అంతలోనే కోపంగా చూసింది అతడివైపు.

చిరునవ్వు చెదిరిపోనీకుండా మరింత దగ్గరకొచ్చి రెండు భుజాల మీద చేతులు వేసి గుచ్చి పట్టుకున్నాడు.

పులి నోట చిక్కిన లేడిలా గింజుకుంది. మరు క్షణం బలంగా ఒక్క తోపు తోసిందతడ్ని.

చక్రపాణి ఛివాల్న ఆమెను ఒడిసిపట్టుకుని కౌగిట్లో బంధిస్తూ "నీ కాపురం గురించి తెలిసిన వాడిని. ఫణీంద్ర ఇప్పుడు ఏ మగువ కౌగిట్లోనో కరిగిపోతుండాలి. నా దగ్గర బెట్టు చెయ్యకు. అరిచావంటే అల్లరిపాలయ్యేది నువ్వే! పైగా పనివాడి ముందు పరువు పోగొట్టుకోకు. కథలల్లి చెబుతాను" అన్నాడు.

"ఛీ! నోర్ముయ్! రావుడూ!" అరిచింది.

ఒక్క పరుగున గదిలోకొచ్చిన రావుడు అనుకోని దృశ్యం చూసి ఆవేశంతో చక్రపాణి మీదకు లంఘించాడు. "అమ్మగారి ఒంటి మీద చెయ్యి వేస్తే చంపేస్తాను" అంటూ.

వాడి మాట పూర్తికాకుండానే మెడ మీద బలంగా దెబ్బ పడింది. ముందుకు తూలిన రావుడు క్రింద పడకుండానే మళ్ళీ చక్రపాణి కాలితో డొక్కలో ఈడ్చి తన్నడంతో వెల్లకిలా పడిపోయాడు. మరుక్షణం వాడిని లేవనీకుండా గుండెల మీద కాలు పెట్టి, జేబులో నుంచి చాకు తీసి గురిపెట్టి "ప్రాణాలతో వుండాలంటే గది బయట వుండు. లేదా నీకిక్కడే చావు మూడింది" అంటూ కర్కశంగా చూశాడు.

సౌజన్య నిలువునా వణికిపోయింది.

రెప్పపాటు కాలంలో రావుడు గుండె బలం తెచ్చుకుని మెరుపులా కాలితో చక్రపాణిని బలంగా ఈడ్చి తన్నాడు. చాకు జారిపోగా ఎగిరి అవతల పడ్డాడు. చివ్వున లేచి రెండు చేతులతో ఒడిసి పట్టుకుని ప్రాణ భయంతో వున్నవాడి ఆఖరి ప్రయత్నంలా వెర్రి బలంతో చక్రపాణిని బయటకు ఈడ్చుకుపోతూ "అమ్మగారో! తలుపేసుకోండి" అంటూ అరిచాడు.

సౌజన్య ధడాల్న తలుపు వేసి నిస్సత్తువతో తలుపుకు చేరగిలబడి, మరి నిలబడలేక క్రమంగా జారి కుప్పకూలింది.

హాల్లో ఇద్దరి పెనుగులాట, పిడుగుల్లాంటి దెబ్బల చప్పుళ్ళు ఆమెకు వినిపించనే లేదు. ఎంత సమయం గడిచిందీ తెలియదు.

తలుపు దబదబమన్న చప్పుడుకు స్పృహలోకి రాగా భర్త పిలుపు వినబడి లేచి తలుపు తీసింది. ఫణీంద్రను చూడగానే జరిగినదంతా గుర్తొచ్చి ఒక్కసారిగా దుఃఖం ముంచుకురావడంతో అతడి గుండెల మీద వాలిపోయి బావురుమంది.

"ఏమైంది సౌజన్యా! ఏం జరిగింది?"

"నన్నేమీ అడక్కండి. జరిగింది మరచిపోవడానికి ప్రయత్నిస్తున్నాను. దయచేసి ఇంకేమీ అడక్కండి" అంటూ ఏడుస్తుంటే చేతులు కట్టుకొని నిలబడ్డ రావుడ్ని నిలదీశాడు ఫణీంద్ర.

జంకుతూ రావుడు జరిగింది చెప్పడంతో ప్రళయకాల రుద్రుడే అయ్యాడు. నిప్పు సెగ పెట్టినట్టు అతడి గుండెలు మండిపోగా కళ్ళు ఎర్రబడ్డాయి. "ఎంత ద్రోహానికి వడికట్టాడు దుర్మార్గుడు! వాడ్ని బతకనివ్వకూడదు. ఇప్పుడే నరికేస్తాను" అంటూ శివమెత్తినట్టు లేచాడు.

సౌజన్య భయ విహ్వలై అతడి రెండు చేతులూ పట్టుకుంది. "వొద్దొద్దు. నా అదృష్టం బావుండి సమయానికి రావుడుండబట్టే ఏ అరాచకం జరగకుండా ప్రాణంతో మిగిలాను. ఇప్పుడు మీరు ఏ అఘాయిత్యానికో పూనుకొని నన్ను చంపకండి. మీరు ఏ అఘాయిత్యం చేసినా నేను ప్రాణంతో వుండను. వాడి అసలు స్వరూపం తెలిసింది కనుక ఇక వాడిని దాపుకు కూడా రానివ్వకండి" అంటూ బ్రతిమలాడి, ప్రాధేయపడి భర్త ప్రయత్నాన్ని విరమింపజేసింది.

*

తుఫాను ఉధృతం తగ్గింది. తూరుపు తెల్లబడడంతో జనం ఇళ్ళల్లో నుంచి బయటకొస్తున్నారు.

బయట ఏదో కలకలం వినిపించడంతో సౌజన్య, ఫణీంద్ర గబగబ బయటకు వచ్చారు.

రావుడు గోడుగోడున ఏడుస్తూ క్రిందపడి పొర్లుతున్నాడు. అతడి వెంట వచ్చిన పది మంది వాడిని వారించే ప్రయత్నంలో వున్నారు.

"ఏం జరిగింది?" కంగారుగా అడిగింది సౌజన్య.

"ఏం జరిగిందో ఏమోకానీ గంగ మామిడి తోపు నూతిలో శవమై తేలిందండీ!"

సౌజన్య కొయ్యబారింది. ఫణీంద్ర ఒక అడుగు వెనక్కి వేశాడు.

"రాతిరి పొద్దుపోయి తోటలో కెవరో ఎల్తుంటే చూశామండీ! సీకట్లో రావుడే అనుకొన్నాం. కాని ఆడు రాతిరంతా ఈడ్నే వున్నాడంట. మరేటి జరిగిందో ఏమోకాని తెల్లారేసరికి దీని శవం నూతిలో తేలిందండీ! గుడిసెలో కుండా, తప్పేలా చెల్లాచెదురైపోగా ఆటిమద్దెన ఈ రుమాలుంది" అంటూ ఒకడు చేతి రుమాలు తీసి అందించాడు.

ఫణీంద్ర చటుక్కున అందుకోబోతుంటే లాక్కున్నట్టుగా సౌజన్య తీసుకుంది. రుమాలు చూడడంతోనే ఆమె మొహాన నెత్తురు ఇంకి పోయినట్టయింది. భూమి పగిలి తనెక్కడో లోయల్లో పడిపోతున్నట్టు, ప్రళయం ముంచుకొచ్చి సమస్త ప్రపంచం మునిగిపోతున్నట్టు ఏవో ఆక్రందనలు, అరుపులు, ఆక్రోశాలు ఆమె గుండె లోతుల్లో నుంచి వినిపిస్తున్నాయి. వాటిని భరించడం ఆమె వశం కాకపోవడంతో కదిలి రావుడి వైపు అడుగు వేసింది.

ఫణీంద్ర ఆమె చెయ్యి పట్టుకోబోతే విదిల్చుకుంది.

క్రిందపడి పొర్లి పొర్లి తల బాదుకుంటూ ఏడుస్తున్న రావుడ్ని సమీపించి రెండు చేతులతో అతడ్ని లేపి నిలబెట్టింది.

"రావుడూ! రాత్రి నన్ను దేవుడిలా రక్షించావు. కాని నీకు జరిగిన ఈ ఘోరం నుంచి నిన్ను మేము రక్షించలేకపోయాం. అరాచకానికి పాల్పడ్డవాడిని శిక్షించాలని మీ అయ్యగారు రాత్రి ఆవేశపడ్డారు. మరిప్పుడు నీకు జరిగిన ఈ దారుణానికి కారకులైనవారిని శిక్షించకపోతే అది నేను చేసిన మహాపాపమవుతుంది. ఈ గుండె పగిలే దుఃఖం నుంచి నిన్ను విముక్తుడ్ని చేయలేనుకాని నీకు జరిగిన ఈ ఘోరానికి బాధ్యత వహిస్తూ కారకులైనవారిని శిక్షించడానికే ప్రయత్నిస్తాను. ఎందుకంటే మరో తుఫానుకు మరో గంగ బలికాకూడదు" అంటూ భర్త వైపు నిరసనగా చూసింది.

*

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

A-8, Newport Center Mall
30, Mall Drive West
Jersey City, NJ 07310
(201) 626-6200

34-33, 75th Street,
Jackson Heights,
NY 113722
(718) 429-5230

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

In this forum, every month Telugu Jyothi publishes 20 interesting questions and also provides the answers elsewhere in this issue.
This month's subject is POSTAL SYSTEMS. Since the subject is very vast, it will be conviniently published in 2 parts. All of us know, 'postal system' was in existance in one shape or other - According to our ancient scripts, messages were sent thro' clouds, thro' water, thro' pigeons, thro' winds etc. Years ago the above statement looked far fetched even for the most intelligent person. It was inconceivable. We all know now, we can send messages or letters thro' wind, thro' water, thro 'big' pigeons (airplanes) etc to any part of the world and even to moon ! Now, here are the 20 questions of Postal Systems-Part I :

1. How do you define postal system ?
2. When do you think, the postal system started, even in a primitive shape ?
3. Which was the best postal system in ancient times ?
4. In most countries, postal system is a government monopoly. Was it ever or is a private enterprise in any country ?
5. Who first proposed uniform rate of postage and when ?
6. Which country introduced the post card and when ?
7. How long did USA have 'one penny post card' ?
8. Can we reuse a stamp ? Why not ?
9. Apart from sending letters, M Os, C O Ds, and parcels etc, what other services,can the postal system in some countries,do ?
10. Which country first started franking (cancelling) the stamps and how ?
11. What method does US Post office use now-a-days to frank (cancel) stamps ?
12. Who first started the adhesive stamps ?
13. Can we send riffles, and other firearms by mail ?
14. What color envelopes are prohibited for use by postal systems ?
15. How does USA select people for imprinting their face on stamps ?
16. Does any country print other countries' leaders on their stamps ?
17. Did US postal department ever operate outside USA ?
18. Which country hauls the highest amount of mail ?
19. Most mail we receive is 'junk mail'. Can you guess what percentage is actually will be personal mail ?
20. Does modern postal system require extensive man-power ?

Answers on page no....35. .. ...

**SKYLINE**
**INTERNATIONAL TRAVEL CORPORATION**
307 East 44th Street, Suite 514
New York, NY 10017

**ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL**
**PROMPT & EXCELLENT SERVICE**
**COMPETITIVE AIR TRAVEL FARES**

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

# Dine in Elegance

We Extend This Invitation To Try

## THE FINEST INDIAN RESTAURANT

**Excellent Reviews & Recommendations**

**The New York Times**
**Asbury Park Press**
**Tri-Town News**

* Exotic Appetizers * Fresh Baked Breads * Soups

* Tandoori Specialities *

Vegetarian and Non-Vegetarian Cuisine
Catering For All Occasions & Full Take Out Service Available

# Palace of India

*Royal Indian Cuisine*

Pine Valley Plaza, 76 Highway 34, Matawan/Old Bridge, NJ




**(201) 583-0500**

Open 7 Days, Lunch 11:30 AM - 2.30 PM
Dinner 5:00 PM - 10:00 PM, Weekdays & Sunday
Dinner 5:00 PM - 10.30 PM, Friday & Saturday

**$5.00 OFF Any Dinner for 2**
Good Mon thru Fri.
Cannot be combined with any other offer.
Exp.8/15/90

# లయతప్పిన అనురాగం

## — ఉమాధర్



నా శ్రీమతికి నాపట్ల వున్న అనురాగానికి ఎంతగా పొంగిపోతానో, ఒకోప్పుడంతగా కృంగిపోతూవుంటాను.

అనుక్షణం నన్నూ, నా అవసరాల్నీ కనిపెట్టుకుని నాక్కావలసిన సదుపాయాలన్నీ సమకూరుస్తూవుంటుంది. నిజం చెప్పాలంటే నేనెప్పుడేమి చేయాలో మర్చిపోయేలా చేసింది.

అయితే ఆమెతో నాకు వచ్చినది ఒకే ఒక చిక్కు. అదీ సామాన్యమైనది కాదు.

వన్ను మరో స్త్రీ సమక్షంలోగాని, మరో స్త్రీని వా సమీపంలోగానీ, ఉద్యోగ రీత్యా కానివ్వండి — లేదా ఏదైనా ఫంక్షన్ సందర్భాల్లో కానీయండి — చూడటం తటస్థించిందో... మన్నూ మిన్నూ ఏకమయేలా అల్లరి అల్లరి చేసి పెడుతుంది. వీథి వీథంతా దద్దరిల్లిపోయేలా ఏడ్చి గోలపెడుతుంది. అలాంటి సందర్భాల్లో ఆమెకెంతో నెమ్మదిగా నచ్చచెప్పాలని అనుకుంటాగానీ, తీరా ఆ సమయం వచ్చేసరికి ఆమె వీరంగం చూసిన నాకు చిర్రెత్తిపోయి, జరిగే అల్లరి కింత ఆజ్యం పోస్తుంటాను నా వాటాగా. మామూలుగా దీన్నే 'అనుమాన పిశాచం' అంటారు. కానీ నాకు తెలుసు. నా శ్రీమతి విషయంలో ఈ మాట సరికాదు. అది నిజానికి నా శ్రీమతికి నా మీద వున్న అపరిమితమైన అనురాగం కలుగజేసే విపరీత మానసిక స్థితేగానీ మరో దుర్గుణమేమీ కాదు.

"ఏమండీ... నీరూకి కాలేజ్ వెకేషన్ మొదలయిందట. నాల్గు రోజులు మన దగ్గర గడపటం కోసం వస్తానని లెటరు రాసిందండీ..." బి.యస్సీ మొదటి సంవత్సరం చదువుతూన్న తన చెల్లి నీరజ రాసిన వుత్తరాన్ని చూపిస్తూ అంది నా శ్రీమతి "రమ్మని రాయమంటారా?"

"అదేమిటోయ్... అది (మొదట్నించీ తెల్సినవాళ్ళు కావటంవల్ల మా మధ్య చనువెక్కువ) రావటానికి నా అనుమతి కావాలా? చక్కగా రమ్మని రాయి. అది వస్తే నాకు మాత్రం సంతోషం కాదూ..." రొటీన్‌లో మనస్ఫూర్తిగా అనేసి, వెంటనే నాలిక్కరుచుకున్నాను. ఎందుకంటే నా శ్రీమతి అసహనానికి వాళ్ళ చెల్లి కూడా ఏమీ ఎక్సెప్షన్ కాదు.

"అంటే మా చెల్లి వస్తే మీ కెందుకంటా అంత సంతోషం?" అని ముక్కెగరేసి నిలేశెయ్యగలదు.

అయితే నా అదృష్టం. ఆ సమయంలో ఆమె అంత రిసెప్టివ్‌గా వున్నట్లు లేదు.

మరదలు వచ్చి నాలుగు రోజులయింది. హుషారుగా కాలక్షేపం చేస్తున్నాం. నా శ్రీమతికి మెంటల్ స్ట్రెయిన్ ఎందుకని ఎంత చనువున్నా మరదలితో అంటీ ముట్టనట్లుగానే వుంటున్నాను నేను.

పెళ్ళయ్యాక నాలో కొత్తగా వచ్చిన ఈ రిజర్వ్‌డ్‌నెస్‌ని ముందు నుంచే నాతో చనువుకే చవిచూసిన నా మరదలు అర్థం చేసుకోలేక ఆశ్చర్యపోతూండి వుంటుంది. తను మాత్రం తన సహజ ధోరణిలో చలాకీగా కబుర్లు చెపుతూ, హుషారుగా మసల్తూనే వుంది.

"ఏమండీ... ఇవాళ తొందరగా రండి... సినిమాకి వెళ్దాం..." మధ్యాహ్నం ఆఫీసుకి బయల్దేరుతూన్న నాతో అంది శ్రీమతి.

"ఓ... తప్పకుండా."

థియేటరు దగ్గర మామూలుగా టిక్కెట్లు తీసుకోవటానికి వెళుతున్న నాతో అంది మరదలు—

"బావా - జంట్స్ వైపు పెద్ద క్యూ వుందిగా. నేను లేడీస్ బుకింగ్‌కి వెళితే తొందరగా తేవచ్చు" అంది చనువుగా నా చేతిలోని డబ్బుల్ని అందుకుంటూ.

నేను అనాలోచనగా శ్రీమతి వంక చూశాను. ఓ మాటు యిదే మాట నేను నా శ్రీమతితో అంటే -

"అంటే నేను టిక్కెట్లు తెస్తే లేడీస్ మధ్యలో యిస్తాడు - హాయిగా కూర్చోవచ్చనా...' అంది కసిగా.

అంతే. అప్పట్నుంచీ ఎప్పుడూ ఎంత క్యూ వున్నా నేనే టికెట్లు తేవటం అలవాటు.

మరదలు లేడీస్ బుకింగ్‌లో టికెట్లు కొనటంవల్ల మా సీట్లు ఆడాళ్ళ మధ్యలోనే వచ్చాయి. తప్పనిసరిగా నేను నా శ్రీమతీ, మరదళ్ళ మధ్యనే కూర్చోవలసి వచ్చింది.

సినిమా మంచి రొమాంటిక్‌గా సాగుతూంది.

ఛేర్ హాండ్ రెస్ట్ మీద చేయి వుంచబోయిన నేను అప్పటికే అక్కడ వున్న మా మరదలు చేయి తగలటంతో, నా చేయి వెనక్కి తీసుకుని నా ఒళ్ళో పెట్టుకున్నాను.

"ఫర్వాలేదు బావా - మీరు పెట్టుకోండి" అంటూ నా ఒళ్ళోంచి నా చేతిని లాగి హాండ్ రెస్ట్‌పై తన చేతి పక్కన పెట్టుకుంది. ఈ కదలికకి నా శ్రీమతి కొద్దిగా సర్దుకుని నావైపుగా వొరిగి నన్ను ఆనుకుని కూర్చుంది.

సినిమా చూస్తున్న నాలో కొంచెం కొంచెంగా ప్రారంభమయిన ఆశ్చర్యం సినిమా పూర్తయేసరికి బాగా పెరిగిపోయింది. కారణం... హాండ్ రెస్ట్ మీద నా చేతి పక్కన వుంచిన మరదలి చేయి మెల్లమెల్లగా నా చేయి మీదికి పాకింది. అక్కడితో ఆగక సుతారంగా అరచేతిలో రేఖలు గీయటం సాగించింది. నా చెయ్యిని తీసివేసే ప్రయత్నం కూడా రెండు మూడు మార్లు చేయగా, అందుకు అవకాశం యివ్వకుండా దాని చేత్తో నా చేతిని గట్టిగా అదిమిపట్టింది. ఎక్కువగా కదలిక అయితే ఈ వ్యవహారం నా శ్రీమతి కళ్ళబడటం... ఆమె ఏమేమో ఊహించేసుకుని... ఇదంతా ఎందుకులే అని అలాగే భరించి ఊరుకున్నా, అంత చీకట్లోనూ ఒకటి రెండుసార్లు కళ్ళు చించుకుని దానివంక చూశా- అదిగానీ నావైపు చూస్తే కళ్ళతోనైనా హెచ్చరిద్దామని. ఊహూ, అది సీరియస్‌గా సినిమా చూసేస్తూనే వుంది; చేత్తో చేసేది చేస్తూనే వుంది. నా మౌనాన్ని ఏమనుకుందో ఏమో... తన చేతిని మెల్లగా నా భుజం మీదికి పాకించింది. నడుం మీదుగా తొడమీదికి రానిచ్చింది.

దాని చేష్టలకి వచ్చే కోపం వస్తున్నా ఎలాగో భరించాను.

సినిమా పూర్తయి జనంతోబాటు బయటికి వస్తుండగా నా శ్రీమతి గమనించకుండా మరదల్తో అన్నాను-

"ఏయ్! నువ్వు పెద్దయ్యేకొద్దీ మరీ నాటీగా తయారవుతున్నావ్... నువ్వు చేసిన అల్లరి మీ అక్కగాని గమనించివుంటేనా..."

"అంటే అక్క గమనించకపోతే నా అల్లరి మీకు బానే వుందా?" అదే స్థాయిలో అదీ కొంటెగా గుసగుసమంది.

'అమ్మో! దీంతో మాట్లాడ్డం కష్టమే' అనుకుని నోర్మూసుకున్నాను.

అయితే నా మరదలి పోకడలు పోనుపోనూ నాకు మరీ విచిత్రంగా తోచసాగాయి. ఆమె కదలికలూ, చేష్టలూ, కొంటెతనం హద్దుల్ని దాటుతున్నట్లనిపించసాగింది.

వాళ్ళక్క లేనప్పుడు నన్ను హత్తుకుంటూ కూర్చుని

### నేనే...!

"302 నెంబర్ రూమ్‌లో వున్న పేషంట్ కండిషన్ చెబుతారా?" నర్సును ఫోన్‌లో అడిగాడో వ్యక్తి.

ఐదు నిమిషాల తర్వాత ఇలా చెప్పింది నర్సు-

"ఆ పేషంట్ కండిషన్ చాలా సీరియస్‌గా వుంది. ఆ విషయం అతనికి చెప్పడం ఏమాత్రం మంచిది కాదు. ఇంతకీ మీరెవరు మాట్లాడేది?"

"నేనే ఆ పేషంటుని. నేనడిగితే డాక్టర్లు చెప్పడంలా."



మాట్లాడటం, సరసమైన జోకులు వేయటం... నేను నవ్వినప్పుడు...

"అబ్బా... మీరు నవ్వితే మీ బుగ్గలెంత బాగా సొట్టలు పడతాయి బావా" అంటూ బుగ్గలు చిదిమి ప్లయికిస్సులు యివ్వటం... నాకు కొంచెం విపరీతంగానే తోచింది.

అయినా మొదట్నుంచీ వున్న చనువువలన నేను ఆ విషయంగా మరోలా మాట్లాడటం బాగుండదని ఉదాసీనంగా వుండిపోయాను.

ఆ రోజు సాయంత్రం ఆఫీసు నించి వచ్చిన నేను రోజు లాగానే స్నానం చేసి పైజమా, లాల్చీ వేసు క్కూర్చున్నాను.

నా శ్రీమతి పక్కింటి ఫ్రెండ్‌తో కలిసి ఏదో షాపింగ్‌కని వెళ్ళిందట. మరదలు ఒక్కతే వుంది యింట్లో. నా అలవాట్లన్నీ దానిక్కూడ బాగా తెలుసు. నేను స్నానం చేసి వస్తూనే -

"బావా - టేబిల్ మీద టిఫిన్ వుంచాను. తీస్కుంటూ వుండండి... నేనిప్పుడే స్నానం చేసి వచ్చి మీకు కాఫీ కలిపి ఇస్తాను"

చలాకీగా చెప్పి స్నానానికి వెళ్ళింది.

దాని గురించే ఆలోచిస్తూ పరధ్యానంగా టిఫిన్ చేస్తూన్న నేను చల్లటి స్పర్శతో ఉలికిపడి తలతిప్పి చూశాను. పెద్ద టర్కీ టవల్ని గుండెల మీదుగా మోకాళ్ళ వరకూ చుట్టుకుని నా ఛైయిర్ వెనుగ్గా నా భుజాలపై తన చేతులానించి నిలబడింది మరదలు.

వయస్సుని మించిన బరువుతో దాని పరువం పొంగులు వెనుక నుండి నా తలని తాకుతున్నాయి.

"ఏంటి బావా - ఇంకా టిఫిన్ చేయటమే కాలేదు... నేనింత సేపు స్నానం చేసినా..." గోముగా అంది.

దాని ఈ ప్రవర్తనకి నేను నిజంగా దిమ్మెర పోయాను.

అలా బాత్ టవల్‌తో అది నాకు అంత చేరువగా వచ్చి నిలబడటాన్ని ఊహించుకోలేక పోతున్నాను.

అసలు దాని ఉద్దేశమేమిటో గ్రహించాలను కున్నాను.

తన చేతుల్ని నా భుజాల మీదుగా మెడ క్రిందికి చేర్చింది.

"అమ్మో - మీ వళ్ళు యింత వేడిగా వుందేమిటి?" కొంటెగా, కవ్వింపుగా అంది.

"మరి నీలాంటి పడుచు పరువం యిలా చుట్టి నిలబడితే ఎవరికైనా ఒళ్ళు కాలిపోక ఏమవుతుంది?" నేనూ ఊరింపుగా అన్నాను.

'నిజం...?!' అసలే పెద్ద కళ్ళని మరింత విప్పార్చి, నా తలని వెనక్కి వంచి నా నొసలిపై గట్టిగా ముద్దు పెట్టింది. నా తలని తన వక్షానికేసి బిగుతుగా అదుము కుంది.

ఒక్కసారిగా దాన్ని విదిలించి లేచి నిలబడ్డాను. ఈ పరిణామానికి అది తొట్రుపడింది.

నా కళ్ళలో కోపం చూడటం దాని కదే ప్రథమం.

"చూడు నీరూ... నువ్వు చల్లని నీళ్ళలో స్నానం చేసి వచ్చి నన్ను ముట్టుకున్నావు కనక నా ఒళ్ళు వేడిగా వుండటం సహజమే. కానీ అన్ని చన్నీళ్ళలో తడిపి

---

మంచి రచయిత ఎప్పుడూ పాఠకుడికన్నా ముందు వుండాలిగానీ, పాఠకుడికన్నా వెనుకబడి వుండకూడదు. పాఠకుడు వెనక్కి తిరిగి, రచయితని చూసి వెక్కిరింతగా నవ్వి — 'ఏమిటి ఇలా రాశావు?' అనే పరిస్థితి తెచ్చుకోకూడదు. అంటే, పాఠకుడు రచయితనేమీ ప్రశ్నించకూడదనీ, రచయిత పాఠకుడి నించి ఏమీ నేర్చుకోకూడదనీ అర్థం కాదు. పాఠకుడి నించీ నేర్చుకోవలసిందంతా రచనకు ముందేగానీ తర్వాత కాదు. తర్వాత నేర్చుకోవలసింది చిన్న చిన్న సవరింపులే కాని, సమాజం నించి ప్రధానంగా నేర్చుకోవలసింది రచనకు ముందే.

— రంగనాయకమ్మ

సేకరణ: తవుటు నాగభూషణం

తెలుగు కళాసమితి మ్యాజెర్సీ ఉగాది కథల పోటీలో రూ. 300లు బహుమతి పొందిన కథ

# పడవ విడచిన రేవులు

శైలజ ముఖంలో ఆనందం లేదు. అలాగని అయిష్టమూ లేదు పూర్తిగా భావరహితంగా వుంది. కుటుంబరావుకి కూతురు మనస్సు అర్థంకావడం లేదు. ఈమధ్య ఆమె ప్రవర్తనే చిత్రంగా వుంది విడివడని చిక్కుముడిలా కనిపిస్తోంది.

"నేను చెప్పింది సరిగ్గా విన్నావా శైలజా? వినకపోతే మళ్ళీ చెప్తాను!" అన్నాడు కుటుంబరావు.

"విన్నాను నాన్నా! పెళ్ళికొడుక్కి నన్ను చేసుకోవడం ఇష్టమేనని ఉత్తరం వచ్చింది. కట్నకానుకల విషయం మాట్లాడుకుందుకు త్వరగా రమ్మని రాసి వుంటారు! అయినా నీ కెందుకు నాన్నా ఈ తాపత్రయం! వెంటనే పెళ్ళి చేస్తావా లేదా అని నేనేం నీ పీక మీద కూర్చోలేదే!" అన్నది శైలజ.

"అదేనిటమ్మా! నువ్వడగలేదని చేతులు ముడుచుక్కూచోమంటావా నన్ను! ఇప్పటికే పెన్షన్‌గాణ్ణని నా మాట వినకుండా, నన్నో మూల కూచోబెట్టి నీ తరవాత దాని పెళ్ళి జరిపించావ్! ఇప్పుడేమో చిన్నదానికి సంబంధాలు వెతికిస్తున్నావు. పెద్ద పిల్లవి నువ్వు! నువ్వో ఇంటిదానివి కాకుండా చిన్న పిల్లలకి పెళ్ళి చేస్తున్నందుకు నలుగురూ నాలుగు రకాలుగా మాట్లాడుతున్నారు నా వెనకాల!" అన్నాడు కుటుంబరావు బాధపడుతూ.

"చూడు నాన్నా! అలా మాట్లాడే వెధవ లెవరూ మన బాధల్లో పాలుపంచుకోరు. పైసా సాయపడరు. అలాటి రాతి మనుషులతో మనకేం పని చెప్పు! మన సమస్యలేవో మనవే! అవి ఒకళ్ళు తీర్చేవి కావు. మనకి తోచినట్టు మనమే పరిష్కరించుకోవాలి. అసలు నా పెళ్ళికి ఇప్పుడేం తొందరొచ్చింది? ఇంకా నాకు ఇరవయ్యేడేగా? పెళ్ళి వయస్సు దాటిపోలేదు. నేనే కొడుకునైవుంటే నువ్వీ మాట అనవుగా! ఆడపిల్లని గదాని చిన్నచూపు చూడ్డం న్యాయం కాదు నాన్నా! కొడుకులాగే పెంచేవు! డిగ్రీ చెప్పించావు. మంచి ఉద్యోగం వేయించావ్! నీ బాధ్యతల బరువుని నన్నూ మొయ్యనివ్వు! చిన్న చెల్లి పెళ్ళి కూడా అయిపోతే అప్పుడు తీరిగ్గా నా సంగతి ఆలోచిద్దువుగానీ!" అన్నది శైలజ.

"దానికి సంబంధం కుదరడం అంత తేలికేం కాదు శైలూ!" అన్నాడు కుటుంబరావు నిరాశతో.

శైలజ నవ్వుతూ, "దాన్ని ఇష్టపడిన కుర్రాడు సిద్ధంగా వున్నాడు నాన్నా! అది పైపు నేర్చుకునే ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ అర్జునరావు నా దగ్గరికి చాలాసార్లు వచ్చాడు. చిన్ని అభిప్రాయం అడిగి తెలుసుకున్నాను. అతనంటే దానికీ ఇష్టమే! కులాంతరం అని నువ్వు వ్యతిరేకించకపోతే, చిన్ని పెళ్ళి వెంటనే చేసెయ్యొచ్చు!" అన్నది.

కుటుంబరావు తెల్లబోయేడు. చిన్నిని కులంగాని వాడికిచ్చి చెయ్యాలన్న నిర్ణయానికి వచ్చేసిందా శైలజ? లోకం ఏమంటుందోనన్న భయం కూడా లేదా? ఈ పెళ్ళంటూ జరిగితే రేపు శైలజని చేసుకోడానికి ముందుకెవడైనా వస్తాడా? ఒకవేళ రాకపోతే అవివాహితగా, ఉద్యోగం చేస్తూ కాలక్షేపం చేస్తుందా?

"నాన్నా! నీ ఆలోచన లేవిటో నాకు తెలుసు! అర్జునరావు, చిన్ని పరస్పరం ప్రేమించుకున్నారు. కులం పేరుతో వాళ్ళని విడదీస్తే అమానుషం అనిపించు కుంటుంది. అంతకంటే మించింది మరో విషయం — మన స్థితిగతులను బట్టి, ఆ కుర్రాణ్ణి కాదని, వేలకి వేలు కట్నాలు పోసి వేరే సంబంధం తేలేం! నా మాట విను నాన్నా! కులం కన్నా వాళ్ళ సుఖం ముఖ్యం!" అన్నది శైలజ.

కుటుంబరావు చాలా సేపు ఆలోచించేడు. శైలజ మాటల్లోని వాస్తవాన్ని కాదనలేక



**PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:**

# DIGITAL SYSTEM

**PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")**

R.K. VIDEO DUB — PAL • NTSC • SECAM



DIGITAL COMPUTERIZED MACHINE

ASK FOR BELANI

## R.K. VIDEO DUB, INC.

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377
(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.

ASK FOR LILU **SAM AND RAJ (718) 803-1013**

**WE DO VIDEO COVERAGE OF WEDDINGS**
**$35 — 1/2 Hour (min. 3 Hrs.)**

***SPECIAL OFFER***

## GET $5 OFF

**Regular Price of $39.95 per tape up to 3 hours**
**WITH THIS COUPON**

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

**EXTRA COPY $15 ONLY**

---

## LAKSHMI PALACE

*********************************

HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL,MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.
SUN. 12 - 5 P.M

(201) 227-3564

---

## Livingston Pediatrics

(Limited to infants; children & adolescents)

### RAMALAKSHMI YERRAMILLI M.D.

*******************************************
VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ
*******************************************

BY APPOINTMENT

| | |
|---|---|
| 345 LIVINGSTON AVE.<br>NEW BRUNSIWCK<br>NJ 08901 | 85 BRUNSWICK WOOD DR.<br>EAST BRUNSWICK<br>NJ 08816 |
| (201) 246-7171 | (201) 238-6644 |

WEEKEND AND EVENING HOURS AVAILABLE

---

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**
**8:00 A.M. TO 8:30 P.M.**

పోయేడు. నాటికీ నేటికీ సమాజం చాలా మారింది. మారుతోంది. ఇంకా ఇంకా మారిపోతుంది. మారుతున్న పరిస్థితులకు తలవంచాలి, తప్పదు అనుకున్నాడు. అలాగే తల వంచాడు. పెద్ద కూతురు శైలజ ముందుచూపుకీ, ప్రయోజకత్వానికీ ముగ్ధుడయ్యాడు.

*

ఇంటి ముందు స్కూటర్ ఆగిన చప్పుడు విని తలెత్తి చూసేడు కుటుంబరావు. స్కూటర్ దిగి, దింపిన యువకుడికి చెయ్యి వూపి గుమ్మంలోకి నడిచింది శైలజ.

"ఎవరమ్మా అతను?" అడిగేడు కుటుంబరావు.

"నా కొలీగ్ నాన్నా! పేరు గంగాధర్! వామనరావుగారని పెద్ద కంట్రాక్టర్! నువ్వు వినేవుంటావ్! ఆ[illegible] కొడుకు!" అన్నది శైలజ.

"అలాగా! అం[illegible] డబ్బున్నవాడికి ఈ చిన్న క్లర్కు ఉద్యోగం చెయ్యాల్సిన కర్మేమిటమ్మా?" అనడిగేడు కుటుంబరావు.

"అదే నాన్నా, గంగలో స్పెషాలిటీ! వాళ్ళ నాన్న ప్రజల్నీ, ప్రభుత్వాన్నీ, శ్రామికుల్నీ దోచి సంపాదించడం అతనికి అసహ్యం! తండ్రి నెప్పుడూ విమర్శిస్తూనే వుంటాడు. అతనిష్టపడితే రోజూ కార్లో ప్రిన్స్‌లా తిరగొచ్చు! ఆ ఆడంబరాలు అతనికి గిట్టవు! ఆ స్కూటరైనా లోను తీసి కొనుక్కున్నదే! ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇంకా కడుతున్నాడు" అన్నది శైలజ.

కుటుంబరావు కూతురి ముఖంలోకి పరిశీలనగా చూసేడు. అక్కడ అతనికి ఏదో వెలుగు, కళ్ళల్లో ఏదో మెరుపు, చెక్కిళ్ళపై మను సిగ్గులూ, పెదవులపై చిరునవ్వూ కలబోసి కనిపించేయి.

శైలజ మనస్సుని తండ్రిగా కుటుంబరావు గ్రహించాడు. అంతలో అతనిలో ఏదో దిగులు! శైలజ మనోరథం నెరవేరుతుందా?

కుటుంబరావులో ఎన్నో అనుమానాలు!

*

వామనరావుగారు తనతో ఏం మాట్లాడాలని తన ఆఫీసుకి పిలిపించాడో అర్థంగాక, తడబడే అడుగులతో ఆయనగారి రూంలోకి వెళ్ళింది శైలజ.

"కూర్చో శైలజా! మా గంగాధర్ నీ గురించి చాలా గొప్పగా చెపుతూ వుంటాడు. నువ్వు గొప్ప ప్రయోజకురాలివట! ఇద్దరి చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు చేశావట! మీ నాన్నకి కొడుకుల్లేని లోటు కనపడకుండా బాధ్యతలన్నీ మోస్తున్నావట... ఏమేమిటో చాలా చెప్పాడు" అన్నాడు వామనరావు. ఆయన మాటల్లో వ్యంగ్యం తొంగిచూస్తోంది.

శైలజ ఇబ్బందిగా కదిలింది కుర్చీలో.

"మావాణ్ణి ప్రేమించావటగా! నువ్వేమిటి? వాణ్ణి ఈ మహానగరంలో వున్న పెళ్ళిగాని ఆడపిల్లలందరూ ప్రేమిస్తూనే వున్నారు. ఎందుకంటే వాడి వెనక లక్షలాది ఆస్తిపాస్తులున్నాయి. బ్రహ్మాండమైన వ్యాపారాలున్నాయి. ఇంతకంటే మీలాంటి మధ్య తరగతి ఆడపిల్లలు ప్రేమించడాని కింకేం కావాలి చెప్పు! అది సరేగానీ, ప్రేమించే ముందు వాడి ఖరీదెంతో తెలుసుకున్నావా? తెలుసుకోకపోతే, నీ స్తోమతేమిటో ఇప్పుడు చెప్పు పోనీ! మా గంగని ఎంతిచ్చి కొనుక్కోగలవు?" అని అడిగేడు వామనరావు.

శైలజ, వామనరావు వైపు నిప్పులు కురిపిస్తున్నట్టు చూసింది. ఆమె కళ్ళల్లో జుగుప్స.

"వామనరావుగారూ! గంగ తన రేటెంత అని నాకు ఎప్పుడూ చెప్పలేదు. అంచేత నా స్తోమతు గురించి పరిశీలించుకోలేదు. బహుశా మీ దృష్టిలో యువతీ యువకులు ప్రేమించుకోవడానికి అందచందాలూ, ఆస్తీ - అంతస్తులూ, పెద్ద ఉద్యోగపు హోదాలూ

కారణాలు కావచ్చు. అందుకే గంగ వెనక అవన్నీ వున్నాయని చెప్పగలిగేరు. వాటిని ఎర చూపించి మీరతన్ని సంతకి తోలుకెళ్ళి బేరం పెట్టగలరేమోగానీ, నేనంత హీనస్థితికి దిగజారిపోయేదాన్ని కాదు. నేను హృదయ జీవిని[illegible] తన అభిప్రాయాలతో, ఆశయాలతో, నిరాడంబరమైన ప్రవర్తనతో, నా కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ నా మనస్సుని కదిలించాడు గంగ! కరిగించాడు. మీకున్న అహంకారాలూ, వ్యాపార దృష్టి అతనిలో ఏ కోశానా లేవు. మీరూ, మీ డబ్బూ, మీ అహంకారం పెంచుకొస్తున్న ఈ దరిద్రపు వ్యవస్థ తాలూకు మురికి అంటని స్వచ్ఛమైన మనిషి. నాలాగే, హృదయజీవి. నా ప్రేమ అతనికి తెలుసు! మీకున్న అంగబలంతో, అర్థబలంతో నన్ను అతని నుంచి దూరంగా తరిమేసినా, నేను ఆర్తిగా ఎక్కణ్ణుంచి పిలిచినా అన్ని సంకెళ్ళూ తెంపుకుని వచ్చేస్తాడు. అంత విశ్వాసం నాకు నా గంగ మీద! మీ తరం వేరు వామనరావుగారూ! మీరు కులాలూ, మతాలూ, ఆస్తులూ, అంతస్తులూ అని ఊగులాడుతుంటారు. అవిపోయిన మరు[illegible] గుండెలు అవిసిపోతాయి మీకు! మీ జీవిత గమనం నిలి పోతుంది. మా తరం వేరండీ! అన్ని అడ్డంకులూ అధిగమించి, గమ్యం చేరతాం నిరంతర పోరాటం సాగిస్తాం! మేం కోరుకున్న ప్రపంచాన్ని నిర్మించుకుంటాం!" అన్నది శైలజ ఆవేశంగా.

వామనరావు నిర్ఘాంతపోయి చూస్తున్నాడు.

అప్పుడే లోపలికి వచ్చేడు గంగాధర్.

"డాడీ! శైలూ మాటలన్నీ విన్నాను. ఆమె ఎలాంటి మనిషో మీ కర్థమైవుంటుంది. ఆమెని నే నెందుకింతగా ఆరాధిస్తున్నానో గ్రహించే వుంటారు. అలా జరగకపోతే అది మీ దురదృష్టం! మీ రెంత గింజుకున్నా, మేము మా మార్గంలో నెళ్ళేతీరతాం! మీరు వున్నచోటే వుండండి. నావ విడిచిపెట్టి వెళ్ళిపోయిన రేవుల్లాగా బావురుమంటూ మిగిలిపోవడం మీ తరం మనుషుల నైజం! శైలూ! కమాన్! లెటజ్ గెటౌటాఫ్ దిస్ హెల్!" అంటూ గంగాధర్ శైలజ చెయ్యి అందుకున్నాడు.

ఇద్దరూ చేతిలో చెయ్యి వేసుకుని బైటికి నడిచారు.

ఆ గదిలో నిశ్శబ్దం ఘనీభవించినట్టుంది.

*

---

## లయ తప్పిన అనురాగం - (ముగింపు)

వచ్చినా నీలో వేడి వుందే... అది మాత్రం చాలా అసహజం" కొంచెం కటువుగా అని బయటికి వెళ్ళిపోయాను.

శ్రీమతి వచ్చాక తిరిగి వచ్చాను. అక్కణ్ణుంచి నీరజ ప్రవర్తనలో తేడా నాకు కొట్టొచ్చినట్లు కనబడింది. వాళ్ళక్క లేని సమయం చూసి నా దగ్గరికి వచ్చి అంది-

"బావా మీ ముందు నిలబడ్డానికే నాకు సిగ్గుగా వుంది. జరిగిందాంట్లో ప్రధానమైన తప్పిదం నాదే అయినా, అసలు విషయం వింటే మా అక్క బాధ్యత కూడా వుందని మీరు ఒప్పుకుంటారు..." దాని మాటలకి దానివంక ఆశ్చర్యంగా చూశాను.

"అవును బావా. సెలవుల్లో నాల్గు రోజులుండి వెళ్ళనే అని రాసిన అక్క నేనిక్కడికి రాగానే "నీరూ... మీ బావకి ఆఫీసులో ఓ అందమైన లేడీ స్టెనో, యింకా ఎందరో లేడీ ఎంప్లాయీలు వున్నారు. అవకాశం, ఏకాంతం దొరికితే వాళ్ళతో ఆయన గారెట్లా ప్రవర్తిస్తారో తెలుసుకోవాలని వుంది. అందుకని మీ బావ దగ్గర నీకున్న చనువుతో ఏదైనా ట్రిక్ ప్లే చేసి ఆయనెలా రియాక్టవుతారో గమనించి చెప్పాలే" అంది. ముందుగా దాని పిచ్చి ఆలోచనకి దాన్ని కసిరినా, తరువాత దాని బలవంతం మీద 'సరే మిమ్మల్నో ఆట పట్టిద్దామని' సరదా పుట్టి ఒప్పుకున్నాను. అయితే కొంటెగా మొదలెట్టిన నేను, ఒళ్ళు తెలియనితనంతో వివేకం కోల్పోయి అసంబద్ధంగా ప్రవర్తించాను. మీ మంచితనంవల్ల నేనుగా మిగిలిన నేను మీ క్షమాపణల్ని కోరుతున్నాను..."

ప్రశాంతంగా నవ్వుతూ మరదలి భుజం మీద ఉల్లాసంగా తట్టి అన్నాను -

"హోమ్మో... నవల్లు బాగా చదువుతున్నావా... లేకపోతే సినిమాలు జోరుగా చూస్తున్నావా? భలే పెద్ద పెద్ద డైలాగులు చెబుతున్నావు..."

మా మరదలు వెళ్ళిపోయాక సమయం చూసి నా శ్రీమతితో సెమీ సీరియస్‌గా అన్నాను-

"నా గురించి నీకు మీ చెల్లెలు ఏమి రిపోర్టిచ్చిందోయ్" అని.

ఉరుములు లేని పిడుగు మీద పడ్డట్లు చలించిపోయింది శ్రీమతిగారు.

తెల్లముఖం వేసి నాకేసి వెర్రిచూపులు చూసింది.

సీరియస్‌నెస్ సడలిస్తూ అన్నాను—

"అహహ... ఖంగారుపడకు... అయితే నువ్వనుకునే లాంటివాణ్ణే నేనయితే, ఈపాటికి పువ్వులాంటి నీ చెల్లికి ఎంతో అన్యాయం చేసినదానివయి వుండేదానివి."

నా శ్రీమతి నోట మాట రాలేదు.

"అంతేకాదు... పిచ్చిపిచ్చి ఊహల్తో నువ్విలాంటి చిత్ర విచిత్రమైన విన్యాసాలు చేయటం సాగించావంటే నన్ను చెడగొట్టుకున్నదానివే అవుతావ్..." మన్నితంగా హెచ్చరించినట్లుగా అన్నాను. ఆ మాట కూడా భరించలేనట్లు నా శ్రీమతి నన్నల్లుకుపోయింది. నా శ్రీమతి ప్రేమాతిరేకం తెలిసిన నేను ఆమెని నా గుండె నిండుగా పొదవుకున్నాను.

సంయమనం వున్నదీ, తెలివైనది కావటంవల్ల... ఆ తరువాత నా శ్రీమతి తన వృథా అనుమానాల్తో నన్ని బ్బంది పెట్టిన దాఖలాలు లేవు.

---

**అమెరికా వ్యంగ్య చిత్రాలు**
**— సురేంద్ర / శ్రీనివాసరావు, NY**



"నాకిప్పుడు 83 సంవత్సరాలు. 20వ శతాబ్దపు ప్రథమ దశాబ్దములో పుట్టాను. ఆఖరు దశాబ్దము మొదట్లో ప్రపంచమంతా తిరుగుతున్నాను. నేను ఇరవయ్యవ శతాబ్దపు మనిషిని" అంటారు **డా. బెజవాడ గోపాలరెడ్డిగారు.** ప్రపంచ చరిత్రలోనే కనీ వినీ ఎరుగని వైజ్ఞానిక పరిశోధనల్లో ముందడుగువేసి అపూర్వమైన, అసాధారణమైన, అసామాన్యమైన పరికరాలను కనుగొన్నదీ ఇరవయ్యవ శతాబ్దం. జూన్ 30, 1990 న్యూయార్కులో జరిగిన "కే.వి.రావు - జ్యోతి రావు" అవార్డు సందర్భంలో భారత కేంద్ర సమాచారమంత్రి **శ్రీ ఉపేంద్ర** గారన్నట్లు, తె.క.స. ఇంతవరకు సన్మానించిన 40 మంది ప్రముఖులు ఒక కోవకు చెందినవారవుతే శ్రీ గోపాలరెడ్డి గారు ప్రత్యేక కోవకు చెందినవారు. రాజకీయవేత్తగానే కాక సాంస్కృతిక బంధువుగా, కళాసేవకులుగా, సంస్కృతీ పరులుగా, విశ్వకవి రవీంద్రుల సహవాసంతో విశ్వానికే ఘనత తెచ్చిన మహానుభావులు. తెలుగువారి ప్రతిభను, వ్యక్తిత్వాన్ని ఢిల్లీ కేంద్రమునకు తీసుకవెళ్ళిన పక్కా తెలుగువాడు. మొట్టమొదట (1962-63) కేంద్ర సమాచారమంత్రిగా ఆయన విశ్వవ్యాప్త సమాచార పంపిణీకి దోహదం చేస్తే, తను ఇప్పటి సమాచారశాఖామంత్రిగా ఆయన అడుగుజాడలలో నడవడానికి ప్రయత్నిస్తున్నా అన్నారు శ్రీ ఉపేంద్ర. "పాడగలనే కానీ వదనరిసే కాను" అని గుండెలమీద చేయి వేసి చెప్పుకుని నిరూపించారన్నారు ప్రముఖ గాయకులు **శ్రీ ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం** గారు. వర్ణవ్యవస్థకే, సంఘవ్యవస్థకే అతీతులై "ఏం మామా? ఏం బాబాయి?" అంటూ నాగరిక ప్రపంచంలో హెచ్చుతగ్గుల తారతమ్యం లేదని నిరూపించే విక్రమసింహపురమునకు (నెల్లూరు) గోపాలరెడ్డిగారు, తాను స్థానికులు కావడం తన అదృష్టమన్నారు బాలసుబ్రహ్మణ్యంగారు. ఎన్నో యుద్ధములలో ఆరితేరిన శ్రీ గోపాలరెడ్డిగారు, ఈ వృద్ధాప్య యుద్ధమును కూడా జయిస్తున్నారన్నారు. ఇంకా ఎన్నో వసంతాలు ఆయన అనుభవాలు మనకు కావాలని ఆయన అన్నారు. (ఇంకో విషయం ప్రస్తావిస్తూ; శ్రీ బాపు, శ్రీ ముళ్ళపూడి వెంకటరమణలు కలసి రూపొందించిన 'అ,ఆలు, గుణింతాల సంగీత వీడియో క్యాసెట్టును అమెరికాలో ప్రతి ఇంటా చూసేటట్లు వసతి కల్పించాలని శ్రీ ఉపేంద్ర గారికి సూచించారు శ్రీ బాలసుబ్రహ్మణ్యం) రాజకీయ దురంధరులని వినడమే కానీ, చూడడానికి ఇంతవరకు లభించని అవకాశం, ఈ విధంగా ఆయనకు అవార్డునందిస్తూ సన్మానించే విధంగా వ్రాయడం తమ అదృష్టమన్నారు న్యూయార్క్ ఇండియా కాన్సుల్ జెనరల్ **శ్రీ రాజేంద్రకుమార్ రై.** శ్రీ గోపాలరెడ్డిగారి అభిప్రాయాలను, ఆయన వ్యక్తిత్వాన్ని విపులించే యీ క్రింది ఇంటర్వ్యూను ఆంధ్రజ్యోతినుండి యథాతథంగా ప్రచురిస్తున్నాం. - కె.క.



శ్రీ గోపాలరెడ్డిగారు న్యూయార్కు సభానంతరం, చికాగో (ఇల్లినాయ్), వాషింగ్టన్ డి.సి., సెయింట్ లూయీస్ (మిస్సోరీ), బోస్టన్ (మాసాచూసెట్స్), బఫెలో (న్యూయార్క్), డిట్రాయిట్ (మిషిగన్) లాస్ ఏంజెలెస్ (కాలిఫోర్నియా) పర్యటించారు. ఆయనను సత్కరించే అవకాశం లభించడం తెలుగు కళాసమితి అదృష్టంగా భావిస్తున్నది.

# రాజాలక్ష్మి అవార్డు గ్రహీతతో ఇంటర్వ్యూ

శిష్టమైన రాజాలక్ష్మీ అవార్డును ఈ సంవత్సరం పొందిన డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆంధ్ర ప్రముఖుల్లో ఒకరు. రాజకీయ, సారస్వత, సాంఘిక రంగాల్లో ఆయన చేసిన కృషి విశేషమైనది. రాజకీయ రంగంలో ఆయన 'స్టేట్స్‌మన్', సారస్వత రంగంలో 'సాహితీ బంధువు'. పండిత నెహ్రూ శత జయంతి సంవత్సరం సందర్భంగా ఈ స్వాతంత్ర్య సమరయోధునికి ఈ బహుమతి ఇవ్వడంలో ఎంతో ఔచిత్యం కనిపిస్తుంది. మద్రాసులో తొలిసారిగా రాజాజీ ఆధ్వర్యాన 1937లో ఏర్పడిన కాంగ్రెస్ మంత్రివర్గంలో ఆయన సభ్యుడు. 1937లో మంత్రులైన వాళ్ళలోనూ, అంతకు ముందే మంత్రులైన వాళ్ళలోనూ ముగ్గురే ఈనాటికీ జీవించి వున్నారు. ఉత్తరభారతంలో మొరార్జీ దేశాయి, విజయలక్ష్మీ పండిట్; దక్షిణ దేశంలో డాక్టర్ గోపాలరెడ్డి. తాను మళ్లీ మనిషిగానే పుట్టి, మనిషిగానే పెరగాలని వాంఛించే శ్రీ రెడ్డి - చాలా కాలంగా 'రాజకీయ సన్యాసం' తీసుకున్నారు. ఉత్తరప్రదేశ్ గవర్నరుగా పదవీ విరమణ (1972) చేసిన నాటి నుంచి డాక్టర్ రెడ్డి రాజకీయ రంగాన్ని పూర్తిగా విడిచిపెట్టారు. ఉన్నత భావాలు, విశిష్టమైన ఆశయాలు గల గోపాలరెడ్డికి, ఎన్నో రంగాలలో ఆసక్తి వుంది; వాటిలో కృషి వుంది.

నవంబరు 19వ తేదీన మద్రాసులో జరిగే రాజాలక్ష్మీ ఫౌండేషన్ మహాసభలో డాక్టర్ గోపాలరెడ్డికి సత్కారం జరుగుతుంది. ఇరవై ఐదు వేల రూపాయల నగదు, ప్రశంసాపత్రాలతో పాటు తెలుగు ఫైన్ ఆర్ట్స్ సొసైటీ (న్యూజెర్సీ) వారు ఏర్పాటు చేసే అమెరికా యాత్రకు ఆతిథ్యం లభిస్తుంది. ఈ స్వాతంత్ర్య సమరయోధునికి జరుగుతున్న సత్కార సందర్భంగా ఆయనతో చేసిన ఇష్టాగోష్ఠి ఇది:

## జీవిత విశేషాలు

**జననం:** ఆగష్టు 5, 1907 బుచ్చిరెడ్డిపాలెం (నెల్లూరు జిల్లా)లో

**చదువు:** బుచ్చిరెడ్డిపాలెం, నెల్లూరు బందరు జాతీయ కళాశాల (1921-24) విశ్వభారతి, శాంతినికేతన్ (1924-27)

**స్వాతంత్ర్యోద్యమం:** ప్రభుత్వ పాఠశాలని త్యజించడం (1921) 1930, 31 32, 33; 40, 41, 42, 43 సంవత్సరాలలో కారాగార శిక్షలు. దాదాపు నాలుగు సంవత్సరాలు జైలు జీవితమే.

**పదవులు:** రాజాజీ మంత్రివర్గం (1937)లో, రామస్వామి, కుమారస్వామి మంత్రి వర్గాలలో మంత్రి; ఆంధ్ర దేశపు ముఖ్యమంత్రి (1955), నెహ్రూ మంత్రి వర్గంలో కేంద్ర మంత్రి (1958), ఉత్తర ప్రదేశ్ గవర్నరు (1967), ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రో- ఛాన్సలర్ (1951)

**సాహిత్యం:** తెలుగు భాషా సమితి అధ్యక్షత (1948-86) ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షత (1957-82) కేంద్ర సాహిత్య అకాడమీ అధ్యక్షత (1978-88)

**రచన:** కవితలు, అనువాదాలు అన్నీ కలిపి మొత్తం 22 పుస్తకాలు.

## రాజాలక్ష్మీ అవార్డ్ అందుకున్న డా. గోపాలరెడ్డి

"నాకిప్పుడు 82 సంవత్సరాలు. వయసు చూసి గర్వించాలేగాని, నేనేమి సాధించానా-అని అనుకుంటూనే వుంటాను. 1921లో నాలుగో ఫారం చదువుతూ, సహాయ నిరాకరణోద్యమం ప్రేరణతో చదువు మానేశాను. ఐతే, అదే నా జీవితంలో పెద్ద మలుపు. ఆ రోజుల్లో జాతీయోద్యమ ప్రభావం పిల్లల మీద కూడా బాగా వుండేది. 1920 నుంచీ నేను ఖద్దరు కట్టడం ఆరంభించాను. ఆనాటి నుంచి నేటి వరకూ ఖద్దరు తప్ప, ఇంకో గుడ్డ కట్టలేదు. అప్పుడే హిందీ భాష మీద కూడా ఆసక్తి కలిగి హిందీ నేర్చుకోడం ఆరంభించాను. అలా అప్పట్నుంచి అన్ని భాషలతోనూ పరిచయం పెంచుకుంటూ వచ్చాను. నాకు అన్ని భాషలూ వచ్చు- ఎందులోనూ పాండిత్యం లేదు! అలాగే చిన్నప్పట్నుంచి నాకు ఖగోళశాస్త్రం మీద ఆసక్తి ఎక్కువ. నేటికీ ఆ దృష్టి, పరిశీలన, అవగాహన తగ్గిపోలేదు. ఒకటో ఫారం చదువుతున్నప్పుడే చదరంగం ఆడడం ఆరంభించాను. క్రీడలలో టెన్నిస్ మీద అభిమానం. ఇలా, చిన్నతనంలో వున్న అభిలాషలు, హాబీలూ పెద్దయిన తర్వాత కూడా తగ్గిపోకుండా - వాటికి సంబంధించిన కొన్ని పదవులు కూడా నిర్వహించగలిగాను" అని తన చిన్ననాటి ముచ్చట్లు, అభిలాషలూ ఆసక్తి గురించి చెప్పారు శ్రీ గోపాలరెడ్డి.

తనకు దేశం మీద, సాహిత్యం మీదా అభిలాష కలగడానికి ప్రేరణ ఏమిటి - కారకులెవరు? అన్న విషయం మీద మాట్లాడుతూ

"నామీద గాంధీజీ, నెహ్రూజీల ప్రభావం ఎక్కువ అని నేను అనుకుంటాను. గాంధీగారి విధానాలు - అహింసా ప్రవృత్తి, శాంత స్వభావం, సత్యాగ్రహం ఆ విషయాలు ఆకర్షించాయి; నెహ్రూగారిలో వున్న 'డైనమిజమ్', శాస్త్రీయ దృక్పథం, వైజ్ఞానిక ప్రగతి - ఆకర్షించాయి. ఒక్క గాంధీగారి సిద్ధాంతాలే అయితే, అదొకరకంగా వుండేది. గ్రామీణ జీవితంలో రాట్నం వడుకుతూ ప్రశాంతంగా వుండేవాడినేమో! సాహిత్య పరంగా చూస్తే నాకు శ్రీ రవీంద్రనాథటాగూర్ ప్రభావం ఎక్కువ. ఆయన రచనలు, ధోరణి నన్ను అమితంగా ఆకర్షించాయి. మా అన్నగారు శ్రీ అరవింద్ ఘోష్ తాత్విక సిద్ధాంతానికి కట్టుబడ్డవారు. ఆయన అరవిందాశ్రమంలో కూడా కొంతకాలం వున్నారు. అప్పట్లో నాకు ఆ సిద్ధాంతం మీద అంత అవగాహన లేకపోయినా రాను రాను ఆ ప్రబోధం ఆకర్షించింది. మానవ వికాసానికి అరవిందుని బోధ ఎంతగానో తోడ్పడుతున్నది. అలా - అరవిందుని సిద్ధాంతానికి ఆకర్షితుడినయ్యాను. అందువల్ల - ఈ నలుగురి ప్రభావం నా మీద వున్నాయని నేను అనుకుంటూ వుంటాను. ఐతే, నాకు గల ప్రతిభ కన్నా - అదృష్టమే నన్ను పైకి తెచ్చి పదవులను కట్టబెట్టి, ఇంతో అంతో దేశ పురోగతికి పాటుపడేలా చేసిందని నా నమ్మకం" అని చెప్పారాయన.

గోపాలరెడ్డిగారి స్వభావం చిత్రంగా వుంటుంది. ఆ స్వభావం ఒక్కచోటే గిరిగీసుకుని కూచోదు. సాహితీ వేత్తలూ, మేధావులూ, విద్యావంతులూ కలిస్తే వాళ్లతో ఆ ధోరణిలో మాట్లాడే రెడ్డిగారు - పిల్లలతో కలుస్తారు; సామాన్యులతో మాట్లాడతారు; వాళ్ళలో ఒకడిగా మసలుకుంటారు.

*క్రీడారంగంలో తనకు గల ఉత్సాహాన్నీ, అనుభవాన్నీ తెలియజేస్తూ-*

"నేను ఒకటో ఫారం చదువుతున్నప్పుడు చదరంగం నేర్చుకున్నాను. అందులో పెద్దగా ప్రావీణ్యం సంపాదించానని చెప్పనుగాని, ఉత్సాహంగా ఆడేవాడిని. ఢిల్లీలో వుండగా నా ఉత్సాహం చూసి అక్కడి మిత్రులు నన్ను ఆలిండియా చెస్ ఫెడరేషన్‌కి అధ్యక్షుడిని చేశారు. అలా, ఐదారేళ్లు ఆ పదవిలో వున్నాను. జైల్లో వున్నప్పుడు అక్కడ చదరంగం ఆడుతూ వుండేవాడిని. రాజగోపాలాచారిగారు కూడా ఒక్కోసారి వచ్చి ఆటకి కూర్చునేవారు. అలా, చదరంగం మీద ఆసక్తి కలిగింది. ఎక్కడెక్కడ చదరంగానికి సంబంధించిన సంఘాలున్నా, వాటిని ప్రోత్సహించమని చెబుతూనే వుంటాను. ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రి ఐనప్పుడు, ఆయన్ని అభినందించడానికి వెళ్లి- "మీకు స్పోర్ట్స్ కౌన్సిల్ వుంది. దాని ద్వారా, డి.ఇ.ఓ.ల ద్వారా జిల్లాల్లోని స్కూళ్లలో చదరంగం క్రీడకు ప్రోత్సాహం కల్పించండి" అని కోరాను. అప్పుడే "యానాంని ఆంధ్రలో విలీనం చెయ్యడానికి ప్రయత్నించండి" అని కూడా చెప్పాను. తమిళనాడులో చదరంగం ఆటకు మంచి ప్రోత్సాహం వుంది. ఆ ప్రోత్సాహం ఆంధ్రలో కూడా వుండాలి.

అలాగే నాకు టెన్నిస్ ఆట మీద కూడా ఆసక్తి కలిగింది. జైల్లో డిటెన్యూగా వున్నప్పుడు ఆడేవాళ్లం. అటు తర్వాత కూడా ఒంట్లో ఓపిక, శక్తి వున్నంతవరకు - వీలు దొరికితే, ఏ పదవిలో వున్నా కూడా టెన్నిస్ ఆడేవాడిని. ఇప్పుడు పెద్ద పెద్ద టెన్నిస్ క్రీడాకారులు ఆడితే చూస్తాను. టీవీలో ప్రసారం అయితే చూస్తున్నాను. అలా నాకు టెన్నిస్ మీద ఉత్సాహం ఎక్కువ. క్రికెట్ మీద అంత లేదు" అని చెప్పారు ఆయన.

గోపాలరెడ్డిగారికి సంగీతం మీద కూడా అభిరుచి, ఆసక్తీ వున్నాయి.

బందరు జాతీయ కళాశాలలో చదువు కుంటున్నప్పుడు ఆయన అక్కడ కర్ణాటక సంగీతం నేర్చుకున్నారు. శాంతినికేతన్‌లో వున్నప్పుడు రవీంద్ర సంగీతం నేర్చుకున్నారు. అటు తర్వాత, హిందూస్థానీ సంగీతం, ఆ సొకడా కూడా కొంత అభ్యసించారు.

"జైల్లో వున్నప్పుడు కూడా సంగీతం వదిలిపెట్ట లేదు. వరదాచారిగారని సంగీతం తెలిసినాయన వుండేవారు. ఆయన దగ్గర అక్కడ కొంత నేర్చుకున్నాను. ఒక చిన్న విశేషం చెబుతాను. నేను మద్రాసు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, రాజాజీ హాల్లో ప్రవాస బెంగాలీల సభ ఒకటి జరిగింది. ఆ సభకు నన్ను ఆహ్వానించారు. నా ఉపన్యాసంలో నేను టాగూర్ పాటలు పాడాను. ముఖ్యమంత్రిగా వుంటూ పాటలు పాడడం, అంత మంది వంగ దేశస్థుల ముందు టాగూర్ పాటలు పాడడం - వాళ్లకు ఎంతో ఆశ్చర్యాన్నీ, ఆనందాన్నీ కలగజేశాయి. ఆ సభలోనే వున్న ప్రసిద్ధ గాయకుడు పంకజ్ మల్లిక్ వచ్చి నన్ను కౌగలించుకుని అంత శుద్ధంగా రవీంద్ర సంగీతం పాడినందుకు అభినందించాడు" అని చెప్పారు గోపాలరెడ్డి.

మాతృదేశాన్ని పూర్తిగా చూడలేకపోయానని ఒక సందర్భంగా చెబుతూ ఆయన-

"అప్పట్లో ఇన్ని రాష్ట్రాలు లేవు. మిజోరమ్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, నాగాలాండ్, మణిపూర్ ఈ ఐదు రాష్ట్రాలూ నేను చూడలేదు. తక్కిన ఇరవై రాష్ట్రాలూ తిరిగాను. అంచేత రాజాలక్ష్మీవారు అవార్డు ఇచ్చి అమెరికా తీసుకెళ్తారనుకోండి - దానికంటే ముందు నేను నా భారతదేశం అంతా తిరగాలి. అప్పట్లో నేను చూడలేకపోయిన ఐదు రాష్ట్రాలు కూడా సందర్శించాలని ఉవ్విళ్లూరుతున్నాను. నాకు భాషా సమస్య లేదు. నా ఉద్దేశంలో కాస్త సంస్కృతం, కాస్త హిందీ, కాస్త తమిళం వస్తే తక్కిన భాషలు కూడా కొద్ది కొద్దిగా నేర్చుకోడానికి వీలవుతుంది. ప్రయత్నిస్తే అదేం పెద్ద కష్టమైన పనికాదు. మన దేశంలో వున్న ప్రధాన భాషలన్నీ తెలిసిన మహనీయుడెవరైనా వుంటే నేను కలుసుకోవాలనుకుంటున్నాను."

"నాది విశ్వధర్మం. నేను ఈ విశ్వానికి చెందిన మతస్థుడిని" అంటారు డాక్టర్ రెడ్డి.

ఆ మధ్య కాకినాడలో జరిగిన అఖిల భారత బ్రహ్మ సమాజ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఆ సభలో మాట్లాడినప్పుడు "నేను ఫలానా మతస్థుడిని, నాది ఫలానా మతం అని ఎందుకు చెప్పాలి? నేను విశ్వభారతి విద్యార్థిని గనక నాది విశ్వమతం. అన్ని మతాలూ నావే. నేను అన్ని మతాలకూ చెందినవాడిని" అని చెప్పారు గోపాలరెడ్డి. "నేను బైబిల్ చదివాను, ఖురాన్ చదివాను. బెతెల్‌హామ్ వెళ్లాను. లుంబినీ సందర్శించాను. చాలా ఇస్లామిక్ దేశాలు తిరిగాను. నాకు ఏ భేదం లేదు - అన్నీ నావే. ఇప్పుడు కూడా నేను హైద్రాబాదు వెళ్తే ముస్లిం స్నేహితుడి ఇంట్లోనే మకాం చేస్తాను. వాళ్లు చాలా ఛాదస్తులు, నిష్ఠాపరులు. వాళ్ల మతం, వాళ్ల విధానాల మీద ఎంతో విశ్వాసం గలవాళ్ళు. ఐనా నన్ను ఆదరిస్తారు. నేను అభిమానిస్తాను. నిజానికి నేను తెలుగు వాడిగా పుట్టినందుకు గర్వించడంలేదు! హిందువుగా పుట్టినందుకు గర్వించడంలేదు! అన్ని మతాలూ నావే; అన్ని దేశాల్లూ నావే. నేను మానవుడిని!" అన్నది ఆయన దృఢ సంకల్పం.

"నేను ఈ శతాబ్దంలోని తొలి దశాబ్దం చూశాను. 1990 జనవరి వస్తే చివరి దశాబ్దం కూడా చూస్తాను. అంటే పది దశాబ్దాలూ నేను చూసినట్టే. నేను ఈ శతాబ్దపు మనిషిని! 50 సంవత్సరాల క్రితమే నేను మంత్రినయ్యాను - రాజాజీ ప్రభుత్వంలో. ఈ యాభై సంవత్సరాల కాలంలోనూ ఎన్నో మార్పులు సంభవించాయి- దేశంలోనూ, ప్రపంచంలోనూ. రాజకీయంగానూ సాంఘికంగానూ ఎన్నో పరిణామాలు కలిగాయి. కొంత వినాశనం వుంది; కొంత ప్రగతీ వుంది. ఇంకో యాభై సంవత్సరాల తర్వాత ఏం మార్పులు రాబోతున్నాయో! ఐతే నేను నిరాశావాదిని కాను. ఆశావాదిని! అటు మతం పేరుతో, కులం పేరుతో, ఇటు రాజకీయం పేరుతో ఇంకో పేరుతో వైషమ్యాలూ, ద్వేషాలూ పెరిగి హింసా కాండలు ప్రజ్వరిల్లుతున్నా - ఎప్పుడూ ఇలాగే వుంటుందని నేను భావించడంలేదు. ఇంకా హీన స్థితికి జారి పోతుందని భావించడంలేదు. ఇవన్నీ ఎప్పటికైనా సర్దుకుంటాయనీ, భవిష్యత్తు బంగారంలా వుంటుందనీ నేను నమ్ముతున్నాను."

రాజకీయపరంగా దేశం గురించి మాట్లాడుతూ, "ఏ పార్టీ వచ్చినా ఏది పోయినా పర్వాలేదు. ఏ పార్టీ అయినా రానివ్వండి. కేంద్రం మాత్రం దృఢంగా వుండాలి. రాష్ట్రాలకు ఇవ్వవలసిన అధికారాలు ఇవ్వండి; సౌకర్యాలు ఇవ్వండి. ఏమి వున్నా ఎలా వున్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం శక్తివంతంగా వుండాలి. ప్రజాస్వామ్యం మీద నాకు నమ్మకం వుంది. ఇదివరకటికంటే ఇప్పుడు విద్యారేఖ పెరిగింది. ఉద్యోగులు పెరిగారు. మానవత్వం వికసిస్తోంది. కొంతకాలానికైనా, ప్రజాస్వామ్యాన్ని మన ప్రజలు పరిరక్షించుకుంటారు - ఆ నమ్మకం నాకుంది. మనుషుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతోంది. దేశాభిమానం పెరుగుతోంది. సమస్యలు అప్పుడూ వున్నాయి; ఇప్పుడూ వున్నాయి; ఎప్పుడూ వుంటాయి. మనం నిదానంగా సమస్యల్ని ఎదుర్కొనగలిగే శక్తివంతులం కాగలుగుతాం!" అన్నారు ఆయన ఎంతో ఆశాభావంతో.

*రాజాలక్ష్మి అవార్డు పుచ్చుకోడంపై ఆయన అభిప్రాయం ఏమిటని అడిగితే-*

"పురోహితుడే పెళ్లికొడుకైనాడు" అని చమత్కరించారు. "ప్రతి సంవత్సరం నా చేతుల మీదనే ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం నా ఉత్సవమే అయింది" అన్నారు నవ్వుతూ. "ఈ సందర్భంగా ఈ అవార్డు గురించి ఒక మాట చెప్పాలి. మొదటి నుంచి కూడా శ్రీ రమణయ్య రాజా నాకు అవార్డు పొందిన వారెవరో ఆయనగానే చెబుతూ వచ్చారుగానీ, ఎన్నడూ నేను ఏ పేరూ సూచించలేదు; కనీసం మాటకు కూడా అనలేదు. ఒక్క మాట మాత్రం చెబుతూ వచ్చాను. 'ఎవరి గురించైనా రికమెండేషన్ వస్తే మాత్రం వెంటనే ఆ వ్యక్తిని అనర్హుడిని చెయ్యండి" అని!

ఈసారి ఈ అవార్డు నాకు ఇస్తున్నానని శ్రీ రాజాగారు అన్నప్పుడు - సోదరుడి వంటి వ్యక్తి దగ్గర ఎప్పుడూ ఆ ఉత్సవాల్లో పాల్గొనే నేను - ఆ అవార్డు తీసుకోడం ఏమిటి అనిపించింది. "ఒకరోజు టైమివ్వండి ఆలోచించి చెబుతాను" అన్నాను. ఆ తర్వాత ట్రస్ట్ వారే నాకో లేఖ వ్రాశారు!"అవార్డు తీసుకోడానికి అంగీకరించినందుకు కృతజ్ఞతలు -" అని. సరే! అంతా ఆత్మీయులు. వాళ్ల మనసుల్ని కష్టపెట్టడం ఇష్టం లేక "సరే" అనవలసి వచ్చింది- కారణాలు ఇవి. "ఇదొక ప్రతిష్ఠాకరమైన అవార్డు. నాకు లభించినందుకు ఎంతో సంతోషిస్తున్నాను. నన్ను ఎన్నుకున్నందుకు వారందరికీ నా కృతజ్ఞతలు."

ఇంటర్వ్యూ:

— రావి కొండలరావు




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**

**• CHAINS, COINS etc.**

**• PEARLS • CORAL**

**• JADE • GARNET**

**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**

(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432

CALL SHANTA BHAT • 718-591-5154

# A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

**बैंक ऑफ़ इंडिया** **Bank of India**

(भारत सरकार का उपक्रम) (Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# అమరావతి కథలు

సత్యం శంకరమంచి

## పందిరిపట్టె మంచం



గుళ్ళో పవళింపు సేవ జరుగుతోంది.

తలుపుల దగ్గర పాట సాగుతోంది. అమ్మ వారి విగ్రహాన్ని తలుపుకవతల, అయ్యవారి విగ్రహాన్ని తలుపుకివతల పట్టుకునుంచున్నారు.

అమ్మవారివైపు నుంచి పాట......

నీవు నేనును పూల పాన్పున నిదురబోవుచు నుండగా
నీవు నేనని, లేపి ముద్దిడి, నీదు పేరున పిలిచెరా
ఆ వధూమణి ఎవతెరా నీ అంతరంగము దానిపై
తావలం బమరావతీపుర ధామ శ్రీ అమరేశ్వరా!

అలా అమ్మవారు నిలదీసి అడుగుతూ, చెప్తేగాని తలుపు తీయనంటుంటే ఆ వచ్చినావిడ గంగమ్మ అని చెప్తాడా ఆయన? ఏదో సమర్థకాలు చెప్పుకుంటున్నాడు సంసారం కోరినవాడై.

అమ్మవారి పాట లోపల్నించి దేవదాసీలు పాడ్తుంటే చినముత్తెం తనూ గొంతు కలుపుతూ అభినయిస్తోంది. చినముత్తెం కంఠం పావురాయి కువకువలా వుంటుంది. మల్లెతీగకు జోడు మామిడి పళ్ళు కాసినట్టుంది చిన ముత్తెం శరీరం. ఒక్క కంటిచూపుతో, పంటి బిగింపుతో, పెదవి మెదుపుతో పోతుటీగల్లాంటి సొగసు గాళ్ళని గులాములుగా చేసుకోగల అందగత్తె చినముత్తెం. కొంగు తగిలితే సరేసరి- ఆ కొంగు పైనించి వచ్చే గాలి తగిలితే చాలని ఎదురుచూస్తున్నవాళ్ళు అనేకులు. అయితే చినముత్తెం ఎవరికీ మనసు పెట్టలేదు. తల్లి పెదముత్తెం తొందరపెట్టనూ లేదు.

చినముత్తెం అభినయిస్తుంటే, ఆ కాలి గజ్జలు ఘల్లు ఘల్లుమంటుంటే మంటపంలోని జనానికి వొళ్ళు ఝుల్లుమంటోంది. అలలు అలలుగా కదులుతున్న చేతులు, వొదిగి పారుతున్న నదిలా కదులుతున్న నడుము, మాట మాటకీ అంటుకుని విడిపోతున్న ఆ లేత పెదవులు, చెమటకు కరుగుతున్న బొట్టు, ఎగిరెగిరి పడుతున్న జడకుప్పెలు చూస్తూ బొమ్మలైపోయారు జనం. కాని చినముత్తెం జనంవైపు చూడదు. అలా దూరంగా చూస్తూ పాడుతుంది. ఆ చూపు నందీ శ్వరుడిమీంచి స్వామివైపు పాకుతున్నట్టుంటుంది. ఆ అభినయం ఆ స్వామికోసమే అన్నట్టుంటుంది. పైపైకి, పైపైకి చూసే చినముత్తెం చూపు ఆ రోజున అక్కడే ఆగిపోయింది.

అవతలపక్కనుంచి బుల్లి రామయ్య శివుడు తరపున పాడుతున్నాడు.

బుల్లిరామయ్య మిసిమి చాయవాడు- నూనూగు మీసాలవాడు. జరీ కండువా విశాలమైన ఛాతీమీద వేలాడుతుండగా గొంతెత్తి పాడుతున్న బుల్లి రామయ్యను చూసి చినముత్తేనికి వొళ్ళు జలదరించింది. ఎన్నిసార్లు చూసింది కాదు బుల్లి రామయ్యని! అయినా ఆ రోజు చినముత్తెం వూహలు, చూపులు బుల్లిరామయ్యని దాటి వెళ్ళలేకపోతున్నాయి.

'చేకోవే అమరావతి పురవరా శ్రీ బాలచాముండికా!'

అని బుల్లిరామయ్య పాడుతుంటే తన్నే పిలుస్తున్న ట్టుంది చినముత్తేనికి. తన్ని ఆదుకోమంటున్నాడు! తన్ని గుండెలకు హత్తుకోమంటున్నాడు! చినముత్తెం పాపట గొలుసు పక్కకు జారింది. కొప్పునున్న నాగరం చెదిరింది. అడుగు తప్పింది. పైట జారింది. అది చూసిన పెదముత్తెం తాళం చిప్పతో కూతురు నెత్తిన టంగున మొట్టింది. తెలివొచ్చింది చినముత్తేనికి.

మూడో రోజు సేవలో చినముత్తెం బుల్లిరామయ్యని చూస్తూనే పాడింది. అతనికోసమే అభినయించింది. సేవ అయిపోయాక ప్రసాదాలు పెడ్తుంటే తనకు పెట్టిన ప్రసాదం పక్కనున్న బుల్లిరామయ్య చేతిలో పెట్టి పరుగు పరుగున ఇంటికెళ్ళింది. బుల్లిరామయ్య తెల్లబోయాడు.

పెదముత్తెం కూతురికి జడవేస్తూ 'ఏవే కానీ లేనివాణ్ణి కట్టుకుంటావా? పెళ్ళాం బిడ్డలున్నవాడికి పెళ్ళాం అవుతావా?' అంటే చినముత్తెం వంచిన తల ఎత్తకుండానే బదులు చెప్పింది. 'అమ్మా! మనసు ఆయనదైన తర్వాత ఆయన కానీ నాకెందుకమ్మా, నా కాసులు ఆయనివి కావా? ఆయన పిల్లలు నా పిల్లలు కారా? ఆయమ్మ నా అప్ప కాదా!' పెదముత్తెం మారు మాట్లాడలేదు. నిర్లిప్తంగా నవ్వుకుని కూతురు తల్లో పూలు పెడ్తూ 'మంచిరోజు చూసి అల్లుడిగారికి కబురుపెడ్తాను' అంది.

ఆనాటినుంచీ పెదముత్తెం ఇంటినుంచి బుల్లి రామయ్య ఇంటికి అన్ని సంబారాలు వచ్చేవి. ఏ లోటూ లేకుండా బుల్లిరామయ్య భార్యాపిల్లలు కాలం గడపడమే కాకుండా ఇంట్లో ఏ ఇబ్బంది వచ్చినా పిల్లలు పెద ముత్తెం ఇంట్లోనే కాలక్షేపం చేసేవారు. చినముత్తేన్ని 'బజారమ్మా' అని పిలిచేవారు. పెదముత్తెం కూతురు ఆనందం చూసి తృప్తిగా వెళ్ళిపోయింది. చినముత్తెం బుల్లిరామయ్య కళ్ళలోకి చూస్తూ బొట్టు దిద్దుకుంటూ, ఆయన పలుకులో స్వామి పిలుపు వింటూ ముప్ఫయి ఏళ్ళు గడిపింది.

చివరి రోజుల్లో చినముత్తెం పట్టెమంచం మీద లేవలేక పడుకుంటే పక్కనే కన్నీళ్ళు పెట్టుకుంటున్న బుల్లి రామయ్యను చూసి 'తప్పు' అంటూ కొంగుతో అతని కళ్ళు అద్దింది. అదే పట్టె మంచం! పెదముత్తెం తమ ఇద్దరి కోసం చేయించింది. ఆ మంచానికి చుట్టూ అవే గాజుపూసల పేర్లు. 'పిల్లలు జాగర్త! అప్ప జాగర్త!' అంటున్న చినముత్తేన్ని చూసి బేజారయిపోతున్నాడు బుల్లిరామయ్య.

ఎక్కడలేని శక్తి తెచ్చుకుని కళ్ళు వెలిగిపోతుండగా చినముత్తెం ఆఖరి మాటలు చెప్పింది. 'సామీ! నేను నీకు ఏమిచ్చుకున్నానో తెలియదు. కాని పిల్లల కేవీ ఇవ్వలేదు. నేను పోయాక ఈ పట్టెమంచం మీ ఇంట్లో పడకగదిలో వేయించు. పిల్లలు పెద్దవాళ్ళయ్యాక పడుకుంటారు.'

అంతే- ఆనాటినుంచి బుల్లిరామయ్యగారి కొడుకులూ, కోడళ్ళు- మనవలూ, మనవరాళ్ళ శోభనాలు, కార్యాలకు ప్రత్యక్ష సాక్షి ఆ పట్టెమంచం!

---

### మేలుకోని మానవత — (3వ పేజీ తరువాయి) ముగింపు

వారున్నారు-అంతో ఇంతో విద్యాధికులూ వున్నారు. కాని ఎవరిలోనూ ఈషణ్మాత్రం మానవత మేల్కో లేదంటే ఆ జీవి మరణయాతన గుర్తించలేకపోయా రంటే డబ్బుమీద ప్రతి మనిషికీ వున్న ఆశ-తమకం-వ్యామోహమే కారణం.

పోలీసులు వచ్చారు-బ్యాగ్ హ్యాండోవర్ చేసు కున్నారు- అతన్ని కాదు పోతున్న ప్రాణాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కొడుకు మరణవార్త విని కుప్పకూలిపోయాడు జగదీశ్వరరావు.

బ్యాగ్‌లో వున్న పదివేలు తండ్రికి అప్పగించారు సిన్సియర్‌గా పెద్దలు- ఆ డబ్బు బ్యాగ్ చూసి వికటంగా నవ్వుకున్నాడు మనసుచెదరిన జగదీశ్వరరావు. తన కొడుకుదగ్గర ఎంత డబ్బు వుందో తనకి తెలుసు- ఎంత కాజేశారో తనకి తెలుసు. ఏదో కొడుకు బిజినెస్ పెట్టి లక్షలు ఆర్జిస్తాడని, ఆడపిల్లల పెళ్ళి అప్పుడే చేయవచ్చని బంగారు కలలు కన్నందుకు తన ఆశలన్నీ సంధికొట్టుకు పోయాయి.

''నలభైవేలు పోయాయమ్మా- అన్నయ్య ప్రాణంతో పాటు'' అంది ఏడుస్తూ కమల.

''లక్షల విలువచేసే వాడి ప్రాణమే పోగాలేంది నలభై వేలు పోయినందుకు ఎందుకమ్మా దుఃఖం'' అంది హేమాంబ- పేరు మృత్యుంజయరావయినా మృత్యువు నెదిరించలేని అల్పాయుష్కుడిని తలచుకుంటూ. సగం సరుకుతో నిండిన కొట్టు- మిగిలిన అప్పు- ఆగిపోయిన ఆడపిల్లల పెళ్ళిళ్ళు- అన్నీ పెద్ద కొండరాళ్ళలా మీద పడ్డాయి జగదీశ్వరరావుకు వృద్ధాప్యంతోపాటు.

'ఆ యాక్సిడెంట్ అవగానే అన్నయ్యని ఏ ఆస్పత్రికి తరలించినా బతికేవాడు! ఒక్కరు కూడా ఆ పుణ్యం కట్టుకోలేకపోయారంటే- 'అమ్మా ధనలక్ష్మీ! నీ శక్తి అపారం' అనుకుంటూ కళ్ళు వత్తుకుంది పెళ్ళి ఘడియకోసం ఎదురుచూస్తున్న కమల.

## The Story of Vinayaka

Once Gajasura, a demon king in the form of an elephant did penance for Lord Siva and requested Him to stay in his stomach so that he never loses him. Lord siva agreed and entered the stomach of Gajasura. Parvati, the wife of Siva and other Angels requested Lord Vishnu to somehow bring Lord Siva back. Lord Vishnu with the help of Brahma and other Gods, decorated Nandi, the escort of Siva, as "Gangireddu", an entertaining ox, and started performing dances in the streets of Gajaapura. Impressed by the performance, Gajasura told Vishnu to ask for any thing He wants. Vishnu then removed the disguise and said that Nandi came in search of Siva. Gajasura, realizing the truth requested Siva to make his head worshipped by everybody in the Universe and also requested Him to wear his skin. Siva accepted. Nandi then pierced Gajasura's stomach and got Siva out. Knowing that Siva is coming to Kailasa, His abode, Parvati sculpted a figure of boy, gave him life, and told him not to allow anybody while she was bathing. When Siva arrived, the boy stopped Him from entering the house. Siva got angry and beheaded the boy with His spear. Parvati was overjoyed with the arrival of Siva and after a while she asked Him about the boy at the door. Siva repented to what He has done and attached the head of Gajasura to the boy and gave him life. The boy was named Gajaanana and he, taking a mouse as his escort, started serving the parents with all piety. After some time, Siva and Parvati also got another child named Kumaraswami or Muruga, who, with peacock as escort, became the General of divine army and protected the heavens from people with demonic instincts.

One day the Angels requested Lord Siva to make somebody as the head of all obstacles so that by praying to Him, they can overcome the obstacles. Both Gajaanana and Kumaraswami opted for the position. Siva then said that whoever takes bath in all the sacred rivers of the universe and returns to Kailasa fastest, would be eligible for the position. Kumaraswami was very happy as he can go faster on his peacock escort and he started for the trip immediately. Gajaanana could not meet the challenge as his escort was a mouse. When he requested Lord Siva for advice, Siva got pity on him and suggested to recite "Narayana Mantram", which provides him with the power of conquering the world. Gajaanana started reciting the Mantram and worshiped Lord Siva by going around Him three times. To the surprise of Kumaraswami, wherever he went, he started seeing Gajaanana coming out of the river after taking a bath. Knowing the strength of Gajaanana and his shrewdness, Kumaraswami requested Siva to give the position of the head of all obstacles to Gajaanana who is also known as Vigneswara, Vinayaka and Ganesha.

Anything you start the first time, you pray to Vinayaka and seek His blessings so that He could prevent the development of the obstacles and make the tasks completed. On His birthday, we clean ourselves by taking a bath and by wearing new clothes, which signify purity and newness in one's self and worship Lord Ganesha by offering him sumptuous food and fruits. During the pooja, we invite Ganesha, give him new clothes, feed him with the items of interest to him and forward our requests to remove the obstacles. We also pray Ganesha for His blessings in our education as He is also the God of Education.

NEWS: CONTD:

ప్రతి యేడాదీ **రాజాలక్ష్మి అవార్డు** గ్రహీతకు మన తెలుగు కళాసమితి బహూకరించే **డా॥ కే.వి. రావు- డా॥ జ్యోతి రావు** అవార్డు $2000 నుండి $2500 డాలర్లకు పెంచబడిందని తెలుపుటకు సంతోషిస్తున్నాము. డా॥ రావు దంపతులు $1,500 నుండి $2,000 కు, డా॥ సోమయాజుల చలపతిరావు దంపతులు, కొలరాడోస్ప్రింగ్స్, కొలరాడో $500.00 ను బహుమతికై విరాళమిస్తున్నారు. తెలుగు కళా సమితి వారికి అభినందనలను తెలుపుతున్నది.

As you may be aware of, TFAS annually presents the **Dr. K.V. Rao-Dr. Jyothi Rao** award to the **Raja Lakshmi Award Winner.** The amount this year had been $2,000 ($1,500 given by **Dr. K.V. Rao** couple and $500 given by **Dr. Chalapathi Rao Somayajula couple, Colorado Springs, CO)** TFAS proudly announces that this award has been increased to **$2,500** from the year 1990. Dr. K.V. Rao-Dr. Jyothi Rao increased their contribution from $1500 to $2000. TFAS congratulates the contributors.

*********************************************************************

త్వమేవాహం:

ఆయన
కొన్ని దశాబ్దాల పాటు
కోటానుకోట్ల రూపాయల
ఆస్తులు సంపాయించిన తర్వాత
తన్నంత ఎత్తుకెదగ నిచ్చిన
ఊరు కుళ్ళు కంపు కొడ్తోందని
గ్రహించారు హఠాత్తుగా!
దుస్తులు మార్చుకుని
చీపురు చేత బట్టుకుని
తుడిచేందుకు బయటకొచ్చారు.
ఎడతెరపి లేకుండా
ఎగిరొచ్చి పడ్తోంది చెత్త!
ఎక్కడ్నుంచా అని చూస్తే
వారిల్లే కన్పించింది పరిహాసం చేస్తూ!

— సీ యస్సే. మురళి
Claremont, CA.

దేవుడు

మాకూ కావద్దూ? దేవుడు?
మా పాపాలకు ప్రాయశ్చిత్తం (లైసెన్సు)
మా ఆగడాలకు అనుమతి (పర్మిట్)
దేవుడున్నాడని తప్పులెన్నైనా చేయొచ్చు.
ఏడీ? ఎక్కడ? దేవుడు అన్నామో!
వీడికంటే పాపాత్ముడు ఎవ్వరు?
అంటాం సుమా!
(మహాత్ముడు గోరా గారికి నివాళులు
అర్పించుకుంటూ .... సిరా, FLUSHING, NY

తెలుగు కళా సమితి (న్యూజెర్సీ) వారి కార్టూను పోటీలో
బహుమతి పొందిన కార్టూను



# Letter from the President

Dear Members/Guests:

"When there are two Telugu people, there are two opinions". "No. There would be four opinions". listening to the two gentlemen, I remarked that they seem to agree that there would at least be two opinions from two people. We, as TFAS Trustees, sometimes face difficulty in deciding the right choice. This happens becasue we get mixed signals from the members. Even if we try to satisfy the majority, there could be a large minority unhappy. Here are some examples of the mixed signals.

Mahesh Saladi spent significant effort in directing the drama and coordinating the Summer Festival and Dr. B. Gopala Reddy Award Ceremony on June 30, 1990 with the help from a number of volunteers. Many said the program was successful (even though the delay should have been avoided). But some thought the lite music was inappropriate considering our guests from India. Of course, the problems with the audio system and the delay in the program added to the dissatisfaction.

Some complimented us for bringing TLCA participation. Some others weren't sure of the appropriateness of this decision since it was a TFAS award ceremony. They even asked why we had TLCA banner along with TFAS banner.

We charged for the coffee because the admission for the program was free--but some complained against the idea. Some others thought we could have arranged dinner for all, like our Ugadi and Deepavali tradition. Yes, it would be nice, but we have difficulty in getting enough volunteers to cook for two programs a year so we don't want to add more burden to our volunteers. Catering was suggested but at $10 per plate we don't believe that catering would be a satisfactory solution.

We get mixed signals on some other matters too. Some like the mementos we give to the participants in the programs, some don't. Some say we should pay to our youth to help us at the functions, but some strongly believe such help should be voluntary. I can go on, but you get the idea.

We discussed with previous trustees and got some guidance. They told us that a good drama and home cooked Telugu Dinner at reasonable admission charges are essential for the program success. Some music (but not the serious classical type) and some participation by children (usually dance) are good starters. What do you think?

Changing the subject, by now you must have caught with the news that Lakshmi Rao, Usha Raghunathan and Ram Rao, youth members of TFAS, took an active role in the TANA Youth Conference in St. Louis, July 6-8, 1990 (see India Abroad, July 13). TFAS is proud of them. CONGRATULATIONS!

One of our members asked me for our membership directory. This has been our project for some time but we haven't completed it yet. We cannot publish addresses and telephone numbers without proper approval of the members themselves. Our information on each member's preference is sketchy. You will receive a request shortly to tell us if you have any objection for your name, address or telephone number to be published. Please respond promptly. As soon as we have the information, we can start compiling the directory.

By the time you see this note, the TLCA picnic and the CMANA concert by Radha Venkatachalam would be over. Our next program is on August 26-- Vinayaka Pooja, Entertainment and Anand Bazaar at Franklin High School. We are doing this for the first time, and we hope you will participate and make it a success!

Murty P. Bhavaraju
TFAS-President

*************************************************************

# NEWS

1. **Congratulations** to **Mr. Prem Vadlamudi,** s/o Dr. and Mrs. Krishna Vadlamudi of New Hartford, for being the New Hartford High School's salutatorian. He is the winne rof Empire State Scholarship, Rensselaer medal and scholarship for Math & Science. He is a finalist in the National Merit Scholarship program. Prem and his brother won New York State High School Tennis Doubles Championship (1988-89).

2. **Congratulations** to **Miss Rani Emandi** and **Miss Jyothi Madala,** TFAS Youth Members, for winning the **1st Runner up and 3rd Runner up** at the First Miss Telugu America Pageant at St.Louis, July 7, 1990. The other winners are: **Miss Sridevi Sarma, Title Holder** and **Miss Sougandhi Devaraju, 2nd Runner up.**

3. TFAS proudly congratulates the following winners in the **Youth Scholarship Contest organized by TANA & Telugu Foundation: Mr. Prem Vadlamudi, New Hartford, CT, $1000 scholarship winner, Miss Sailaja Sastry, Randolph, NJ, $1000 schoalrship winner, and the Certificate of Appreciation Winners: Mr. Ravindra Majeti, Cincinnati, OH; Mr. Sapan Polepalle, Holmdel, NJ; Mr. Jagannath Devulapalli, Glendale Heights, IL: Miss Padmaja Pindiprolu, Syosset, NY; Mr. Kiran Batchu, Glendale Heights, IL; Miss Sarada Gurubhagavatula, Baltimore, MD; Mr. Harish Jasti, Elmhurst, NY; Mr. Vasava Dronamraju, Aurora, IL. (The Underlined winners are TFAS Youth Members. Congratulations again!!!)**

*************************************************************

**OBITUARY:**

It is with profound grief, we announce the death of **Padmabhushan G.A. Narasimha Rao** on July 2, 1990 in India after a brief illness. After retiring as a Chief Engineer of Nagarjunasagar Project, he became the Technical Advisor to the United Nations (1970-82). He has been very active in the New York-New Jersey Telugu Community, being the First and Second President of TLCA, New York. He is survived by his wife, two sons and two daughters. తె.క.స. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబీకులకు సంతాపం తెలుపుతున్నది.

# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515

## ※పాత్రసామానుతో పోరాటం※

(దండకం) — శిష్ట్లా వర్ధని

HUNTSVILLE, AL

(ఉపోద్ఘాతం: "DISHES, DISHES, DISHES, SINK నిండా DISHES! ఎప్పటికీ తరగవు — ప్రొద్దున లేచిన మొదలు రాత్రి పడుకునే దాకా ఇదే పని, ఇదే స్మరణ. ఎవరో అన్నట్టు అనిపించింది ఒక రోజున — పొద్దూకులు డిషెస్, డిషెస్ అని దండకం చదవక పోతే ఒక దండకం వ్రాసేయకూడదూ! అని".)

ఓ పాత్ర సామానులారా! వండుటకు ఉపయోగపడే పాత్రలారా! మరి తిని తాగేందుకు ఉపయోగపడే పాత్రలారా! వినండి, వివరంగా మనమధ్య నడిచే అంతులేని తెంపులేని యీ పోరాటం.

దశ శతాబ్దాలుగా శత దశాబ్దాలుగా మా జాతి మీ చేత వాతలు పడే రీతులు వేరేగానీ రాతలు ఒక్కటే!

రాతిలో చేసినా, మట్టిలో చేసినా మరి లోహాలలో చేసినా... పాత్రలు పాత్రలే కదా. తోమేది తొలిచేది తుడిచేది తప్పేది కాదు కదా! అది అంతులేని తంతే గదా!

కట్టెల పొయ్యి, బొగ్గుల పొయ్యి, గ్యాస్ ఎలెక్ట్రిక్ పొయ్యిలమీద వండినా, మరి మైక్రోవేవ్‌లో వండినా తోమడం, తొలవడం, తుడవడం అవసరం కదా! అది తరగని ఆరాటమే కదా!

రాతి యుగంబు మొదలు స్పేస్ యుగంబు వరకు రాతిచిప్పల్లో, సత్తు బొచ్చెల్లో, వెండి కంచాలలో తిన్నా.. మరి తెల్లని చైనా పళ్ళేలలో తిన్నా... మరీ నున్నని కొరెల్ పళ్ళేలలో తిన్నా.... తోము కోను, తొలుచు కోను, తుడుచుకోను అవును కదా! అది మరువలేని మననమే కదా!

మరి నాగరికత పేరుతో స్పూన్లు, ఫోర్కులూ, కత్తులు కూడా, కాఫీ కప్పులు, హాట్ చాక్‌లెట్ మగ్గులు, మరి కోక్ గ్లాసులూ, నీళ్ళ గ్లాసులలో కూడా కలిపి పెరపెట్టి, అంతులేకుండా, తెంపు లేకుండా, సింక్ నిండా పడి పెచ్చరిల్లగా......

బర్త్‌డే పార్టీలు, గ్రాడ్యుయేషన్ పార్టీలు, బేబీ షవర్, హౌస్ వార్మింగ్ పార్టీలు, ఇలాంటి ప్రత్యేక సందర్భాలు, వాటికై మనం చేసే ఆర్భాటాలు, పోయే ఆడంబరాలు, తయారు చేసే తినుబండారాలు, తత్ఫలితంగా పోగయ్యే అన్నిరకాల పాత్ర సామానులూ..

పేపరు ప్లేట్లు, కప్పులు, ప్లాస్టిక్ స్పూన్లూ, ఫోర్కులూ — డిష్‌వాషర్ సాయం కొంతవరకే గదా!

మినీ మెయిడ్ సర్వీసులూ, మాక్సీమెయిడ్ సర్వీసులూ, లివిన్ మెయిడ్ సర్వీసులూ .. అందేది కొందరికే కదా! శ్రీవారు విసిరే, చిరంజీవులిచ్చే సహాయాలు కన్నా, సలహాలు మిన్న....

పిట్జాలు, టాకోలు, చిమెన్లు, (పింపులు అన్నీ) ఆయి నాలుగో నాటికే అన్నమో రామచంద్రా!

మారామముగా, మంచి గారాముగా, అతి సుకుమారముగా పెరిగిన మేము,
రైసుకుక్కర్లు, ప్రెషరు కుక్కర్లు, మరి కార్నింగ్‌వేర్, ఫేబర్‌వేర్, మరి మైక్రోవేవ్ వేర్‌ల సహాయంతో, ఓర్పు, సహనాలతో, శక్తి సామర్థ్యాలతో, యుక్తి నైపుణ్యాలతో, మా కుటుంబ సుఖసంతోషాలకై, ఆయురారోగ్యాలకై, వండి వారుస్తాము. ఉండి వడ్డిస్తాము. అవసరమైతే సతాయిస్తాము, నిన్నటివి ఇవాళనో, నేటివి రేపో, రేపటివి మాపో కాకపోతే అన్నిటినీ వీకెండ్‌కో, మొత్తము మీద కడుగుతాము, తొలుస్తాము, తుడుస్తాము — విసుగొస్తే అరుస్తాము కూడా!

యుగాలు మారినా, శతాబ్దాలు మారినా, తరాలు మారినా, మరి విధానాలు మారినా, వసతులు మారినా — ఓ పాత్ర సామానులారా! మన మధ్య పోరాటం మారదు! విజయమెవ్వరికైనా పోరాటం ఆగదు! జరిగి పోయే ఈ పోరాటం, తెగని ఆరాటం! ..........

## అమెరికా నవ్వులు... చక్కని పువ్వులు

1. ఇద్దరు పరిచితులు ఒక పెద్ద సంతలో కలుసుకుని ఏదో రాజకీయం మాట్లాడుకుంటూ వుంటారు. ఇంతలో ఒకతను ఖంగారు పడుతూ —
"అరే నా భార్య, ప్రియురాలు కలిసి వస్తున్నారు!!"
వెంటనే వాళ్ళను చూసిన రెండో ఆయన —
"అవునూ?? నా భార్య, ప్రియురాలు కూడా!!!"

—oOo—

2. పేషంటు: "డాక్టరుగారూ! నేను ఫోటో ఫిల్ము మింగానండి!!"
డాక్టరు: "భయంలేదు. ఎటువంటి అసభ్యకరమైన చిత్రాలు కడుపులో డెవెలప్ కావు లెండి...."

—oOo—

3. విమానంలో ఒక చిన్న బాబు బంతి ఆడుకుంటున్నాడు. ఆ బంతి ఆపుకోకుండా ఒక ముసలి ప్రయాణీకుడికి తగలగానే.. ఆయన మర్యాదగా, కోపంలో —
"బయటికి వెళ్ళి ఆడుకోకూడదూ"....(!!"

—oOo—


TRAVEL TO INDIA

FOR COLLEGE CREDIT

January 2, 1991 thru January 24, 1991

Undergraduate students receive 3 credits for the Course. Adults are also welcome to travel for pleasure. You will cover 14 cities -- New Delhi, Agra, Jaipur, Calcutta, Bhubaneswar, Puri, Hyderabad, Bangalore, Mysore, Madras, Cochin, Goa, Pune, and Bombay.

Cost per person of $3,450 will cover economy air fare from New York to India and back, air fare for ALL domestic flights in India, accommodation in 5-Star hotels based on double occupancy, three FULL meals a day, costs of excursions by motor coach and motor boat, and ALL entrance fees to monuments, museums, cultural events, baggage handling and porterage.

For further information, please write to Professor Anand Mohan, ACE Program, QUEENS COLLEGE, City University of New York, Flushing, New York 11367 or call him at home (718) 723-4641.

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

---

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# The Fastest Way For Your Savings To Grow...

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725(
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# MISS TELUGU AMERICA PAGEANT 1990

**By Kidambi Raghunath**

**CONGRATULATIONS! MISS SRIDEVI SARMA THE FIRST MISS TELUGU AMERICA, 1990!!!**

The First Miss Telugu America Pageant was held on July 7, 1990 at SIU Campus, Edwardsville, IL during the 3rd TANA Youth Conference, July 6-8, 1990, St. Louis, MO. **Miss Sridevi Sarma**, Herndon, VA, was voted Miss Telugu America 1990 witnessed by about 800 people. Also voted were **Miss Rani Emandi**, New Port Richey, FL, as **1st Runner up: Miss Sougandhi Devaraju**, Indianapolis, IN, as **2nd Runnerup;** and **Miss Jyothi Madala**, Rockaway, NJ, as **3rd Runnerup.** The winner was crowned by **Miss Uma Vallabhaneni**, St. Louis, MO, ably assisted by **Miss Pratyusha Tummala**, Flint, MI, with a crown (courtesy of Srinivas Polavarapu and Sri Krishna Jewellers of Hyderabad) and a $500 check (courtesy: Mr. Krishna Rao Korrapati of Swarna Jewellers). The other winners were given cash awards.



Miss Telugu contestants pose with two of the organizers of the event. From left are Usha Raghunathan, master of ceremonies; Rani Emandi, Jyoti Madala, contestants; Lakshmi Saranya Rao, manager of the show; Sougandhi Devaraju and Sridevi Sarma. *(Photo: Ashwin Dandoo)*

**Mr. Sapan Polepalle,** Holmdel, NJ, the only candidate for Mr. Telugu America Pageant was invited to give his point of view at the pageant and was recognized with a cash award.

The pageant went on smoothly conducted by MCs, **Miss Usha Raghunath**, Piscataway, NJ and **Mr. Ram Rao**, West Nyack, NY and the Stage Manager, **Miss Lakshmi Rao**, Flushing, NY. These youngsters deserve all the credit for a job well done. **Mr. Jagat Paruchuri,** Nashville, TN played the drums. **Dr. Ram Nunna**, Medfield, MA, **Dr. Mrs. Jyotsna Paruchuri**, Nashville, TN, **Mrs. Sujatha Vinjamuri**, St. Louis, MO, **Mrs. Sairani Raavi**, Lexington, MA and **Mr. Giridhar Vedala**, Terre Haute, IN were the judges. Each of the judges interviewed the candidates in the morning. In the evening, the candidates presented their Indian and Western Talents, a parade in Indian and Western Dresses and also answered an extempore question asked by **Dr. Kidambi Raghunath**, Piscataway, NJ. The contestants were escorted by **Dr. Mangaraju Vanapalli**, Jonesboro, GA, **Dr. Venkat Rao Yeleti**, Columbus, OH, **Mr. Prakasa Rao Anantaneni**, St. Louis, MO and **Dr. Narasingam Gatla**, Springfield, IL.

We received 14 requests (11 from girls and 3 from boys) for applications in the beginning. However, we finally received six completed applications (5 from girls and one from boys. One of the girls dropped out at the last minute. We hope for more participation in the Second Pageant to be held in Atlanta, GA in July, 1991 during the 8th TANA Conference. The MTA Committee sincerely thanks all those and **Dr. S.N. Nallamothu**, TANA President, TANA Governing Body, **Dr. Ramaiah Samala** and **Mr. Prakasa Rao Anantaneni,** Co-Convenors of the TANA Youth conference, who helped to make this pageant a memorable one.

*******************************************

**Video Tapes of "CHANDALIKA" dance drama under the supervision of Dr. Vempati Chinna Satyam are available for sale at $40.00 each (postage included) from Mrs. Ratna Kumar, 8030 Oakington Dr. Houston, TX 77031, (713) 774-6100. Half of the proceeds after due expenses will go to Mr. Mallik, the music composer of this drama and the other half to Kuchipudi Kalakshetra, Visakhapatnam according to Sri Satyam garu. Your help is appreciated.**

*******************************************

MTA PAGEANT COMMITTEE: Sri Kidambi Raghunath, Chairperson, 1 Woodlake Drive, Piscataway, NJ 08854, (201) 463-0876; Sri P.S. Rao, Co-Chairperson, 111 Demarest Mills Road, West Nyack, NY 10994, (914) 624-8393; Kumari Rupa Chary, (419) 382-0566; Sri Raja Karanam (215) 887-5363; Srimathi Aruna Patibandla (619) 324-6350; Sri Srinivas Polavarapu (201) 808-3323; Srimathi Sai Rani Ravi (617) 862-4587; Kumari Srilata Rao (201) 755-7512; Sri Krishna Vemuri (201) 249 8468; Sri Satyanarayana Nallamothu, President, TANA (313) 851-0211/7037; Sri Narasaraju Mantena, Secretary, TANA (314) 227-0229.

# రియూనియన్

--విజయశ్రీ

"ఈవేళ కేరొలైన్ వస్తోంది. ఈవీకెండంతా మనతోగడపటానికి ఏర్పాటులు చేసుకుంటోంది. నీకు తీరికేనా? మనం ముగ్గురంకలిసి ఏదయినాచేద్దాం యిదివరకటిలా, ఏమంటావు?" అనిఅడిగింది నీరజ మాధవిని పొద్దున్నే తొమ్మిది గంటలకి పిలిచి.

"ఈవేళే వస్తోందా. అయితే వీకెండ్‌దాకా ఎందుకూ? ఈలోపుగా కలుసుకోలేమా?" అంది ఎంతోఆత్రుతో మాధవి."

"వాళ్ళ అమ్మనాన్నతో ఈవేళరేపు గడుపుతానంది. ఎల్లుండి సాయంత్రం మాయింట్లోకలుసుకుందాం. ఏదయినా మూవీకి వెడదాం లేట్‌షోకి." నీరజ ఎప్పుదూఅంతే. మాట్లాడుతూనే ప్లానులు వేసేస్తుంది. అవతలవాళ్ళకి వీలవుతుందోలేదో నిర్ణయించుకోటానికట్టైమివ్వదు.

*   *   *   *   *   *

తనకన్న పదేళ్ళు పెద్దయిన రిచర్డ్‌ని పెళ్ళిచేసుకుంది కేరొలైన్. పెళ్ళయి మూడేళ్ళు గడిచాయి. మాధవికి పెళ్ళయి ఏడాదయింది. వీళ్ళద్దరు చిన్నప్పటినుంచి ప్రాణస్నేహితులు. కేరొలైన్ అస్తమాను ఏడిపించేది మాధవిని, "నీకుతెలియని మగవాడిని పెళ్ళిచేసుకోమని మీఅమ్మనాన్న బలవంతపెడితే ఏంచేస్తావు?"అని. నీరజ అడ్డుపడేది,"అలాంటివేమిజరగవోయి ఈరోజుల్లో వాళ్ళనాన్నగారు చాలలిబరల్‌గా ఉంటారు. వాళ్ళమ్మగారుఎంతోచదువుకున్నవారు. పాతసాంప్రదాయాలన్నీ తు చ తప్పకుండా పాటించాలనే నమ్మకాలులేవువాళ్ళకి."అంటా. "ఒక్కప్రేమతప్ప మరేమి అక్కర్లేదంటావా వివాహసంబంధానికి?" అనిఎదురుప్రశ్న వేసేదిమాధవి కేరోలైన్‌ని రేకేత్తించటానికి. నిజానికి మాధవిమనస్సులో కూడా అదే అభిప్రాయం, కనీసం మార్కుని కలసుకున్నప్పటినుంచి.

"తన జీవితం ఒక ఫెయిరీటేల్‌గా పరిణమించాలనీ, తననిప్రేమించేవాడు ఒకరోజు హఠాత్తుగావచ్చి బంధించి తీసుకుపోతాడనీ, తను వ్రాస్తున్నకవిత్వం అతను ప్రతిలైను కంఠస్థంచేసి వల్లిస్తూ ఉంటాడని, ఏవిధమయిన షరతులు లేని ప్రేమతో తననిముగ్ధుణ్ని చేస్తాడని,అటువంటివాడు వచ్చేదాకా తనువంటరిగానే ఉంటానని అంటూండేది కేరొలైన్. ఎంతోమంది స్నేహితులు -మగ,ఆడ- ఉన్నా కేరొలైన్‌కి మాధవి,నీరజలంటే ఎంతోయిష్టం, చనువు. మాధవి సౌమ్యతకి, నీరజకొంటెతనానికి మధ్య ఒకవంతెనలా నిలబడేది తను. వీళ్ళద్దరిని ప్రతిసెలవలకి తనతల్లితండ్రుల యింటికి తీసుకెడుతూ ఉండేది. "మీఅమ్మనాన్నకి మాకేరొలైనుకికూడా ఒకభర్తని చూసిపెట్టమని చెప్పు" అని కేరొలైనుతల్లి వేళాకోళం చేస్తూండేది. కేరొలైను తల్లితండ్రులు ఇండియాలో కొన్నాళ్ళు ఉద్యోగరీత్యా ఉండివచ్చారు. గవర్నమెంటు ఉద్యోగం మానేసి ప్రస్తుతం స్వంతవ్యాపారం పెట్టుకున్నారు.

మాధవికి, నీరజకి కేరొలైన్ బ్లైండ్ డేట్స్ ఏర్పాడు చేసేది. మాధవికి అంతగా యిష్టం లేకపోయినా నీరజఉత్సాహాన్ని కాదనలేక ఒప్పుకునేది. నీరజ తామరాకుమీద నీటిబిందువులా తిరిగేది. ఎంతోచలాకీగా, ప్రతిపరిస్థితికి అనుకూలంగా జీవితంలో ప్రతిక్షణం అతిముఖ్యమయినదన్నట్లు నడుచుకునేది.తను డాక్టరువృత్తిలో స్థిరపడిందాక పెళ్ళిసంగతి ఆలోచించనని గట్టిగాచెప్పేసింది వాళ్ళిద్దరికి.

మాధవి మనస్సు ప్రతిచిన్నసంఘటనలోను లీనమయిపోతుంది. రెండు మనస్సుల పరస్పర సంబంధంలో కనిపించే అనురాగ, చైతన్యాలు ఒక్కక్షణంలో మాధవికి మత్తెక్కించగలవు. తనుకూడా కేరొలైనులాగే ఇంగ్లీషులో పద్యాలు వ్రాసేస్తూ ఉండేది. ఒక్క కేరొలైనుకితప్ప మరెవ్వరికి చూపించేదికాదు. నీరజకి ఒకసారిచూపిస్తే పట్టుకెళ్ళిఅందరికి చదివి వినిపించిందిస్కూల్లో. అందరూ మెచ్చుకున్నా తనకది నచ్చలేదు. మార్కుతో సహవాసం ప్రారంభంఅయ్యాక అతనికికూడా తనువ్రాసినపద్యాలు చూపించడంమొదలుపెట్టింది.

*   *   *   *   *   *

కేరొలైన్ గొంతుసవరించుకోకుండా సదరన్ యాక్సెంటుతో గబగబా మాట్లాడేసేస్తోంది. ఆమాటలు వింటోంటే నీరజకి, మాధవికి ఇది మనపాత కేరోలైనేనా అనిపించింది. రిచర్డుగురించి అడగాలని ఎంతోకుతూహలంగా ఉంది. పెళ్ళయింతర్వాత యిదేమొదటిసారికలుసుకోవటం.కేరొలైన్‌మాత్రం రిచర్డు గురించితప్ప మిగతాసంగతులన్నీ మాట్లాడుతోంది.

మాధవి ధైర్యంగా అడిగేసింది, "అనవసరమయిన కబుర్లు కట్టిపెట్టి మీఆయన్ని గురించి చెప్పువినాలనిఉంది. నీసంసారం ఎలాఉంది?" అని. బాగానేవుందని క్లుప్తంగా సమాధానం యిచ్చింది కేరొలైన్.

నీరజ అందుకుంది, "అదికాదోయ్, అతను నువ్వు అనుకున్నట్లు ఫెయిరీటేల్‌లో ప్రిన్సులాగ ప్రవర్తిస్తున్నాడా? నీకలలన్నీ నిజమవుతున్నాయా?"

కేరొలైన్ మౌనంతో సమాధానం యిచ్చింది.

*   *   *   *   *   *

తన స్వాతంత్ర్యానికి రిచర్డు ఎప్పుడూ అడ్డుపడలేదు. అయినా అతని అలవాట్లు, కోరికలు, పశ్నలు, అను మానాలు, ఆవేశాలు తనచుట్టూ ఏదో నిర్వచించలేని ఒక పంజరాన్ని నిర్మించాయి. తన స్నేహితు రాళ్ళిద్దరికి ఆపంజరాన్ని ఎలావర్ణించిచెప్పాలో కేరోలైనుకి తెలియలేదు. చిన్నప్పుడు అనుకునేది, "నేను పెద్దయ్యాక, అందరిలాగ స్వతంత్రతగల మనిషిగా బతుకుతాను. నా ప్రైవేటు ప్రపంచంలోకి ఇతరులెవ్వరువచ్చి నన్ను తికమకలు పెట్టడానికి ఇకవీలుపడదు."అని.వాళ్ళమ్మ తనడైరీలోవ్రాతలు, తనస్నేహితులు వ్రాసిన ఉత్తరాల్లో విశేషాలు అన్నీ తనకి తెలియకుండా

చదివేసి, తన అమూల్యమైన అంతర్లోకంలో అడుగుపెట్టి, తనకి ఎన్నోసార్లు బాధకలిగించింది. ఎంతకోపంవచ్చినా "అమ్మతో ఉండేదే ఇక అయిదేళ్ళు, ఆతర్వాత ఈకష్టాలుండవులే" అనుకుని సర్దుబాటు చేసుకునేది.

మాధవికూడా డైరీవ్రాసుకునేది. కాని దాన్ని ఎంతోజాగ్రత్తగా కాపాడుకునేది.తన తల్లితండ్రులు ఆడైరీ చూస్తారని ఎప్పుడూతనకి అనుమానమైనా రాలేదు. రోజూవ్రాసేదికాదు. అప్పుడప్పుడు మనస్సులో భావాలు ఉప్పొంగి పోయినపుడు కూర్చుని వ్రాసుకునేది. కేరొలైనువ్రాసుకున్నడైరీని వాళ్ళమ్మ చదువు తోందని తెలిశాక అనుమానంవచ్చి క్లుప్తంగా వ్రాయటం మొదలు పెట్టింది. తర్వాత తర్వాత కవిత్వాలు పద్యాలు అలవాటయ్యాక డైరీలో వ్రాతలు తగ్గించేసింది. నీరజకి ఈడైరీలు, జర్నళ్ళు టైమువేష్టు. ఒకవేళ ఏవయినా అలోచనలు మనస్సులో గల్లంతుచేస్తుంటే వెంటనే మాధవితోనో కేరొలైన్‌తోనో గబగబా మాట్లాడేసేది. "స్నేహాలు ఎందుకూ, మనస్సులో ఉన్నవన్నీచెప్పుకోవటానికేగా, మీరిద్దరు ఉన్నారు నాకు చాలు, ఇకనేను డైరీవ్రాయనక్కర్లేదు." అని వాదించేది నీరజ.

* * * * * *

మూడేళ్ళక్రితం తీయించుకున్న పెద్దపోష్టరుసైజుఫొటో ఇంకా నీరజ లివింగురూములో గోడమీద వేలాడుతోంది. కేరొలైన్, నీరజ, మాధవి ముగ్గురూ జట్టాపట్టాలువేసుకుని నిలబడి ఉన్నారు. ఒకప్రక్క కేరొలైన్ బోయ్‌ఫ్రెండు రిచర్డు, రెండవపక్క మాధవిఫ్రెండు మార్కు నేలమీద కూర్చున్నారు. వెనుక కొంచందూరంగా సుధాకర్ నిలబడ్డాడు. నీరజ సుధాకర్లు కొన్నాళ్ళు స్నేహంగా తిరిగారు. మెడికల్‌కాలేజిలో సీటువచ్చాక అతనువెళ్ళిపోయాడు.

ఆఫొటోకేసి తీక్షణంగా చూస్తున్న కేరొలైన్ని బుజంతట్టి పలకరించిందిమాధవి."ఏమిటలా బొమ్మలో కలిసిపోయినట్లు చూసేస్తున్నావు? నీకు జ్ఞాపకంఉందా ఆ రోజు? ఆవేళ సాయంత్రమేగా రిచర్డు నిన్ను పెళ్ళి చేసుకోమని అడిగాడు."

"అవును మాధూ, అంత మంచిరోజు ఎలామరచిపోతాను. ఆవేళ నీరూ చేసిన అల్లరికూడా మరచిపోలేదు. ఊరందరిని పిలిచి చెబుతానంటుంది. చివరికి రిచర్డూ నేనూ బతిమాలుకున్నాం, ఇంకా మాఅమ్మనాన్నలకి చెప్పలేదు ఒక్కరెండురోజులు ఓపికపట్టమని."

నీరజ వెంటనే టాపిక్ మారకుండా హెచ్చరించింది, "చాల్లేవోయి నేనేదో అపరాధం చేసినట్లు మాట్లాడతావు. ఇంతకీ రిచర్డు గురించి చెప్పమంటే ఏమిచెప్పవేమిటి?"

ఇకవీళ్ళిద్దరూ వదలిపెట్టరని కనిపెట్టింది కేరొలైన్. "ఏంచెప్పమంటారు? చెప్పానుగా మాసంసారం బాగానేవుందని. ఎక్కడా ఖాళీలేకుండా ఉద్యోగ బాధ్యతలతో మునిగితేలుతున్నాము."

"నీ సీక్రెట్ గార్డెన్‌లో అతన్ని స్వేఛ్ఛగా విహరించనిచ్చావా?" అని కొంటెగాఅడిగింది నీరజ.

"ఎవరి మనస్సులోకీ ఎవ్వరూ పూర్తిగా ప్రవేశించలేరు. అప్పుడప్పుడు నాకు భయంవేస్తుంది. నామనస్సులో ఉన్నదంతా అతనికి తెలిస్తే నేనతనికి లోకువయిపోతానేమోనని. ఒకోసారి నాలోఉన్న ఆలోచనలన్ని అతనికి చెప్పెయ్యాలని ఉంటుంది. కాని నన్నతడు అపార్థం చేసుకుంటే ఏమవుతుందోనని భయం వేస్తుంది." మాటలు తూచి తూచి వేస్తూ అంది కేరొలైన్.

మాధవి నెంపాదిగా అడిగింది గొంతుక సవరించుకుంటూ, "మనం ఎన్నోసార్లు అనుకున్న సంగతి కాబట్టి అడుగుతున్నాను. నువ్వు కోరినంత పేషనేట్‌గా రిచర్డు నిన్ను ప్రేమిస్తున్నాడా?"

మాధవి ఈప్రశ్న ఎందుకు వేసిందో కేరొలైన్‌కి తెలుసు. సమాధానం చెప్పటానికి మాటలు దొరక్క తడుముకుంది కాసేపు. "పేషను అడిగి తెచ్చుకునేది కాదు. మనప్రేమ పేషనేట్‌గా ఉంటే, యితరులలోకూడా దాన్నిరేకెత్తుంది. మనం ఇవ్వగలిగితేనే మనకి అనుభవించగలిగే అదృష్టం." అంటూ ఫిలసాఫికల్‌గా ముగించింది కేరొలైన్.

నీరజ అడ్డుపడింది తన మామూలు ధోరణిలో, "మీరిద్దరూ పేషనేట్ లవర్సు కాకపోతే మరెవరు ఈప్రపంచంలో. మాటల్లో చెప్పలేకపోయినా నీమనసులో ఏముందో నిన్ను చూస్తేనే తెలుస్తోంది."

కేరొలైన్ మాధవికేసి తిరిగింది. మాధవికళ్ళల్లోకి చూస్తూ అడిగింది, "నీ మార్కు ఎలాఉన్నాడు?" అని.

సిగ్గుపడింది మాధవి. మార్కు సంగతి కేరొలైన్‌కి పూర్తిగా తెలుసునని మాధవికి తెలుసు. మార్కుని కేరొలైన్ యింట్లోనే మొదటిసారి తను కలుసుకున్నది. రిచర్డుని కలుసుకోకపూర్వం కేరొలైన్,మార్కు స్నేహితులు.మార్కుకి మాధవికి మధ్య ప్రేమాభిమానాలు మొలకెత్తడానికి కేరొలైన్ ప్రోత్సాహమేనని చెప్పాలి.

కేరొలైన్ కళ్ళల్లోకి చూస్తూ మాధవి చిరునవ్వు నవ్వింది. సమాధానం నేను చెప్పనక్కర్లేదు నువ్వే ఊహించుకోమన్నట్లు కళ్ళతోటే సమాధానం చెప్పింది. వారిద్దరి కళ్ళ మధ్య జరుగుతున్న సంభాషణలో నీరజ అడ్డుపడదలుచుకోలేదు.

ఇంతలోకి డోర్ బెల్ మోగింది. కేరొలైన్, మాధవి డోర్ వైపు తిరిగారు ఒక్కసారి, ఎవరు ఈటైములో నీరజకోసం వచ్చారా అని ఆశ్చర్యపోతూ. నీరజ గబగబా వెళ్ళి తలుపుతీసి డెలివరీబోయ్ చేతిలో యిరవైడాలర్లు పెట్టి పీట్జాలురెండుపట్టుకుని వచ్చింది. అవి కాఫీటేబుల్‌మీద పెడుతూ, "మాధూ, ఆ బుక్ షల్ఫుమీద విడియో కెసెట్టుంది. అది వీసిఆర్లోపెట్టి అన్‌చెయ్" అంది. మాధవి విడియో తీసిచూసి, "ఇది కేరొలైన్ ఫేవరిట్ మూవీ" అంటూ టివి ఆన్ చేసింది.

"నాకనుమానం గానే ఉంది నీరజ ఏదో పథకం వేసి ఉంచుతుందని" అంది కేరొలైన్ నవ్వుతూ.

ముగ్గురి జీవితాలలోనూ యిదివరకనుభవించిన మధురక్షణాలు కొన్ని మళ్ళీప్రారంభమయ్యాయి. * * * *

# తిరగబడ్డ ధర్మం

— సాక్షి

నాకు చిన్నప్పుడు గాడిద మీద ఎక్కి సవారీ చెయ్యాలని వుండేది. నేను విన్న రాజుల కథల్లోని గుర్రాలు నాకు కలలో కన్పించేవి. నేను రాజునై గుర్రాలెక్కి సవారీ చేస్తున్నట్లుగా అందమైన రాకుమార్తెల కోసం అన్వేషిస్తున్నట్లుగా, అరివీర భయంకరుడినై శత్రువులతో పోరాడి వాళ్ళని మట్టి కరిపిస్తున్నట్లుగా కలలు కనేవాణ్ని. సినిమాల్లోనూ, కలల్లోనూ, క్లాసు పుస్తకాల బొమ్మల్లోను తప్ప నిజం గుర్రాల్ని నేనెప్పుడూ మా వూళ్ళో చూసిన పాపాన పోలేదు. అయితే కాస్త పొట్టిగా బలహీనంగా వున్నప్పటికీ మా వూరి చాకలి వాళ్ళ గాడిదలు మాత్రం నాకు అచ్చం గుర్రాల్లా కనిపించేవి.

వాళ్ళు బట్టలు వుతుకుతున్నపుడు ఏటి గట్టున ఫిలాసఫర్లలా దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లుగా నిల్చొని వుండే గాడిదలు నేను వాటి మీద ఎక్కి సవారీ చేస్తే నన్ను ఏమీ చెయ్యవని భరోసా యిస్తున్నట్లుగా కనిపించేవి.

తపస్సు చేసుకొంటున్న ఋషుల మీద చీమలు పెట్టిన పుట్టలో పాములు చేరిపోయినా తమకేమీ పట్టనట్లుగా వుండిపోయినట్లే చాకళ్ళ బదులు నేను ఎక్కి సవారీ చేసినా అవి నన్ను ధిక్కరించవన్న ధీమా రోజూ వాటికేసి చూస్తున్నప్పుడు నాకు కలిగేది. అయితే వాళ్ళు ఏమైనా గొడవ పెడతారేమోనన్న భయంతో నేను ఆ సాహసం చెయ్యలేదు.

ఇహ ఇలా చూస్తూ వూరుకుంటే లాభం లేదని ఒక రోజు తెగించి, బట్టలు తీసుకెళ్ళడానికి వచ్చినప్పుడు అడిగాను ''మీకు గాడిద వుందా?'' అని.

వాడు నాకేసి ఆశ్చర్యంగా చూశాడు. ''గాడిదలు లేకుండా మేమెలా బతుకుతాం బాబూ'' అన్నాడు.

''అయితే రాములూ! రాములూ! నాకొక చిన్న సహాయం చెయ్యవూ...''

''ఏటి బాబూ'' అని అడిగాడు వాడు. ''చొక్కాలు నాలుగు'' అని లెక్కేస్తూ.

''నీ గాడిదెక్కి ఒక్కసారి నన్ను సవారీ చెయ్యనివ్వవూ...'' అన్నాను.

ఫక్కున నవ్వాడు వాడు ధోవతులు లెక్కపెడుతూ. ''మీరేం తప్పు చేశారని గాడిదెక్కి ఊరేగుతానంటున్నారు'' అన్నాడు.

వాడన్న దాంట్లో ఆంతర్యం నాకు బోధపడలేదు. ''మీ పిల్లలు ఏం తప్పు చేశారని వాళ్ళని రోజూ గాడిదెక్కించి తిప్పుతున్నావ్'' అన్నాను ఉక్రోషం పట్టలేక.

వాడు పడీ పడీ నవ్వాడు. యింతలో మా నాన్నగారు రావడంతో ''వస్తానండీ బాబయ్యా'' అని బట్టల మూట తీసుకుని బయటపడ్డాడు.

వెధవ గాడిద వున్నందుకే వెధవకి ఇంత గీరైతే, ఆరు పాడి గేదెలూ, రెండు ఆవులూ, మూడు జతల ఎడ్లూ వుండి, కావాలనుకొంటే పాతిక గుర్రాల్ని కొనగలిగి వుండి కొనకుండా వుండిపోయిన మా నాన్నగార్కి, నాకూ ఎంత గీర వుండాలి? మాడు మా నాన్నగార్కి చెప్పి రేపీపాటికి నా గాడిదల్ని తెచ్చి మా యింటి ముందు కట్టేయించకపోతే నా పేరు క్రిష్ణుడు కాదు అని నాలో నేను శపథం చేసుకున్నాను.

''స్కూల్‌కి వెళ్ళవేరా గాడిదా'' అని అరిచారు మా నాన్నగారు. ఉలిక్కిపడి వెనక్కి తిరిగి హడావిడిగా తయారై స్కూలుకి బయలుదేరాను, గాడిదలు స్కూలుకి వెళ్ళవు గామోలు అనుకుంటూ.

మా నాన్నగారు అవడానికి వూళ్ళో పెద్దపులి లాంటివారు. నేనూ అంతకు తక్కువ వాణ్ణేం కాదు. అయితే ఎంత పులినైనా పెద్దపులంటే చిన్న పులులకి కాస్త బెదురుగానే వుంటుంది కదా! అందుచేతే మా నాన్నగారికి ఎదురుపడి మాట్లాడా



అంటే నాకు కాస్త బెరుగ్గా వుండేది. గాడిదెక్కి సవారీ చెయ్యాలన్న చిరుకోరికని తీర్చమని కోరడానికి తగిన సమయం కోసం కాచుకొని వున్నాను.

నాకు రాత్రుళ్ళు తెల్లటి గుర్రాలు స్లో మోషన్లో పరిగెట్టుకొస్తున్నట్టుగా కనిపించేవి. అకస్మాత్తుగా ఎక్కడినించో తెల్లటి మంచు పొగలు పొంగి పొర్లిపోగా అందులో గుర్రాలు కరిగిపోయి వాటి స్థానే గాడిదలు ప్రత్యక్షమయ్యేవి. అందులో ఢిల్లీ గాడిద వంటి ఒక జబర్దస్తీ గాడిదని ఎంచుకుని దానిపై ఎక్కి గగన విహారాలు చేసేవాణ్ని.

అడుగుదాం అడుగుదాం...మా నాన్నగార్ని యివాళ అడుగుదాం, రేపుఅడుగుదాం అనుకుంటుండగానే మా వూళ్ళో ఒక చిన్న సంఘటన జరిగింది.

ఆ వేళ ఆదివారం. స్కూల్ లేదు. మధ్యాహ్నం పూట చెరువు గట్టున వున్న రావి చెట్టుకు వుయ్యాలలు కట్టి ఊగుతూ రకరకాల ఆటల్ని సృష్టించుకుని ఆడు కొంటున్నాం మేము. ఉన్నట్టుండి ఎక్కడి నించో దూరాన్నుంచి "డం...డం... డం...డముకుడం...డం, డండం...డముకుడం" అని ముందు లీలగా, ఆ తరువాత పెద్ద పెట్టునా వినిపించింది. ఆ శబ్దం దగ్గరకి వస్తున్న కొద్దీ నాలో నేను కలిసి పోతున్నప్పుడు నా గుండె చప్పుడు నాకు వినిపించి భయపెట్టినట్లయింది. ఉయ్యాల ఊగటం మానేసి, నా ప్రక్కనే వుయ్యాల వూగుతున్న మా క్లాస్‌మేట్ వెంకట్‌గాణ్ని 'ఏవిటిరా ఆ చప్పుడు' అని అడిగాను.

వాడు మాత్రం ఏం చెబుతాడు. అది పెళ్ళి వాయిద్యం కాదు. చావు డప్పూ కాదు. అది ఏదో పైశాచిక నృత్యం చేస్తూ సృష్టిస్తున్న బీభత్స రసంలా వుంది. అసలే మా వెంకట్‌గాడు మహా పిరికి. ఈ చప్పుడుని బాగా ఆలకించిన తరువాత చుట్టుపక్కల పెద్దవాళ్ళు ఎవరూ లేకపోవడం చూసి "బాబోయ్" అని అరుస్తూ భయంతో ఉయ్యాల మీద నించి దూకి పారిపోయాడు.

ఇంకా ఉయ్యాల ఊగుతున్న ప్రెసిడెంట్ గారి అబ్బాయి అనిల్ వాణ్ణి చూసి ఫక్కున నవ్వాడు. "ఏం చప్పుడురా అది" అని అడిగాను వాణ్ణి.

"అదా...అది మన వెర్రెంకడు లేడూ..." ఆడు మునసబుగారింట్లో కొబ్బరి బోండాలెత్తుకు పోతూ దొరికాడట. యివాళ పంచాయతీ పెట్టి వాడికి శిక్ష వేసి నట్లున్నారు" అని చెప్పాడు వాడు.

ఊళ్ళో పంచాయతీ పెట్టి శిక్ష వెయ్యడమంటే ఏం చేస్తారో నాకు అప్పటి వరకూ తెలియదు. అదేవిటో చూద్దామన్న కుతూహలంతో ఉయ్యాల మీది నించి దూకి పంచాయతీకేసి పరుగెట్టాను. దార్లో ఒక గాడిద మీద వెర్రెంకణ్ని ఎక్కించి ఊరేగిస్తున్నారు. వెంకడికి గుండు చేశారు. ఒంటి మీద చెడ్డీ తప్ప ఏమీ లేకుండా చేశారు. నల్లటి మసితోటి, సున్నం తోటీ, పసుపుతోటీ వాడి ఒంటిమీదా, మొహంమీదా, నెత్తిమీదా బొట్లు పెట్టారు. రెండు చేతులూ వెనక్కి విరిచి కట్టారు. మాదిగ వాళ్ళు డప్పు వాయిస్తున్నారు. నాకంటే పెద్ద పిల్లకాయలు కొందరు రాళ్ళు తీసుకుని వెంకడి కేసి విసిరి కొడుతున్నారు. రాయి తగిలినప్పుడల్లా వాళ్ళు వుత్సాహంతో ఈలలు వేస్తూ కేరింతలు కొడుతున్నారు. అక్కడక్కడ వెంకడి వొంటి మీద దెబ్బలు తగిలి రక్తం కారుతోంది.

గాడిద రాళ్ళ దెబ్బలు తప్పించుకోవడానికి అటూ ఇటూ నడుస్తోంది. దాని వాలకం చూస్తే ఏ క్షణాన్నయినా వెంకణ్ణి కింద పడేసేలాగుంది. తప్పించుకోవడానికి అవకాశం లేక వెంకడు, గాడిద మీద వుత్సవ విగ్రహంలా వుండిపోయాడు.

గాడిద నెక్కి సవారీ చెయ్యాలన్న నా కోరిక గుర్తుకు వచ్చి నిలువునా ఒణికి పోయాను.

నేను పెరిగి పెద్దవాణ్ణయి ప్లీడర్ని అయాను. అప్పటికి మా తాతల నాటి ఆస్తి కరిగిపోయి, పూర్తిగా అడుగంటి పోయింది. అడుగూ బొడుగూ గీక్కోడానికి తప్ప నాకూ, మా అన్నయ్యకీ పిత్రార్జితం అంటూ పెద్దగా మిగల్లేదు. అందుచేత మా తాతలు నేతులు తాగిన వూళ్ళో చెడి బ్రతకడం కంటె చిరుగుల చొక్కా, చిరుగుల బనీనులపైన దర్జాగా నల్లకోటు వేసుకుని పట్నంలో ప్రాక్టీస్ పెడితే ఘనంగా బ్రతకవచ్చునిపించింది.

నేను ప్రాక్టీసు పెట్టిన కొత్తలో నన్ను బాగా ఎరిగివున్న వాళ్ళు నా దగ్గరికి వచ్చి తమ తమ సమస్యల్ని క్షుణ్ణంగా చర్చించేవాళ్ళు. ఏం చేస్తే బాగుంటుందో చెప్పమని సలహా అడిగేవారు. నేను ఏ డిక్లరేషన్ సూట్ వెయ్యాలని చెప్పగానే "అయితే ఈ డిక్లరేషన్ సూట్ ఎవరితో వేయిస్తే బాగుంటుందో చెప్పవోయి" అని అడిగేవారు.

నేను ప్లీడర్నని ఎరిగి వుండి కూడా నాకు కావలసిన వాళ్ళు నన్ను యిలా అడగ్గానే నాకు ఒళ్ళు మండిపోయేది.

"నా తెలివితేటల్ని యింత తక్కువగా అంచనా వేసే నా మీద విశ్వాసం లేని స్నేహితులూ, బంధువులూ నా కెందుకటా" అనుకుని నా మీద నేనే విసుక్కునే వాణ్ణి. పరిస్థితులు యిలాగే వుంటే ఇహ నా ప్రాక్టీస్ పెరిగినట్లే నమకొని దిగులుపడే వాణ్ణి. నా పరిస్థితి చూసి మా మామయ్య "ఈ రోజుల్లో తెలివి తేటల్నీ, చదువు సంధ్యల్నీ ఎవరూ చూడరోయ్! నీ డబ్బునీ, దర్జానీ అందరూ చూస్తారు. నీకొక కారుండి యిద్దరు నౌకర్లుండి, ఓ గుమాస్తానీ, ఓ టైపిస్టునీ, ఓ స్టెనోగ్రాఫర్నీ పెట్టుకోగలిగివుండి నువు చదివినా చదవక పోయినా యింటినిండా పుస్తకాల్తో ఒక లైబ్రరీ మెయింటైన్ చెయ్యగలిగి వుంటే, నీ అంతటి ప్లీడర్ లేడని ఈ వూరు ఊరంతా చెప్పుకొనేవారు. నీకు పిల్ల నివ్వాలన్నా సరే...ఎవరైనా చూసేది నువు అసలు మగాడివి అవునా కాదాని కాదు. నీకున్న ఆస్తిపాస్తుల్నీ, నీ డబ్బునీ, దర్జాల్నీ. అందుచేత నా మాట విని నీ వాటాకొచ్చిన భూమి తెగనమ్మి నీ ప్రాక్టీస్‌కి పెట్టుబడి పెట్టవోయ్! ఆ తరువాత లాభాలు వాటంతటవే వస్తాయి" అని సలహా చెప్పాడు.

ప్లీడర్‌కు వుండాల్సిన అన్ని లక్షణాలూ వుండి కూడా నాకు ప్రాక్టీస్ పెరగక పోవడం చూస్తే మా మామయ్య చెప్పిందాంట్లో నిజం లేకపోలేదనిపించింది. రాను రానూ నా మీద నాకు విశ్వాసం సన్నగిల్లి డబ్బుమీద విశ్వాసం పెరిగింది. మా అన్నయ్యని ఒప్పించి ఊళ్ళో వున్న భూమి అమ్మి కొన్ని పుస్తకాలు కొన్నాను. ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్ టేబులూ, ఒక రివాల్వింగ్ చైరూ, క్లయింట్ల కోసం సోఫా సెట్టూ కొని ఆఫీసుని అలంకరించాను. ఈ డాబూ దర్పం అంతా నేను చిరుగుల చొక్కా బనీన్ల మీద వేసుకున్న నల్లకోటులాగా నా ఆఫీస్ రూంకి మాత్రమే పరిమితమైంది. అయితే కాలక్షేపానికి మా ఆఫీస్ కొచ్చిన వాళ్ళంతా నిజంగా నా ప్రాక్టీస్ పెరిగిందను కొన్నారు. ఒకరిద్దరు స్నేహితులు, డబ్బుతో నా ఆఫీసు రూమ్‌లో వచ్చిన మార్పులు చూసి, నామీద విశ్వాసాన్ని పెంచుకుని అంతకు ముందు పరాయి ప్లీడర్ల కిచ్చిన కేసులు తీసుకొచ్చి నాకిచ్చారు.

నెమ్మదిగా స్నేహితులూ, బంధువులూ కేసులు యివ్వడం మొదలుపెట్టారు. అంతా తెలిసిన వాళ్ళే తప్ప పరాయి వాళ్ళెవరూ కేసులు యివ్వడం లేదు. ఎంతయినా ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు. యింట గెలిచాను. ఇహ ఎలాగయినా సరే రచ్చ గెలవాలి. అందుచేత మా పనివాడికి తెల్ల చొక్కా, పాంటూ, ఎర్రటి తలపాగా, నడుముకు చుట్టుకోడానికి ఒక ఎర్రటి పట్టీ కుట్టించి తొడిగించాను. చూడ్డానికి వాడు అచ్చు కోర్టు బంట్రోతులా తయారయ్యాడు. ఒక పొన్ను కర్రకి వెండి పూత పూయించి వాడికిచ్చి నిలబెట్టాను. వాడు మహారాజుల శయన మందిరానికి కావలి కాసే వాడిలా వున్నాడు. ఈ వేషధారణ వాడికీ బాగా నచ్చింది. సినిమా యాక్టరయి పోయినట్లు మురిసిపోయాడు.

"రేపట్నించి తెల్లారగానే మన యింటి ముందర అటెన్షన్‌లో నిల్చో. మధ్యాహ్నం భోజనానికీ, రాత్రి నిద్రకీ తప్ప యింక ఎప్పుడూ అక్కడి నించి కదలకు. ఇవ్వాల్టి నించీ అదే నీ వుద్యోగం, డ్యూటీ...మనింటికి వచ్చే పోయేవాళ్ళకి వినయంగా వంగి వందనం చెయ్యి" అని ఆజ్ఞాపించాను. మర్నాడు తెల్లవారగానే వాడు వెళ్ళి వీథిలో డ్యూటీ చెయ్యడం మొదలుపెట్టాడు. మా యిల్లు హౌసింగ్ బోర్డు అపార్ట్‌మెంట్స్ మొదటి అంతస్తులో వున్నందువల్ల వాడు మా యింటికి వచ్చే వాళ్ళెవరో, ఆ పై ఇళ్ళకి వెళ్ళే వాళ్ళు ఎవరో పోల్చుకోలేక మా అపార్ట్‌మెంట్స్‌కు వచ్చే ప్రతీ వాళ్ళకీ వంగి వందనం చెయ్యసాగాడు. ఈ మర్యాద చూసి రోడ్డు మీద వచ్చే పోయే వాళ్ళంతా మా అపార్ట్‌మెంట్‌లో ఏదో బార్ షాపు వెలిసిందనుకొన్నారు.

సందుల్లో సారా కొట్లకీ, సంసారుల్లో సానులకీ ఎక్కువ గిరాకీ వుంటుంది. బార్ షాపు అనుకుని మా యింటికి వస్తున్న వారి సంఖ్య రోజు రోజుకీ పెరగ సాగింది. ఇలా వస్తున్న వాళ్ళు మాది బార్ షాపు కానందుకు కించిత్తు నిరుత్సాహ పడినా నా హుందానీ, హోదానీ, దర్జానీ చూసి తమలో తాము నన్ను అభినందించుకొని నా గురించి బోల్డు ప్రచారం చేశారు. నేను వూహించినట్లుగానే నా ప్రాక్టీస్ బాగా పుంజుకుంది.

ఒక రోజు సేట్ చమన్‌లాల్‌గారు తన బంగారపు కొట్టు కట్టేసి, అలసట తీర్చుకోవడానికని గల్లీల్లో బార్ షాపుల కోసం వెతుకుతూ మా యింటికి వచ్చారు. తాను అడుగుపెట్టింది బార్ షాపు కాదని తెలుసుకుని చుట్ట చుట్టుకుని పడుకున్న పాముమీద కాలు పెట్టినట్టుగా ఉలిక్కిపడి వెనక్కి తిరిగి "పొరపాటైంది సార్" అంటూ వెళ్ళబోతూ, గోడలకి వున్న షెల్ఫ్‌లో అందంగా అమర్చిన లా పుస్తకాలు చూసి ఆగిపోయి "మీరు ప్లీడరా సార్" అని అడిగాడు.

అవునన్నట్లుగా తల పంకించేను కూర్చున్న చోట నించీ కదలకుండానే. తాను కాలు పెట్టింది కాటు వేసే పాముమీద కాదనీ, అభయం యిచ్చి ఆశీర్వదించే పాముమీదనీ తెలుసుకున్నట్టుగా అతి భక్తితో చేతులు జోడించి నమస్కారం పెడుతూ తిరిగి లోపలికి అడుగు పెట్టాడు సేట్ చమన్‌లాల్.

"కూర్చోండి" అని లేచి నిల్చొని సోఫా చూపించేను. సేట్‌గారు తన భారీ కాయాన్ని సోఫా మీద వుంచగానే సోఫా మెత్తగా ఒదిగిపోయింది. చెప్పండన్నట్లు చూశాను ఆయనకేసి.

"నాదొక చిన్న సమస్య అండీ" అన్నాడు సేట్ చమన్‌లాల్ దిక్కులు చూస్తూ.

"చెప్పండి ఫరవాలేదు" అన్నాను.

"నేను వుంచుకున్న ముండ, దానికీ దానికి పుట్టిన బిడ్డకీ, పుట్టబోయే బిడ్డకీ నెలకి వెయ్యి రూపాయిలు మనోవర్తి ఇవ్వమని కేసు వేసిందండి" అని చెప్పాడు సేట్ కసిగా పళ్ళు పటపట నూరుతూ.

''బాగుంది, యివాళ మనోవర్తి ఇవ్వమంటుంది, రేపు ఆస్తిలో వాటా యివ్వమంటుంది, దాన్దేం పోయిందీ'' అన్నాను.

''ఆస్తిలో వాటా కూడా అడగొచ్చునా అండీ'' అని సందేహం వ్యక్తపరిచాడు సేట్ చమన్‌లాల్.

''అడగొచ్చును. అది మీరు చేసుకున్న పెళ్ళాం కాకపోయినా, దానికి పుట్టిన బిడ్డలు మీ బిడ్డలే కనుక, చట్టబద్ధంగా వాళ్ళు మీ ఆస్తికి వారసులవుతారు''

సేట్‌జీకి భయంతో చెమటలు పోశాయి.

''మీరేమీ కంగారు పడకండి. ముట్టు గుడ్డని జేబు రుమాలుగా వాడుకొనమని ఎవరైనా చెబుతారా! తీసి మురికి గుంటలో విసిరెయ్యమంటారుగానీ! కేసులో ఆమె గెలిచిందంటే ముట్టుగుడ్డని జెండా చేసి ఎగరేసినట్టన్న మాట. నేనుండగా అలా జరగనివ్వను'' అని భరోసా ఇచ్చాను.

సేట్‌జీ సంతోషించి కేసు అప్పగించి ఎడ్వాన్స్‌గా కొంత ముట్టచెప్పారు. ''ప్రస్తుతానికి యిది వుంచండి. కేసు గెల్చిన తరువాత మీ యింట్లో బంగారం పండిస్తానండీ'' అని హామీ యిచ్చారు.

సేట్ చమన్‌లాల్ గారికీ, ఆయన వుంపుడుగత్తెకీ ఏమీ సంబంధం లేదనీ, అసలు చమన్‌లాల్‌గారు ఆవిడని ఎప్పుడూ చూసి ఎరగరనీ, కాబట్టి చమన్‌లాల్‌గారి వల్ల ఆవిడకి పిల్లలు పుట్టే అవకాశం లేదనీ, అందుచేత ఆవిడక్కానీ, ఆవిడకి పుట్టిన బిడ్డక్కానీ, పుట్టబోయే బిడ్డక్కానీ ఆయన మనోవర్తి చెల్లించనవసరం లేదనీ కేసులో జవాబు రాసి పడేశాను.

కేసు విచారణలో వుండగా ఒక సాక్షిని ప్రవేశపెట్టాను. ''బాబూ! బగమంతుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నాను. అదిగదిగో అక్కడ నిల్చొన్న యీ కేసు పెట్టిన ఆడ మనిషి మీద, అదే బాబూ నేను కట్టుకున్న పెళ్ళాం మీద, దానికీ నాకు పుట్టిన ఆ బిడ్డమీద, దాని కడుపులో పెరుగుతున్న మా బిడ్డమీద ప్రమాణం చేసి అళ్ళంతా ఒక్కసారే చచ్చిపోయినంత ఒట్టు పెట్టుకుని చెబుతున్నాను బాబూ! అది నా పెళ్ళాం. ఆ బిడ్డ నా బిడ్డ. దాని కడుపులో పెరుగుతున్న బిడ్డ కూడా నా బిడ్డే. దాన్ని నాతో పంపితే కడుపులో చల్ల కదలకుండా పువ్వుల్లో పెట్టి పోయించుకుంటాను బాబూ'' అని ఆగి తల ప్రక్కకకి తిప్పి సేట్ చమన్‌లాల్ గారికేసి చూస్తూ ''బాబూ! దాని తప్పు కాయండి. బగమంతుడు లాంటి మీమీద నింద వేసింది. అనరాని మాటలంది'' అన్నాడు.

ఇంతలో మేజిస్ట్రేట్‌గారు కల్పించుకొని ''యిది కోర్టన్న విషం మర్చిపోవద్దు. ఇక్కడ సాక్ష్యం చెబితే చెప్పు, మానేస్తే మాను. అంతేకాని నీకిష్టం వచ్చిన వాళ్ళతో నీకిష్టం వచ్చినట్టుగా బోనులో వుండి మాట్లాడ్డానికి వీల్లేదు'' అన్నారు.

''చిత్తం! అలాగేనండీ!'' అన్నాడు సాక్షి. మెజిస్ట్రేట్ గారికేసి తిరిగి బుద్ధిమంతుడిలా.

''వీడెవడో నాకసలు తెలవదు. వీడుత్త అబద్ధాల కోరు. వీడి మాటలు నమ్మకండి'' అని అరిచింది సేట్ చమన్‌లాల్ గారి వుంపుడుగత్తె.

''ఇది కోర్టనుకున్నావా! చేపల మార్కెట్ అనుకున్నావా'' అని కసురుకున్నారు మెజిస్ట్రేట్ గారు.

కోర్టువారికి ఎదురు చెప్పలేక ఆ ఆడది కుళ్ళికుళ్ళి ఏడ్చింది. ఆమె తరపున ప్లీడరు మొక్కుబడిగా నాలుగు ప్రశ్నలు వేసి క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తయిందనిపించాడు.

ఆ తరువాత కేసులో వాదోపవాదాలు జరిగాయి. కేస్ కొట్టివేశారు. సేట్ చమన్‌లాల్ వంటి మర్యాదస్తుడి మీద తప్పుడు కేసు పెట్టినందుకుగాను ఆ ఆడ మనిషిని కోర్టు మెత్త మెత్తగా మందలించింది. తప్పుడు కేసు పెట్టినందుకు సేట్ చమన్‌లాల్‌కి ఆ ఆడదాని మీద చట్టబద్ధంగా తగిన చర్య తీసుకునే హక్కు వుందనీ, ఆ పని ఆయన యిష్టాయిష్టాలమీద చేస్తే చెయ్యనూ వచ్చని, మానై మాననూ వచ్చనీ కోర్టువారు తెలియజేశారు.

ఆ ఆడది ఏడ్చిన ఏడుపు ఏడవకుండా, పెట్టిన శాపనార్థాలూ పెట్టకుండా నానా యాగీ చేసేసింది.

**కోర్టు బంట్రోతులూ, కోర్టు డ్యూటీకి వచ్చిన పోలీసులూ దాన్ని మున్సిపాలిటీ వాళ్ళు పిచ్చికుక్కని పట్టుకొని యీడ్చేసినట్లుగా యీడ్చేస్తే తప్ప అది ఒక పట్టాన కోర్టు హాల్లోంచి బయటకు కదల్లేదు.**

**''కలికాలం కాబట్టే ఆడదిలా బరి తెగించింది. కాకపోతే కానివాణ్ని పట్టుకొని తన కన్న కొడుకుని కన్నవాడంటుందా, హన్నా'' అనుకుని ముక్కుమీద వేలు వేసుకున్నారంతా.**

**యిలాగ యీ కేస్ గెలవడంతో సేట్ చమన్‌లాల్ నాకు బ్రహ్మరథం పట్టాడు. ముందుగా అనుకున్న దానికంటే ఫీజు ఎక్కువగానే ముట్టజెప్పాడు.**

**నా ప్రాక్టీస్ బాగా పుంజుకుంది. కారు కొనుక్కుంటే రోజూ కోర్టుకు సుఖంగా వెళ్ళిరావచ్చుననిపించింది. నా స్తోమతుకి నేను అర్జంటుగా వున్నపళాన ఎవరిదగ్గరైనా అప్పు చెయ్యకుండా కారు కొనడమంటే మాటలు కాదు. ఒకవేళ క్రిందా మీదా పడి కొన్నా హోండా కార్లూ, కాంటెస్సా కార్లూ వేసుకుని కోర్టుకొచ్చే ప్లీడర్ల ముందు దిగదుడుపే కదా, అందుచేత కారంటూ కొంటే మిగతా వాళ్ల కళ్లల్లో కారం కొట్టి మంటపుట్టించినట్టుగా వాళ్లందరి అమ్మామొగుడులాంటి కారు కొనాలి. ఎలాగూ ఇప్పట్లో అలాంటి కారు కొనలేను. కాబట్టి ఒక మాంచి గుర్రాన్ని కొనుక్కొని గుర్రం ఎక్కి కోర్టుకు వెళితే దానిముందు హోండా కార్లూ, కాంటెస్సాలూ కూడా దిగదుడుపే. నేను నల్ల పాంటూ తెల్లచొక్కా వేసుకొని, బ్యాండ్స్ కట్టుకొని, నల్ల కోటు తొడుక్కుని, గౌను వేసుకుని గుర్రం మీద కోర్టుకు వెళుతుంటే చూడాలి దేవలోకం నుంచి దిగివచ్చిన దేవేంద్రుడిలా వెలిగిపోతుంటాను. ఇంతకాలం స్వతంత్రం పేరిట తాము కన్నది కలలేనని ఆ కలలు కరిగిపోయి కల్లలైపోగా ఇంకా తెలుగునాట తెల్లవాడే ఖాకీ గుడ్డలతోటే, నల్లకోట్లతోటే, చట్టాలతోటే ఏలుతున్నాడన్న నిజం గ్రహించినట్టుగా, ఠీవిగా, అందంగా, హుందాగా తెల్ల దొరలా వున్నానేను గుర్రం ఎక్కి సవారీ చేస్తుంటే.**

**చూసిన జనం ఒంగి ఒంగి దండాలు పెడతారు. నా దేశాన్నే నేను పరాయి దేశాన్ని ఏలినట్టుగా ఏలవచ్చుననుకొని వూహించుకొని వెంటనే గుర్రం కొనాలని నిశ్చయించుకున్నాను.**

**నేను అనుకున్నదానికంటే తక్కువలోనే ఓ మంచి గుర్రాన్ని కొనగలిగాను. దానికి రోజూ మేత వేసి మాలిష్ చెయ్యడానికి ఒక మనిషిని పెట్టాను. గుర్రం తెల్లగా బలంగా వుంది. దాని ఒంటి మీద అక్కడక్కడా నల్ల మచ్చలున్నాయి. నుదుటి మీద గోధుమ రంగులో ఒక మచ్చ వుండడంతో ఆ గుర్రం కళకళలాడుతోంది. దాన్ని చూడగానే ఎవరికైనా సరే చురుకైన గుర్రం అనిపిస్తుంది.**

**ఒకవైపున గుర్రాన్ని మచ్చిక చేస్తూనే మరొక వైపు రైడింగ్ క్లబ్‌లో గుర్రపుస్వారీ నేర్చుకొన్నాను. ఒక మంచిరోజు చూసుకుని గుర్రం మీద కోర్టుకు వెళ్లాలనుకున్నాను.**

**మా పనివాడికి రోజూ ప్రొద్దున్నే తొమ్మిదిన్నరకల్లా గుర్రాన్ని సిద్ధం చెయ్యమని ఆజ్ఞాపించాను. గుర్రం మీద కోర్టుకు బయలుదేరేరోజు పూజార్ని పిలిపించి గుర్రాన్ని వీథిలో నిలబెట్టి పూజ చేయించాను. వీథిలో వున్న జనమంతా విరగబడి చూశారు. అందరూ అలా చూస్తుండగా సింహాసనాన్ని అధిష్టిస్తున్న మహారాజులా యమదర్జాగా మా పనివాడితో ఒక స్టూల్ తెప్పించుకుని దానిపైన ఎక్కి ఆ పైన గుర్రం ఎక్కి కోర్టుకు బయలుదేరాను.**

**కోటు తొడుక్కుని గౌను వేసుకుని దర్జాగా గుర్రంమీద వెడుతున్న నన్ను చూసి జనం ఆశ్చర్యంతో నోళ్లు తెరిచి ఎక్కడున్నవాళ్లక్కడే వుండిపోయారు. ట్రాఫిక్ కానిస్టేబుల్ సైడ్ చూపించడం మానేసి యమలోకం నుంచి చెప్పాపెట్టకుండా దిగివచ్చిన యముణ్ని చూసిన యమభటుడిలా నాకు అర్జంటుగా సెల్యూట్ చేశాడు. నేను చిరునవ్వుతో తల పంకించాను.**

**అలాగ అతి భక్తితోను, అతి గౌరవంతోను అతి మర్యాద చేస్తున్న జనం మధ్యనించి ఠీవిగా ఆబిడ్స్ సెంటర్ చేరుకున్నాను. దూరం నుంచి నన్ను చూసిన సేట్ చమన్‌లాల్ బంగారపు కొట్లోంచి బయటికి వచ్చి తన బంగారపు దంతం కనిపించేలా పళ్లన్నీ బయటపెట్టి నవ్వుతూ నాకు దండం పెట్టి ''గవర్నర్ తరువాత, ప్రధాన న్యాయమూర్తి తరువాత మీరేనండీ. మీ అంత దర్జా మరెవరికీ రమ్మన్నారాదు'' అన్నాడు. అవునన్నట్టు చిరునవ్వుతో సమాధానం చెప్పి ముందుకు కదిలాను.**

**జడ్జీల కార్లు రాగానే పరుగెత్తుకు వెళ్లి వినయంగా తలుపులు తీసి నిల్చొనే కోర్టు బంట్రోతులు, గుర్రం మీద నేను కోర్టుకు చేరుకోగానే వచ్చి గుర్రపు కళ్లెం పట్టుకొని జాగ్రత్తగా నన్ను కిందికి దింపారు.**

**కోర్టులో వున్న కేసులు చూసుకోడానికి వచ్చి ఆ చెట్టు కిందా, ఈ చెట్టు కిందా వున్న పార్టీలు నన్ను చూసి ఆశ్చర్యపోయారు. నేను ఇంత గొప్ప ప్లీడర్నని ఎరక్కపోయి నన్ను పెట్టుకోనందుకు దిగులుపడ్డారు.**

**ఆ సాయంత్రమే నాకొక సెన్సేషనల్ మర్డర్ కేస్ వచ్చింది.**

**''నా పేరు రాజయ్యండి. నన్ను కత్తి రాజయ్యంటారు'' అని చెప్పి నమస్కరించాడు కొత్తగా వచ్చిన పార్టీ.**

**''మిమ్మల్ని ఎరక్కపోవడమేమి? రండి కూర్చోండి'' అని కుర్చీ చూపించాను.**

**కత్తి రాజయ్యంటే ఊళ్లో పేరుమోసిన రౌడీ, ప్రజలు మొదలుకొని పోలీస్ డిపార్ట్‌మెంట్ వరకూ ఎవరికైనా సరే, వాణ్ణి చూడగానే గుండెల్లోరైళ్ళు పరుగెడతాయి. ఈ మధ్యనే వాడు అడగ్గానే మామూళ్లు ఇవ్వనందుకుగాను పట్టపగలు నలుగురూ చూస్తుండగానే ఒక షావుకార్ని రోడ్డుమీదకీడ్చుకొచ్చి కత్తితో పొడిచి చంపాడు. అప్పటినుంచీ వాడు పోలీస్ రికార్డ్‌లో వాంటెడ్ పర్సన్. మా వూళ్లో వాడొక గాడ్ ఫాదర్. వాడు కత్తి పట్టాడంటే అధవా ఓ మర్డర్ జరగాల్సిందే. వాడు మా ఊళ్లో అనధికారికంగా అధికారం చెలాయించే ముఖ్యమంత్రే. వాడు నా క్లైంట్ అయ్యాడంటే నాకు నేను ప్రత్యామ్నాయ ప్రభుత్వానికి అడ్వకేట్ జనరల్నయినట్టే.**

**''చెప్పండి'' అన్నాను అతనికేసి తీక్షణంగా చూస్తూ. అతను అయిదడుగులెత్తు వున్నాడు. పొట్టిగా వున్నా దృఢంగా వున్నాడు. చాచికొడితే బండరాళ్లైనా విరిగి ముక్కలయ్యేట్టున్నై అతని చేతులు బలంగా.**

**''సార్! నా మీద ఈ మధ్యన ఒక మర్డర్ కేస్ రిజిస్టర్ అయిన సంగతి మీకు తెలుసుకదా! ఎలాగైనాసరే ఒక్క రోజు కూడా జైలుకు వెళ్లకుండా నన్ను ఈ కేసులోంచి బయటికి తియ్యాలి'' అని అడిగాడు రాజయ్య.**

నేను ఒక్క నిమిషంసేపు గంభీరంగా ఆలోచిస్తూ కూర్చున్నాను.

"సార్ మీరు గుర్రం మీద కోర్టుకు వెళుతుంటే చూసి మమ్మల్ని కాపాడగలిగే మహరాజా మీరేనని ఎంచుకొన్నాను సార్" అన్నాడు కత్తి రాజయ్య నేను కేసు తీసుకోడానికి సంకోచిస్తున్నాననుకొని.

"అదే అదికాదు. నువ్వు మర్డర్ చేస్తుండగా చూసిన వాళ్ళున్నారు కదా! మరలాంటప్పుడు నిన్ను ఒక్కరోజయినా జైలుకు పంపకుండా బయటికి తియ్యట మెలాగ అని ఆలోచిస్తున్నాను" అన్నాను.

"చూడటమంటే ఒకరిద్దరు చూడటం కాదుసార్. మొత్తం ఊరు ఊరంతా నిరగబడి చూసింది. నిజంగా మర్డర్ జరిగితే ఎలా వుంటుందో చూడాలన్నట్టుగా చూశారు. ఒక్క నాకొడుక్కీ కూడా గుండె ధైర్యం లేకపోవడం వల్ల అడ్డుపడకుండా నిలువుగుడ్లేసుకొని చూస్తూ వుండిపోయారు. కాబట్టి చూసిన కొడుకెవడూ కోర్టు కొచ్చి సాక్ష్యం చెప్పడు. ఒకవేళ ఎవడైనా ధైర్యం చేసి కోర్టుకొచ్చి సాక్ష్యం చెప్పినా ఆడిని అక్కడికక్కడే తెగనరికే దమ్ములుంటే జడ్జి అయినా సరే బోనెక్కి సత్యం పలికి చూడమని సవాలు చెయ్యగల్ను. నా గురించి మీకు తెలవందేవుంటుంది" అన్నాడు కత్తి రాజయ్య ఆవేశంగా.

"కేసు నడిచినప్పుడు సాక్షుల విచారణ జరుగుతుంది. యీలోగా అరెస్టు కాకుండా బెయిలు తీసుకోవాలన్నా నీ మీద తప్పుడు కేసు పెట్టారని నువ్వు కేసుని కొట్టేంచుకోవాలన్నా బలమైన ఎలిబీ కావాలి" అన్నాను.

"ఎలిబి సంపాదించడమంటే ఏమిటి చెయ్యాల" అని అడిగాడతను.

"ఏం లేదు. వెరీ సింపుల్. హత్య జరిగినప్పుడు నువ్వు ఏ హాస్పిటల్‌లోనో వుండి ఆపరేషన్ చేయించుకొంటున్నాననో, ఏ అమెరికాలోనో టూరు మీదున్నాననో, ఏ జైల్లోనో, రిమాండ్‌లోనో వున్నాని చెబుతూ అందుకు ఆధారాలు తీసుకొస్తే సరిపోతుంది" అని ఎలిబీ అంటే ఏమిటో ఉదాహరణలతో వివరించాను.

"మీ అయిడియా బ్రహ్మాండంగా వుంది సార్! పొద్దున్నే మిమ్మల్ని చూసినప్పుడే అనుకొన్నాను. మిమ్మల్ని మించిన ప్లీడర్ వుండడని. రేపు సాయంత్రానికల్లా నేను మర్డర్ చేసిన రోజు గవర్నమెంట్ హాస్పటల్లో ఆపరేషన్ చేయించుకొంటున్నట్టు సర్టిఫికెట్ పుట్టించుకొస్తాను. ఈ లోగా మీరు కేసుక్కావలసిన కాయితాలు తయారు చెయ్యండి సార్" అని చెప్పి ఫీజు మాట్లాడుకుని అడ్వాన్స్‌గా కొంత ముట్టజెప్పి వెళ్ళిపోయాడు కత్తి రాజయ్య.

గాడ్దొచ్చిన వేళా బిడ్డొచ్చిన వేళా అంటారు. అలాగే నే గుర్రం ఎక్కిన వేళ చాలా మంచిదనుకొంటాను. నేర ప్రపంచానికి నేను [illegible]బుషి కావడానికి ఇది ప్రారంభ దినమైనందుకు నేను చాలా సంతోషించాను.

కత్తి రాజయ్య చట్టాన్ని గౌరవించే పెద్దమనిషని, అతను ఏ పాపం చెయ్యకుండానే, ఏ నేరానికీ పాల్పడకుండానే, ఏ దారుణానికీ ఒడిగట్టకుండానే అతని మీద అన్యాయంగా ఈ హత్యా నేరం మోపబడిందని నిజానికి అతను హత్య జరగటానికి ముందు రోజే ఎపెండిసైటిస్‌తో హాస్పిటల్లో అడ్మిటయ్యాడని, హత్య జరిగిందని చెప్పబడుతున్న సమయంలో డాక్టర్లు అతనికి ఎపెండిసైటిస్ ఆపరేషన్ చేస్తున్నారని, కాబట్టి న్యాయ వ్యవస్థని అపహాస్యం పాలు కాకుండా కాపాడ్డానికిగాను నిర్దోషిని కేసు పేరిట కోర్టు చుట్టూ తిప్పి అతని వ్యక్తిగత స్వేచ్ఛని కాల రాయకుండా చూడ్డానికి కోర్టువారు పూనుకొని కత్తి రాజయ్య మీద పెట్టిన కేసు కొట్టి వెయ్యాలని కోరుతూ వాదించాను. ప్రతివాదులు నే చూపిన మెడికల్ సర్టిఫికెట్స్‌ని కాదనలేకపోయారు. దాన్తో కోర్టువారు నా వాదనని ఆమోదించి రాజయ్య మీద కేసు కొట్టివేశారు.

హత్య చేసి కూడా ఒక్క రోజైనా జైలుకు వెళ్ళకుండా తప్పించుకొన్న రాజయ్య మీద జనానికి భక్తి పెరిగిపోయింది. అంతకంటే రాజయ్య హత్య చేశాడని తెలిసి కూడా తెలివిగా అతనుహత్య చెయ్యలేదని రుజువు చేసి అతన్ని కేసులోంచే తప్పించేసినందుకు జనానికి నా మీద గురి పెరిగి ఎప్పుడు నాతో ఏ అవసరం పడుతుందోనని నన్ను ఎరిగున్నవాళ్ళూ ఎరగని వాళ్ళూ కూడా నే కనిపిస్తే చాలు నమస్కారం పెట్టడం మొదలుపెట్టారు.

ఈ దెబ్బతో మా ఇంటి ముందర పార్టీలు క్యూ కట్టడం మొదలుపెట్టారంటే నమ్మండి. సాధారణంగా ఎక్కువ మంది ప్లీడర్లు వయసులో వుండగా రాత్రింబవళ్లూ కష్టపడతారు కానీ ఫలితం వుండదు. నడి వయస్సు వచ్చిం తరువాత ప్లీడర్లకి కష్టానికి తగిన ఫలితం వుంటుంది. వయస్సు మీరినాక కష్టపడకుండానే ఫలితం అనుభవిస్తారు.

అనుకోకుండా నాకొచ్చిన ఒక కేస్‌తో మిగతా ప్లీడర్లందరికీ వయస్సు మీరినాక కలిసొచ్చే అదృష్టం నడి వయస్సులోనే నాకు కలిసొచ్చింది.

రైస్‌మిల్ ఓనర్ సుబ్బయ్య షావుకార్ గోడాన్లు అధికార్లు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. వేలకొద్దీ బస్తాల ధాన్యం రిజిష్టర్‌లో చూపించకుండా అక్రమంగా నిలవేశాడన్న కారణంగా ఆ ధాన్యాన్ని స్వాధీనపర్చుకున్నారు. అయితే స్వాధీనపర్చుకొన్న ధాన్యాన్ని స్టోర్ చెయ్యడానికి గవర్నమెంట్ గోడాన్లు చాలని కారణంగా సుబ్బయ్య గోడాన్లలోనే వుంచి, సుబ్బయ్య తాళాలే వేసి గోడాన్లు సీల్ చేసి సుబ్బయ్య మీద కేసు పెట్టారు అధికార్లు.

యీ దెబ్బతో సుబ్బయ్య షావుకారు యిల్లు కాలిపోయి కప్పు నెత్తిమీద కూలినట్టుగా కంగారుపడిపోయాడు. హడావుడిగా నా దగ్గరకు పరిగెత్తుకొచ్చి "ఎలాగైనా సరే ఈ ఊబిలోంచి కాపాడి, నా పరువు దక్కించండి. ఈ కేసులో నాకేమైనా అయితే నా పరువు పోవడమే కాక నా యిల్లు కూడా గుల్లయిపోతుంది. వున్న ఆస్తినంతా తెగనమ్మి ధాన్యం నిలువచేశాను" అంటూ కంట తడిపెట్టాడు.

అతన్నించి కేసు వివరాలన్నీ తెలుసుకొని దీర్ఘంగా నిట్టూర్చి "ఫరవాలేదు నేనున్నాను. కేసు నాకు వదిలేసి నిశ్చింతగా వుండండి. మీరు మాత్రం ఒక చిన్న పని చేయండి. ఈ రాత్రికి రాత్రి సీలు వేసిన కాగితాలు చిరగకుండా ఊడపీకి గోడౌన్లలో రిజిష్టర్లో చూపించినదానికన్నా ఎక్కువ వున్న ధాన్యాన్ని తీసి అక్కడి నుంచి తరలించండి. ఆ తరువాత తాళాలు వేసి సీలు కాగితాలు యథాతథంగా అతికించండి" అని చెప్పాను.

"సార్! సీల్ చేసేప్పుడు స్టాక్ ఎంతుందో నోట్ చేసుకుని వెళ్లాను సార్! ఇప్పుడు తీస్తే పెద్ద గొడవైపోతుందేమోసార్" అని అనుమానం వ్యక్తం చేశాడతను.

"నీ ధాన్యం నీకు రావాలీ, నీకు కేసులోంచి బైటపడాలీ అంటే నే చెప్పినట్లు చెయ్యక తప్పదు" అన్నాను. షావుకారుకు నా మాటలు భరోసా ఇచ్చాయి. ఆరాత్రే నే చెప్పినట్లు అతని గోడాన్లని అతనే దోచేశాడు. తిరిగి తాళాలు వేసి యథాతథంగా సీళ్లు అతికించాడు. మర్నాడు నే కోర్టులో "సుబ్బయ్య షావుకారు ధాన్యాన్ని దొంగ నిల్వలు చేయలేదని, అతని రిజిష్టర్‌లో చూపినంత మేరకే స్టాక్ వుంచాడనీ, గిట్టని వాళ్ళు ఇచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకొని అతనంటే గిట్టని అధికార్లు అతని గోడాన్లు సెర్చ్ చేసి ధాన్యం దొంగ నిల్వలు చేశాడని తప్పుడు కేసు పెట్టారని, కావాలంటే కోర్టువారు స్వయంగా కానీ, కమిషన్ని నియమించిగానీ, గోడాన్ల సీళ్లు తెరిచి నిల్వలెన్ని వున్నాయో చూసుకోవచ్చునని" వాదించాను.

నా వాదనలోని నిజా నిజాలు తేల్చుకోవడానికి కోర్టువారు కమిషన్ని నియమించారు. కమిషనర్ గోడాన్లు తనిఖీ చేసి సుబ్బయ్య సెట్టి ఎలాంటి అక్రమాలకీ పాల్పడలేదని నివేదిక సమర్పించాడు. దాంతో సుబ్బయ్య మీద కోర్టువారు కేసు కొట్టేశారు. ఈ విజయంతో ఊళ్లో వున్న షావుకార్లందరికీ నేనే ప్లీడర్నయ్యాను.

సేట్ చమన్‌లాల్ లాంటి వాళ్ళూ, కత్తి రాజయ్య లాంటి వాళ్ళూ, సుబ్బయ్యసెట్టి లాంటివాళ్ళూ, ఇంకా ఇలాంటి వాళ్లు అనేకులు పొద్దున్నే నేనున్నానన్న ధీమాతో లేస్తున్నారు. నన్ను తల్చుకొని భోంచేస్తున్నారు. నేనున్నానన్న భరోసాతో నిద్రపోతున్నారు. చాపక్రింద నీళ్లలా చల్లగా కార్మికుల్ని దోచుకునే పారిశ్రామికవేత్తలందరికీ కూడా నేను లీగల్ అడ్వయిజర్ నైపోయాను.

నా ఆఫీసులో ఓ ఆరుగురు జూనియర్లు చేరిపోయారు. నే నేసిన కేసుల్లో న్యాయమే తప్ప అన్యాయం వుండదన్న నిర్ణయానికొచ్చేశారు జడ్జీలు. నా కేసుల్లో నే స్వయంగా వాదించకపోయినా కేసు గెలవడానికి నా సంతకం వుంటే సరిపోతుందనుకునేవారు పార్టీలు.

కేసుకింత ఫీజని కాక నాయిదా కింతని ఫీజు వసూలు చెయ్యడం మొదలు పెట్టాను. అయినా కేసులు తగ్గలేదు. దాంతో ఎక్కువ మందికి న్యాయం మీదా, ధర్మం మీదా వున్న విశ్వాసం కంటే డబ్బుమీదే ఎక్కువ విశ్వాసం వుందని తేలిపోయింది. ఆ డబ్బే వుంటే అమ్మడానికెవరూ సిద్ధంగా లేకపోయినా ఈ దేశాన్ని నే కొనుక్కున్నానని డిక్రీ తెచ్చి చూపించెయ్యగలనన్న ధీమా వుంది చాలా మందికి.

ప్రతిరోజూ కోర్టుకెళ్లేప్పుడు బోయ్‌తో స్టూల్ తెప్పించుకుని దానిపై నుంచి గుర్రం ఎక్కడమూ, ఆ తరువాత దిగేప్పుడు ఏ మెట్లనో, బండరాతినో చూసుకుని దిగడమూ నాకెందుకో నామోషీ అనిపించింది. ఇలా కష్టపడి గుర్రం ఎక్కి కోర్టుకెళ్లే బదులు నా సైజుకు సరిపడా వుండే గాడిదని ఎక్కి వెడితే బాగుంటుందనిపించింది. మొదట్లోనే ఈ పని చెయ్యాల్సింది. కానీ నా చిన్నప్పటి జ్ఞాపకాలు నన్ను ఆ పని చెయ్యనివ్వలేదు. ఇప్పుడు నా అనుభవం అందుకు భిన్నంగా వుంది. దొంగల్ని, హంతకుల్నీ, బ్లాక్ మార్కెటీర్లనీ గౌరవించే సమాజంలోనూ వాళ్లందర్నీ కాపాడినందుకు నన్ను భక్తితో కొలిచే సమాజంలోనూ డబ్బు తప్ప మరో విలువ ఏదీ మిగల్లేదని తేలిపోయింది. నాలాంటి తెలివైన, పలుకుబడి వున్న, డబ్బున్న ప్లీడర్ కోర్టుకు గుర్రం మీద వెళ్లాల్సిన పని లేదు. గాడిదెక్కి కోర్టుకు వెళ్లినా నిస్సందేహంగా జనం గౌరవిస్తారనిపించింది. అందుచేత మర్నాడు ఒక గాడిదను తెప్పించుకొని దానికి అతి ఖరీదైన సబ్బుతో స్నానం చేయించి, పెర్ఫ్యూమ్స్ స్ప్రే చల్లించి పూజ చేయించి దానిమీదెక్కి కోర్టుకు బయలుదేరాను.

దార్లో నన్ను ఎరిగున్నవాళ్లంతా ఈ విషయం పెద్దగా పట్టించుకోలేదు. మామూలుగానే నన్ను గౌరవించారు. రోజూ నాకు ఎదురుపడే ట్రాఫిక్ కానిస్టేబుల్స్ నేను గుర్రం మీద కాక గాడిద మీద సవారీ చేస్తున్న విషయం గమనించకుండా యథావిధిగా నాకు సెల్యూట్ చేసి మిగతా ట్రాఫిక్కంతా ఆపేసి నాకు ట్రాఫిక్ క్లియర్ చేశారు.

అబిడ్స్ సెంటర్‌కి రాగానే సేట్ చమన్‌లాల్ నన్ను చూసి నమస్కరించి "గుర్రం ఎక్కితేనేం, గాడిదెక్కితేనేం! రాజా రాజే అవుతాడు..." అని కొనియాడాడు.

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగు వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

Office Hours By Appointment

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

# LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

WITH BEST COMPLIMENTS FROM

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

# *NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## MATRIMONIALS

**M9006102:** For a visiting programmer, M.Tech, 32 yrs. 5'3", leagally divorced Telugu Brahmin from US PR/CT Single/Widow/Divorcee girls. Pl.w.r.to the following address.

**M9006112:** For an Arya Vysya physician, 26 yrs. 5'6 1/2", fair & good looking. Presently in USA. from US PR/CT girls. Pl. call brother at (201) 627-8426

**F9006133:** Sister invites correspondence for a Telugu Kamma Girl, 26 yrs. 5'3" tall, F1 Visa, from Kamma gentleman in US below 35 yrs. Pl. Call (301) 281-9130.

**F9006142:** For a beautiful Telugu Brahmin girl, 27 yrs. BA with Diploma in Computer Science, Lost husband, has 3 yr. old daughter. Has potential to become US PR. From professional, broad-minded South Indian Brahmin from abroad or India. Pl.w.r.to the following address.

**F9006152:** For an Arya Vysya girl, 25 yrs. fair, slim and good looking from US PR/CT well placed boys, Pl. Call sister at (201) 647-8426

******************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

******************************

PR=Permanent Resident
CT=Citizen of US

---

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

******************************

"మీ పాపాయి కళ్ళు చాలా బాగున్నాయి. వాళ్ళ నాన్న పోలికా?" ప్రశ్నించింది ప్రక్కింటావిడ. "ఏమోనండీ, ఆయన కళ్ళజోడు తియ్యగా నేనెప్పుడూ చూడలేదు" చెప్పింది నీరజ.

\- గొల్లపూడి శైలజ

అమెరికా కార్టూన్








and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

**FCNR Accounts**
1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

**NRE Accounts**
1. Interest rate up to 13% p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• *Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
**Bank of Baroda**
(A Government of India Undertaking)
Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

# When you need to make the right move.



**Triveni Gurikar**

Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118



**DEGNAN & BOYLE**
REALTORS
THE SIGN OF EXPERIENCE



ITS

## Independent Travel Services

We Handle:

**Itinerary Planning**

Airline, Hotel, and Cruise Reservations
Special Package Tours, Group and Charter Reservations
International and Domestic Tours
Rail Travel, Corporate Travel, Car Rentals
Airport- Hotel Transportation
Visas and Passports

**And Club Med**

**We Determine The Best Rates According to Client Needs**

Personal and Professional Travel Planning
Fully Computerized

**We Also Provide Cruise Videos**

**All Major Charge Cards Accepted**

Phone (215) 670-2668

1111 Independence Ct.
West Lawn, PA 19609
Prabha V. Maruvada
Travel Consultant



# Swarna Jewelers

284 Queen Anne Road, Teaneck, NJ 07666

**Phone: (201) 836 - 8802 Fax : (201) 836 - 4640**

*Dealers in*

**22 Kt / 24 Kt Jewelery & Gold**

Bangles — Coins
Chains — Bars
Rings — Kadas
Necklaces

We specialize in

**MAIL ORDER AND EXHIBITION SALES**

*Call for details on venue and time for*

EVENT NEAREST TO YOUR PLACE

**ALSO REGULAR PERSONALIZED SALE BY APPOINTMENT**
**DURING WEEK DAYS BETWEEN 10 AM TO 8 PM**

**Krishna Rao & Jayabharathi**
**Korapati**

- **Latest Designs**
- **Reasonable Price**
- **Excellent Workmanship**
- **Guaranteed Quality**

From Route 80 E and NJ Turnpike N: Take Exit 70, and follow 70B for Teaneck; Turn Left on Third Light for Queen Anne Road; From Route 4: Take exit for Queen Anne Road. From NY City (Washington Bridge): Take Route 80 Local and Exit 70 and then Take Left on First Light and Left on Third Light for Queen Anne Road.

1. Postal system can be defined as institution that makes it possible for any person to send a letter, packet, or parcel to any addressee in his own country or abroad in the expectation that it will be conveyed according to certain established standards of regularity, speed and security. The service is prepaid by the sender most of the time.
2. Earliest historical references to postal systems was in Egypt in 2000 BC. Chou dynasty had it in China 1000 years later. In fact every Empire in Europe has their own 'postal' system between rulers and ruled !
3. "Cursus publicus" of Romans was the most highly developed postal system of the ancient world. Even after the fall of the Roman empire, the system lingered on, and was 'picked up' by other rulers.
4. Yes ! Notably both in England and in France, private postal service was in service competing with government ones in 1600s, until the governments took them over by legislation. In most countries, the postal system is entirely controlled totally by Governments, while in some capitalist countries, it is totally controlled but partially managed by federal (central) governments (e.g., USA).
5. Rowland Hill, a British educator and tax reformer proposed a uniform rate of postage, regardless of distance and prepayment of postage by means of adhesive stamps, buyable at any post office.(in 1837)
6. Austria in 1869 introduced the postcard.
7. Believe it or not, USA had one penny post card for a very long time! (from 1873 to 1952 - except during WW I and between 1925-28)
8. Reuse of a stamp, in almost every country, is punishable by both fine (upto $ 1000.00) and prison sentence (upto 6 months).
9. In many countries, licences (for radio, TV etc), savings bank, distribution of anti-malarial tablets, birth control pills; revenue stamps, payment of social security benefits, income tax forms - what not, any or almost anything which a local government can monopolise.
10. Mail was first franked in 1844 in Britain with a combined place-date and number date stamp. Machine franking started in 1949-50 in Britain
11. USA uses phosphorescent bands on their stamps, which react to ultraviolet light; Automatic Letter Facing (ALF) machine do the rest.
12. Britain in 1940 with 1 nd 2 penny stamps.
13. Firearms like pistols and revolvers are prohibited from being sent by mail in any country, but in USA, you can send a riffle by mail, when unloaded and disassembled. Not so in other countries.
14. You guessed it right ! Black. (because franking uses black color)
15. With the exception of recently deceased US Presidents, the Postal Service can issue no commemorative stamps bearing the likeliness of any person, until the person to be so honored has been dead for 10 yrs
16. Each country's postal system have their own set of rules. Nothing prevents them to make and sell stamps bearing the likeliness of a coutry's great men, provided that country's government okays such.
17. Yes, very rarely. They have operated both in Mexico and in Canada, on their governements' invitation, to sell some Official First Day Covers
18. Believe it or not ! It's USA, not China and not India. Isn't it surprising to note, that in a country like USA where telecommunications is very advanced, letters/mail still has a big place !
19. Only 6% is personal mail, according to US Postal authorities.
20. Believe it or not, the answer is yes. In spite of most moderinised machines, mechanical sorting, electronic eyes, ets., USA employs the hihgest number of personnel per ton of mail going thro' its systems !

################################################################

ANSWER TO THE QUESTION OF MONTH (JUNE- 1990) K.V. RAO

Q: Name two common, uncapitalised, 7 letter English words that end with "ANSE"

A: CLEANSE, EXPANSE.

QUESTION OF THE MONTH (AUGUST, 1990) K.V.RAO

Q: By jumbling the letters in the following sentence, can you name a great English Poet?

"WE ALL MAKE HIS PRAISES". Answer in the next issue.

# JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*



# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) __________ Last __________ First

CHILDREN/: DATE OF BIRTH __________ __________
__________ __________
__________ __________

ADDRESS: __________ No. Street
__________ City State/Zip Code

PHONE: __________ Home __________ Office

OCCUPATION: __________ Member's __________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code________________

# కలల పంట

రచన:
— బలివాడ కాంతారావు



చక్రపాణి బ్రతికి వుండగా, భార్యగానీ కొడుకుగానీ అతని వల్ల బాగుపడ్డవాళ్ళెవరూ అతని గురించి బాధపడలేదేమో! వాళ్ళ ఆవేశాలు, అవసరాలు ఎలా తీర్చుకోవాలన్న ఆరాటంతో అతన్ని గురించి ఆలోచించలేదేమో! లేక వాళ్ళందరూ తన విషాద గాథను వినడానికి అర్హులు కారని అతను భావించాడేమో! వీళ్ళంతా చక్రపాణి చనిపోయి నెల రోజులైనా ఇంకా అడపాతడపా ఎందుకేడుస్తున్నారు? బ్రతికుండగా పొగడనివాళ్ళు, చచ్చాక అతన్ని అంతగా కీర్తిస్తున్నారెందుకు?



చక్రపాణి చేతిలో సిగరెట్‌తో చెయ్యి వూపు కుంటూ నా ఆఫీసు గదిలోనికి జొరబడ్డాడు. కూర్చోకుండా "నా జీతం తీసుకోడానికి వచ్చాను" అన్నాడు. మాటాడకుండా సేఫ్ విప్పి కవరు అందిచ్చాను. చేతిలో సిగరెట్ లేదు. ఆ కవరు ఎడమ చేతితో అందుకుంటూ కుడిచేతిని నాతో కరచాలనం చెయ్యడానికి ఎత్తాడు. అదే-ఆ చెయ్యి నెల రోజుల క్రితం చూసిన చెయ్యి. ఉబ్బిపోయి వుంది. "నువ్వు చచ్చిపోయావు కదా! ఇలా ఆఫీసుకు వచ్చి, నీ స్నేహితులను ఎందుకు భయకంపితులను చేస్తు న్నావ్?" అని అడిగాను. వెంటనే జవాబుగా "ఇంకా మమకారం తీరలేదు. పగలే తిరుగు తున్నాను. చీకటి పడగానే నా ఇంటికి వెళ్లిపోతు న్నాను". "ఎక్కడుంది నీ ఇల్లు?" అని నిలదీసి అడిగాను. "అదే - ఆ రోజు నువ్వు కూడా చూశావు కదా- ఆ శ్మశానంలో ఆగ్నేయ మూల... అదే ఇప్పుడు నా ఇల్లు" అంటూ తిరుగుముఖం పెట్టి వెళ్ళిపోయాడు.

అర్ధరాత్రి మీద కన్న కల ఇది. తెలివి వచ్చాక ఒక్కసారి శరీరం అంతా వణికింది. చక్రపాణికి నాకూ వున్న అనుబంధం అలాంటిది. బహుశః తన పెళ్ళాం, కొడుకుతో చెప్పకోని విషయాలు నాతో చెప్పకున్న సహోధ్యాయి. చక్రపాణి సడన్‌గా చనిపోయేటప్పుడు నేను వూర్లో లేను. శవాన్ని కొడుకు వచ్చేవరకూ అయిసులో పెట్టి వుంచారు. నేను శవ దహనం ముందే చూడగలిగాను. అప్పటికి అతని శరీరం వుబ్బిపోయి వుంది. పోల్చుకోలేనంతగా మారిపోయింది.

చక్రపాణి దగ్గర బంధువే - రంగారావు ఆ వేళ అంత ఏడ్చాడు కదా. అతని కూతురు పెళ్ళికి నా ఒక్కడికి తప్పించి ఎవరికీ తెలియకుండా పదివేలు అప్పు ఇచ్చాడు చక్రపాణి. దాని వడ్డీ లేదు, పోనీ అసల్లో కొంతైనా తీర్చలేదు. ఇప్పుడు అసలు అప్పు తీసుకోనట్లే హాయిగా వున్నాడు. చక్రపాణి భార్యామణి రేఖ వుందే- ఎప్పుడూ మొగుడి మీద విసవిసలాడేది. కొడుకుతో కలసి ఒకోసారి పోట్లాటకే వచ్చేసేది. మనసులో వున్నదొకటి, మాటల్లో దొర్లేది వేరొక్కటి కాని బ్రతుకు చక్రపాణిది! తన మాట కాదని, తనకు చెప్పకుండా దూరంగా ఒక పిల్లను పెళ్ళి చేసుకున్నాడని చక్రపాణి నిప్పులు గక్కాడు. "ఇంత చదివించి పెద్ద చేశాను. ఇన్ని హంగులతో ఇల్లు కట్టించాను. ఇదంతా ఎవరి కోసం? నా కోసమా? వాడు హాయిగా పెళ్లాం పిల్లలతో వుంటాడనుకుంటే - కనీసం నాతో చెప్పి పెళ్లి చేసుకుని వుంటే నాకు తృప్తి వుండేది కదా! నా కళ్ళ కప్పి అంత చేశాడే! అలాంటి విషాద ఘడియల్లో నన్ను ఆదుకోకుండా నా భార్య నా కూడుకు పక్షం చేరి నన్ను చెరిగి చెండాడుతోంది..." అని ఆ రోజుల్లో చక్రపాణి నాతో చెప్పకుని ఏడ్చాడే...

ఇలా చక్రపాణి ఆర్జనతో, ఆదరణతో, ఆప్యాయతతో బాగుపడిన వాళ్లెందరో వున్నారు. వచ్చిన తర్వాత తల బాదుకుని ఏడ్చారు. ఆ చచ్చిన శవం పాదాలను ముట్టుకుని తల వాల్చి కొట్టుకున్నారు. అలాంటి వాళ్లెవరికీ కలలోనైనా కనపడలేదట!

అయితే నాకే ఎందుకు కలలో కనిపించాడు? చక్రపాణి బ్రతికి వున్నప్పుడు అతని గురించి అంతగా పట్టింపు చేసుకోలేదు గానీ, చనిపోయాక ఈ నెల రోజుల్లో ఇంచుమించు ప్రతిరోజూ అతనిని తలచుకునే వుంటున్నాను. కారణం? అతను చేసిన పనులు ఒక్కొక్కటి జ్ఞప్తికి రావడం- అసలు ఇప్పడే ఆ చేసిన పనుల్లో దాగి వున్న మానవత్వం, ప్రేమ, అభిమానాలు పువ్వులు విడినట్టుగా ప్రత్యక్షమౌతున్నాయి. నాకు ఒకసారి పెద్ద జబ్బు చేసింది. ఆసుపత్రిలో చావుబ్రతుకు మధ్య పెనుగులాడుతున్నప్పుడు, రాత్రి పగలు నన్ను అంటిపెట్టుకుని వున్నాడు. తను నవ్వుతూ చక్రపాణి నన్ను నవ్వించే ధైర్యమైన మాటలే బహుశః ఆ మందులకన్నా బాగా పనిచేశాయేమో? నేను కోలుకోడానికి నెలరోజులుపట్టినా, విసుగంటూ ఎరుగని మనిషి- నా వెంట వున్నాడు. నేను అడక్కుండా నాకు కావలసినవి తెచ్చిపెట్టేవాడు. మా నాన్న పోగానే "నీ దుఃఖం పోయే వరకూ ఏడ్చుకో"మని నన్నో చోట కూర్చోబెట్టి ఆ రోజు అన్ని ఏర్పాట్లు తనే చేశాడు. నెల రోజులైనా ఎంత అయిందో ఖర్చు చెప్పడు. డబ్బు ఇవ్వడానికి వెళ్తే "మా నాన్న పోతే నువ్వు ఖర్చుపెట్టావనుకో - నేను డబ్బు ఇస్తే పుచ్చుకుంటావా?"

ఎక్కడికి వెళ్ళినా ఏం తెచ్చినా మా పిల్లల వాటా వచ్చేది. రక్త సంబంధాలు లేకపోయినా చక్రపాణి మా కుటుంబంలో ఒక మనిషైపోయాడు. అయితే చక్రపాణి చనిపోయిన్నాడు గానీ, శవ దహనం చేసినప్పుడు గానీ నేను ఏడవలేదు. అంత మంచివాడు కాబట్టి సునాయాసంగా వచ్చిపోయాడు. ఎంత అదృష్టవంతుడో... లేక ఎవరైనా ఏదో ఒక రోజున బుగ్గి కావలసిందేనన్న శ్మశాన వైరాగ్యం రావడం వల్లనో ఎందుకో ఏమో ఏడవలేదు. కానీ అతను బ్రతికి వున్నప్పుడు అతను నాతో చెప్పకున్న కష్టాలు విని సానుభూతితో ఒకోసారి నా కళ్ళ నీటితో చెమ్మగిలేవి. చక్రపాణి చిన్నప్పటి నుంచీ జీవితంతో పోరాటం సాగిస్తూనే వున్నాడు. పుట్టిన ఏడాదికి తల్లి పోయింది. తండ్రి తాగుబోతు. తాత పెంచినా, తలనొప్పులు తగువుల బాధలు పడి, ఏలాగో తన అన్నం తాను తినే ఉద్యోగం సంపాదించుకున్నాడు. కానరాని కడుపులో మంట ఇలా తీరిందంటే,

తరువాయి 38వ పేజీలో

బహుశః చనిపోయాక కూడా ఆ జీవి గతి లేక, మతి లేక శ్మశానాల వెంట తిరుగుతుందేమో?

గోడ గడియారం రెండు గంటలు కొట్టేవరకూ చక్రపాణి ఆలోచనలతో మనసు నిండిపోయింది. అతని జీవితం తలచుకున్న కొలదీ నాకు భయం బదులు, అతనిపై జాలితో మనస్సు నిండిపోయింది. చీకటిలోనే ఇంకా ఆలోచించుకున్నాను.

కాస్సేపు చక్రపాణి నించి మనసు మళ్లించుకుని ఒక అరగంటలో నిద్రపోయాను. ఒకసారి కలలో కనిపించిన మనిషి మళ్ళీ రెండోసారి కనిపించడన్న ధీమా నిద్దరపట్టనిచ్చింది. మళ్లీ తెల్లవారుఝామున కలలో చక్రపాణి కనిపించాడు. కోపంగా నా ఆఫీసు గదిలోకి రొప్పుకుంటూ వచ్చాడు. అలాంటి రౌద్రావేశంతో చక్రపాణి బ్రతికుండగా చూడలేదు. అందులో చిన్న చెడ్డీ తప్పించి ఒంటి మీద బట్ట లేదు. శరీరం అంతా వుబ్బి భయంకరంగా కనిపిస్తున్నాడు. నేను అతనికిచ్చిన కవరు నా మీదకి విసురుతూ "నీవు ఒక్కడివే నా అసలైన సిసలైన మిత్రుడవని నమ్మాను. నువ్వు కూడా నన్ను మోసం చేస్తావా?" నాకేం అర్థం కానట్టు గాబరా పడుతూ గజగజ వణికిపోతున్నాను.

"నా జీతం అడిగితే ఈ సంచిలో చెత్త కాగితాలు ముక్కలు పెట్టి ఇస్తావా? ఇది నీకు న్యాయమేనా?" ఖస్సుమని అరిచాడు.

చప్పున తెలివి వచ్చేసింది. పరుపు మీద నించి గెంతి లైటు స్విచ్ వేశాను. నుదుట చెమట. చేతులు చొట్టదేరిపోతున్నాయి. కాస్సేపు మెదడంతా ఖాళీ అయిపోయింది. పెద్ద వూపిరి తీస్తున్నాను. గుండె ఆగిపోతోందా అన్న భ్రమ కలిగింది. కడుపులో మంట అనిపించి గడ గడ గ్లాసుడు మంచినీరు త్రాగేశాను. కాస్సేపటికి శరీరం కాస్త సర్దుకుంది. మనసు కుదుట పడి చిన్న మెరుపులాంటి తలపుకు చోటిచ్చింది. అలా వెలుతురులోనే పరుపు మీద దిండుకు చారబడి కూర్చున్నాను.

అవును-చక్రపాణికి అసలైన సిసలైన స్నేహితుడ్ని నేనే. అందుకే అతను ఎవరి మీదా చూపించని అభిమానం నా మీద చూపించాడు. నా కష్టాలను తన కష్టాలనుకున్నాడు. ఇంచుమించు నా విషయంలో సంసార బంధంలో కంపలో పడ్డ ఈగలాగ కొట్టుకున్నాడు.

చక్రపాణి బ్రతికి వుండగా భార్యగానీ కొడుకుగానీ అతని వల్ల బాగుపడ్డ వాళ్ళెవరూ అతని గురించి బాధపడలేదేమో? వాళ్ల ఆవేశాలు, అవసరాలు ఎలా తీర్చుకోవాలోనన్న ఆరాటంతో అతని గురించి ఆలోచించలేదేమో? లేక వాళ్లందరూ తన విషాదగాథను వినడానికి అర్హులు కారని ఊహించాడేమో? వీళ్ళంతా చక్రపాణి చనిపోయి నెల రోజులైనా ఇంకా అడపా తడపా ఎందుకేడుస్తున్నారు? బ్రతికి వాళ్లని సాధించలేని చక్రపాణి, చచ్చాక దెయ్యమై తన మనసులో ఆక్రోశాన్ని, పగను, దావానలంలానో, విష వాయువులానో వాళ్ల మీద వదిలి నాశనం చేస్తాడనా? బ్రతికుండగా పొగడని వాళ్ళు, చచ్చాక అతనిని అంతగా కీర్తిస్తున్నారెందుకు? ఈ భయంవల్లనేనా?

ఇలా భయపడ్డ వాళ్లెవరికీ అతను కలలోనైనా కనిపించలేదట. అలాంటిది నాకే ఎందుకు కనిపించాలి? ఆ చేతులు వుబ్బినట్టు ఎందుకుండాలి? బ్రతికుండగా బలవంతాన శరీరంలో దాచుకున్న కన్నీరు చచ్చాక శరీరమంతా ప్రాకి వుబ్బిపోనిచ్చిందా? జీవితంలో కష్టాలను దాచడానికి ప్రసరించిన నవ్వు చచ్చాక దివ్యరథమై, తన మమకారాలను తీర్చడానికి ఇలా త్రిప్పుతోందా? జీవితంలో ఆశించింది ఒకటి, జరిగిందొకటైతే, ఏడవవలసినప్పుడు ఏడవకుండా, నవ్వవలసి నప్పుడు నవ్వకుండా కోరికలను, మనస్సును కట్టివేస్తే, నైనా బ్లాంక్ చెక్ చేత పెట్టిన పని చేశాడు. ఇన్ని సంవత్సరాల స్నేహంలో నేనుఅతని దగ్గర నుంచి అందుకున్నదే అంతాను! నేను తిరిగి ఇచ్చిందేమీ లేదు. అతను ఎప్పుడూ ఏమీ అడగలేదు. కనీసం అతని కష్టాల్లో నా సానుభూతినైనా కోరలేదు. అలా అని అతనికి అవసరాలు లేవనుకోవడం పొరపాటు. ఇది కావాలని అందరూ కోరలేరు. అతని అవసరాలేవో కనీసం అతను బతికుండగా నేను తెలుసుకుని, అతను నాకు సహాయం చేసినట్లే నా పరిధిలో నేను అతనికి సహాయం చెయ్యవలసింది. అతని ఆతిథ్యాన్ని, ఔదార్యాన్ని, అభిమానాన్ని అందుకున్నాక ఏదో ఒక విధంగా వాటినే అతనికి బదులుగా అందివ్వవలసింది. మానవులకు 'ఇచ్చి పుచ్చుకోవడంలోనే మనుగడ. జీవితం "టూవే ట్రాఫిక్!" బ్రతికుండగా నా వేపు వేలైనా చూపించని చక్రపాణి, చచ్చి కలలో కనిపించి నాకు కనువిప్పు కలిగించాడు. బ్రతికుండగా అతని చేత వెట్టి చాకిరీ చెయ్యించుకున్నా నన్నట్టు ఆ కలలోని చెత్త కాగితాల ముక్కలు సూదుల్లా నాటుకున్నాయ్.

నా జీవితంలో ఎన్నెన్నో లెక్కలేనన్ని కలలు కన్నాను. ఇదొక్కకలే ఆలోచింపజేసింది. ఈ ఒక్క పండించలేని పంటను పండించింది. చక్రపాణిలా నా జీవితంలో ఔదార్యం, ఆతిథ్యం, అభిమానం, ప్రేమానురాగా లిచ్చిన వ్యక్తులెవరున్నారని ఆలోచించగా, ఇంట్లో, వీథిలో, దేశంలో వున్నట్టు గుర్తించాను. శేష జీవితంలో ఇక పుచ్చుకోవడం చాలించి, ఇవ్వడానికి ఆ రోజు నించే మొదలుపెట్టాను. ●

---

"రచయిత ఒక తాపీ మేస్త్రీ లాంటివాడు. తన జీవిత కాలంలో ఆ గోడ కట్టలేదు. తన తరువాత తరం వాళ్ళు తను కట్టే గోడ మీద కట్టగలిగేటట్లు వుండాలి. వాళ్ళు ఈ గోడ సరిగ్గా కట్టలేదని కూల్చేసి, కొత్త పునాదులు తీస్తే, రచయిత తన తరంలోనే చచ్చిపోతాడు. ఈ బాధ్యత రచయితను ఎల్లవేళలా జాగ్రత్తగా ఇటుక మీద ఇటుక వేసి కట్టవలసినట్టు చేస్తుంది."

— కాంతారావు

---


Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

# CHAND PALACE

**79 Washington Street (Rt. 24 W.)
Morristown**

## 539-7433

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
**Featuring Seafood • Vegetarian • Meat Dishes**
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service




**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF

•

LARGE SELECTION OF COLOR TV'S

•

STEREO

•

LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS

•

MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES

•

ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES

•

LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS

•

CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**

37-08 74th Street, Jackson Heights, N.Y. 11372

(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**